CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 55 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ మంగళవారం 6 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 55 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD TUE 6 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్... చైనాను దాటేసిన భారత్

- ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా భారత్
- 184 కొత్త పంట వంగడాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- దిగుబడి పెంచే విత్తనాల అభివృద్ధిలో కీలక ముందడుగు
- పప్పులు, నూనె గింజల ఉత్పత్తి పెంచాలని శాస్త్రవేత్తలకు సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:**బియ్యం ఉత్పత్తిలో భారత్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా అవతరించింది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం ఢిల్లీలో వెల్లడించారు. భారత్ 150.18 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేయగా, చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులకే పరిమితమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అభివృద్ధి చేసిన 25 రకాల పంటలకు చెందిన 184 కొత్త వంగడాలను మంత్రి విడుదల చేశారు. అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధిలో భారత్ గొప్ప విజయం సాధించిందని, ఇప్పుడు ప్రపంచ మార్కెట్లకు బియ్యాన్ని

వివరాలు 2లో..

## ఈ నెల 18న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- జనవరి 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర
- ఈ నెల 19న మేడారం గద్దెల పునరుద్ధరణ
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దెల పునరుద్ధరణ




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న మేడారం వెళ్లనున్నారు. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే మహా జాతరకు ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. అమ్మవార్ల గద్దెల పునరుద్ధరణతో పాటు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.వేలాది మంది భక్తులు నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ నెల 19న మేడారం గద్దెల పునరుద్ధరణ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పునరుద్ధరణ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సహా మంత్రులు హాజరు కానున్నారు.కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సభాపతి, ఇతర మంత్రులకు మేడారం మహా జాతరకు ఆహ్వానం అందింది. అసెంబ్లీలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ ఆహ్వాన పత్రికలను అందించారు. మేడారం అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.230 కోట్లు కేటాయించింది.మేడారంలో ఇప్పటికే భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి సుమారు 2 లక్షల మంది భక్తులు తరలి వచ్చారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, జంపన్న, నాగులమ్మకు ముడుపులు కట్టి తమ భక్తిని చాటుకున్నారు. గద్దెల వద్ద పసుపు, కుంకుమ సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



## మండలిలో కంటతడి పెట్టిన ఎమ్మెల్సీ కవిత..

- అవమానించి పార్టీలో నుంచి గెంటేశారంటూ భావోద్వేగం
- బీఆర్ఎస్ లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని ఆరోపణ
- అవినీతిని ప్రశ్నించినందుకు తనను వేధించారని మండిపడ్డ కవిత

**హైదరాబాద్ పెన్ పవర్:**"బీఆర్ఎస్ పార్టీలో ఏ బాధ్యత అప్పజెప్పినా చిత్తశుద్ధితో నిర్వర్తించా.. పార్టీలో, ప్రభుత్వం లో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకు నన్ను దారుణంగా అవమానించి బయటకు పంపించారు" అంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసన మండలిలో కంటతడి పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చుట్టూ ఉన్న కొంతమంది నాయకులు తనను ఎన్నో సందర్భాలలో అవమానించారని చెప్పారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ఇచ్చినా చైర్మన్ ఆమోదం తెలపకపోవడంతో మండలి వేదికగా తన ఆవేదన వెల్లడించేందుకు సభకు వచ్చానని ఆమె పేర్కొన్నారు.శాసనమండలిలో కవిత మాట్లాడుతూ...

వివరాలు 2లో..

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించం

- పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టును అడ్డుకుంటామన్న మంత్రి ఉత్తమ్
- ఇది ట్రిబ్యునల్ అవార్డుకు, నిబంధనలకు విరుద్ధమని స్పష్టీకరణ
- ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామన్న ప్రభుత్వం
- సీడబ్ల్యూసీ లేఖపై బీఆర్ఎస్ ఆరోపణలను తోసిపుచ్చిన మంత్రి
- రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తామేనని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాలని భావిస్తున్న పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కరాఖండిగా చెప్పారు. ఈ ప్రాజెక్టును కచ్చితంగా అడ్డుకుని తీరుతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్-1980 అవార్డుకు, అంతర్రాష్ట్ర జల నిబంధనలకు స్పష్టంగా విరుద్ధమని అన్నారు.

బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చూపిస్తున్న లేఖ, కేవలం సమాచారం కోసం కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) పంపిన అంతర్గత లేఖ మాత్రమేనని, దానికి ఆమోదం తెలిపినట్టు కాదని తోసిపుచ్చారు. తెలంగాణ ప్రయోజనాలపై ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఇప్పటికే గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, సీడబ్ల్యూసీ, కేంద్ర జలశక్తి శాఖలకు లేఖలు




రాశామని, ఈ సంస్థలన్నీ తెలంగాణ వాదనతో ఏకీభవించాయని తెలిపారు.ఈ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామని, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని నియమించామని ఉత్తమ్ వెల్లడించారు. నేడు జరగాల్సిన వాదనలు వచ్చే సోమవారానికి వాయిదా పడ్డాయని, రిట్ పిటిషన్‌ను సూట్

వివరాలు 2లో..

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇంటి వద్ద దుండగుడి కలకలం



- అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసం వద్ద ఘటన
- ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఇంటి కిటికీ అద్దాలు పగిలిపోయినట్లు గుర్తింపు
- ఘటన జరిగినప్పుడు వాన్స్ కుటుంబం ఇంట్లో లేదన్న అధికారులు
- సీక్రెట్ సర్వీస్, స్థానిక పోలీసుల సంయుక్త దర్యాప్తు

వివరాలు 2లో..

## కోనసీమలో ఓఎన్జీసీ సైట్ వద్ద భారీ అగ్నిప్రమాదం...

### మంత్రులను అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు

- కోనసీమ జిల్లా మలికిపురంలో ఓఎన్‌జీసీ డ్రిల్ సైట్‌లో గ్యాస్ లీక్
- మరమ్మతు పనుల సమయంలో భారీగా ఎగిసిపడిన మంటలు
- రెండు గంటల పాటు కొనసాగిన లీకేజీతో స్థానికుల్లో తీవ్ర భయాందోళన
- పరిస్థితి అదుపులోకి తెచ్చిన అధికారులు, సహాయక చర్యలు ముమ్మరం



**హైదరాబాద్ పెన్ పవర్:**కోనసీమ జిల్లాలో తీవ్ర ఆందోళన నెలకొంది. మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్జీసీ డ్రిల్లింగ్ సైట్‌లో భారీ గ్యాస్ లీకేజీ జరిగి, పెద్ద ఎత్తున మంటలు

వివరాలు 2లో..

## తెలంగాణలో జనసేన కమిటీలన్నీ రద్దు

- ప్రస్తుత కమిటీలను రద్దు చేసినట్టు ప్రకటించిన రామ్ తాళ్లూరి
- కొత్తగా అడ్‌హాక్ కమిటీల ఏర్పాటు
- త్వరలోనే శాశ్వత కమిటీలను ఏర్పాటు చేయనున్న జనసేన

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో జనసేన పార్టీకి కొత్త ఊపిరి పోసేలా హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని జనసేన కమిటీలన్నిటినీ రద్దు చేస్తున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగాలకు చెందిన కమిటీలను పూర్తిగా తీసేసి, వాటి స్థానంలో తాత్కాలిక అడ్‌హాక్ కమిటీలను నియమించారు.



వివరాలు 2లో..

## గాలిలోని కాలుష్యంతో ఇంధనం..

### ఐఐటీ గువాహటి శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ





- గాలిలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను ఇంధనంగా మార్చే టెక్నాలజీ
- ఐఐటీ గువాహటి పరిశోధకుల సరికొత్త ఆవిష్కరణ
- సూర్యరశ్మిని ఉపయోగించి జూ2ను మిథనాల్ ఇంధనంగా మార్పు
- పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యాన్ని తగ్గించడంలో కీలకం
- గ్రాఫిటిక్ కార్బన్ నైట్రైడ్, గ్రాఫీన్ మిశ్రమంతో ప్రత్యేక పదార్థం రూపకల్పన

వివరాలు 2లో..

## జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

- తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమన్న చంద్రబాబు
- కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేసి తీరతామని స్పష్టీకరణ
- తెలంగాణ సుప్రీంకోర్టుకు వెళ్లిన వేళ సీఎం కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## అభివృద్ధి ఫలాలు ..అందరికీ అందాలి

దశాబ్దాల స్వాతంత్ర్య పోరాటం తర్వాత ఆంగ్ల జాతి నుండి ముక్తి పొందిన భారతదేశం నేటికీ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది. ఆసియా ఖండంలో అత్యంత సిరిసంపదలున్న భారతదేశంలో పరాయి మూకల దౌర్జన్యాలతో, దండయాత్రలతో అపారమైన వనరులు కొల్లగొట్టబడ్డాయి. కులమతాలను రెచ్చగొట్టిన బ్రిటీషు పాలకులు దేశం వదలి పారిపోయినా వారి అవశేష జాడ్యాలు మనల్ని వదలడం లేదు. అవినీతి, పేదరికం, ఉగ్రవాదం, మేధావుల విదేశీవలస మన ప్రగతికి ప్రతిబంధకంగా మారాయి. అన్ని అవరోధాలను దాటుకుంటూ, గమ్యంలో ఎదురయ్యే ముళ్ళపొదలను ఒక్కొక్కటిగా పెకలించుకుంటూ భారత్ అభివృద్ధి వైపు పయనం సాగించడానికి ప్రయత్నం చేస్తున్నది. కులమతాల వైషమ్యాలు, భాషా దురభిమానాలు, ప్రాంతీయతత్వాలు భరత జాతి గుండెను కుదుటపడనీయడం లేదు. శత్రుశేషం పొంచి ఉంది. సరిహద్దు భద్రత ఇంకా ప్రమాదంలోనే ఉంది. అయినా మన త్రివిధ దళాల తెగువ, ధైర్యసాహసాలు మన ప్రశాంత జీవనానికి మార్గం సుగమం చేసాయి. దేశ విభజన భరతమాతకు తీరని వ్యథను మిగిలించగా, బంగ్లా విమోచనం మన దాయాది దేశపు పగను మరింత జ్వలింప చేసింది. ూశ్రీంశీ =ముఃఎ - సభకు సారొస్తేనే సబబు! ూఎజవతీఱంవఎవత్ ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన 'పాక్ణ అంతర్జాతీయంగా అభాసుపాలై, ఒంటరిగా మిగిలినా తన దుశ్చర్యలకు పదునుపెడుతూనే ఉంది. పహల్గాం దమనకాండ తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తో పాక్ తన ధోరణి మార్చుకుంటుందని ఆశించడం అత్యాశే కాగలదు. ఇటీవలికాలంలో అమెరికా అధ్యక్షడు భారత్‌పై అక్కసు పెంచుకోవడం, ప్రతీకార సుంకాలతో భారత్‌ను దెబ్బతీయాలని ప్రయత్నించడంతో భారత్ చైనాకు దగ్గరవుతుందన్న సూచనలు కనిపించినా, ఇది ఆచరణ సాధ్యం కాదు. చైనా తన వక్రబుద్ధితో మన ఈశాన్య రాష్ట్రాలను కబళించాలనే 'డేగకన్ను'తో నిరంతరం మనపై ద్వేషాన్ని వెళ్ళగక్కుతున్నది. భద్రతా మండలిలో మన దేశానికి శాశ్వత సభ్యత్వం రాకుండా మోకాలడ్డుతున్నది. పాకిస్తాన్‌కు సమీప భవిష్యత్తులో తీవ్రనష్టం వాటిల్లనున్నా కేవలం మన దేశం మీదున్న గుడ్డి ద్వేషంతో పరాయి దేశాలవెంట పరుగెడుతున్నది. దాయాది దేశం తన కంటిని తానే పొడుచుకోవడానికి సిద్ధమవుతున్నది. బంగ్లాదేశ్ విమోచనంలో మనమెంత సహాయపడినా ఆ దేశం తిరిగి పాక్ విషపరిష్వంగంలో సేద తీరుతున్నది. అయినా భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిలబడగలుగుతున్నది. దేశం విద్య, వైద్య, ఆరోగ్య, శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించింది. ఎంతగా దేశం అభివృద్ధిని సాధించినా, అభివృద్ధి ఫలాలు పెరిగిన ప్రజలకు అందడం లేదు. స్వాతంత్ర్యానికి పూర్వం 39 కోట్లున్న భారత జనాభా నేడు 140 కోట్లకు చేరింది. పెరిగిన జనాభాకు సరిపడా ఆహారాన్ని, ఆవాసాన్ని కల్పించడం దేశానికి తలనొప్పిగా మారింది. ూశ్రీంశీ =ముఃఎ - పిపిపి ఉచ్చులో వైద్య కళాశాలలు ఇదే సందర్భంలో దేశానికి వెన్నెముక లాంటి వ్యవసాయ రంగం నిర్లక్ష్యనికి గురైనది. చదువుకున్న యువత విదేశీ వ్యామోహం వలన 'బ్రెయిన్ డ్రెయిన్ణ సమస్య కొనసాగుతూనే ఉంది. భారతీయ మేధస్సు ఉషస్సులు విదేశాలపై ప్రసరించడంవలన విదేశాలు అభివృద్ధిపథంలో సాగుతున్నాయి. మేధావుల వలసలను ఆపి, వారి మేధస్సుకు తగిన గుర్తింపు నిచ్చే చర్యలు ప్రారంభించకపోతే అది దేశానికే పెనుశాపంలా మారే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. సువిశాలమైన మన దేశంలో ఖనిజసంపదకూ, జలసంపదకూ, మానవ సంపదకూ లోటు లేనే లేదు. అయితే వీటి వినియోగమే సరిగాలేదు. అవినీతి అనే మహమ్మారి భారతీయ సామాజిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నది. వీటితో పాటు విద్య, వైద్య, ఆరోగ్య రంగాలలో చోటుచేసుకుంటున్న వినాశన కరమైన ధోరణి భావిప్రగతికి గొడ్డలిపెట్టు. వీటిని సరిదిద్దే చర్యలు చేపట్టాలి. భారతదేశంలో వనరులకు కొరత లేదు. అయినా అందరికీ కూడు, గూడు, గుడ్డ, విద్య, ఆరోగ్య వసతులను కల్పించలేకపోతున్నాం. అపారమైన జలసంపద ఉన్నా ఆ జలరాశిని వినియోగంలోకి తేలేకపోతున్నాం. నదుల అనుసంధానమే వృథగా కడలి పాలవుతున్న జలసంపద సద్వినియోగానికి ఏకైక మార్గం. నేటికీ దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పరిశుభ్రమైన త్రాగునీటికి నోచుకోలేక, రోగాల పాలవుతున్నారు. పారిశుద్ధ్య లోపం కొట్టొచ్చినట్టు కానవస్తుంది. సరైన త్రాగునీటి సదుపాయం లేదు. చాలా పాఠశాలల్లో ఈనాటికీ సరైన మౌలిక సదుపాయాలు, మరుగు దొడ్లు లేకపోవడంతో చాలా మంది బాలికలు చదువుకు దూరమవుతున్నారు. ూశ్రీంశీ =ముఃఎ - ప్రాణాలు తోడేసిన పైపునీళ్లు ూఎజవతీఱంవఎవత్ విద్యా వ్యవస్థను చక్కదిద్దే ముందు పాఠశాలల్లో కనీస సదుపాయాలను మెరుగుపరచాలి. విద్యావంతులు పెరుగుతున్నా, అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించలేకపోవడం మన అభివృద్ధికి శరాఘాతం. గతంలో మాదిరిగా మన దేశంలో సాంప్రదాయబద్ధమైన వృత్తులు లేవు. విద్యావంతులంతా ఉద్యోగ వేటలో పడిపోవడం వలన వ్యవసాయం రంగం అనాథలా మారిపోయింది. ప్రపంచమంతా ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటున్నా, భారతదేశం ఆర్థిక మాంద్యపు కోరలలో చిక్కకపోవడానికి ప్రధాన కారణం మనది వ్యవసాయిక దేశం కావడమే. ఏనాటికైనా మన దేశాన్ని జీవనాడి వ్యవసాయ రంగమే. శాస్త్ర సాంకేతిక రంగాలతోపాటు వ్యవసాయరంగాన్ని కూడా ఇతోధికంగా ప్రోత్సహించాలి. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు. రైతన్న బ్రతుకులకు భద్రత కావాలి. వ్యవసాయ రంగంతో పాటు భావిభారతాన్ని సుశోభితం చేసే విద్యారంగాన్ని మెరుగు పరచాలి. మొత్తం విద్యారంగాన్ని ప్రభుత్వమే నడపాలి. ధనిక, పేద అనే తారతమ్యంలేకుండా అందరికీ సమానమైన విద్యావకాశాలు రావాలి. అన్ని స్థాయిల్లోను విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలి. ఉచిత విద్యను అందించాలి. భారతదేశం ప్రగతిపథంలో ముందుకు దూసుకుపోవాలంటే అవినీతి జాడ్యం అంతరించాలి. ఇది నా దేశం అనే భావన ప్రతీ ఒక్కరిలో నరనరాన జీర్ణించుకుపోవాలి. శతకోటి దరిద్ర్యాలకు అనంత కోటి ఉపాయాలున్నట్టు దేశంలోని సమస్యలన్నింటికీ మార్గాన్వేషణ చేయాలి. సంకుచిత భావాలు, స్వార్థచింతన కొంత మేరకు కట్టి పెట్టి దేశహితం కోసం పాటుపడాలి.

# జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

- మొదటి పేజి తరువాయి
, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఎన్టీఆర్ ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

# అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇంటి వద్ద దుండగుడి కలకలం

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసం వద్ద సోమవారం తెల్లవారుజామున కలకలం రేగింది. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సీక్రెట్ సర్వీస్, సిన్సినాటి పోలీసులు సంయుక్తంగా ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే, ఒహాయో రాష్ట్రంలోని సిన్సినాటి నగరంలో సోమవారం అర్ధరాత్రి దాటాక సుమారు 12:15 గంటలకు జేడీ వాన్స్ నివాసం సమీపంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పరుగెడుతున్నట్లు సీక్రెట్ సర్వీస్ సిబ్బంది గుర్తించారు. వెంటనే వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఇంటి కిటికీ అద్దాలు పగిలిపోయి ఉండటాన్ని గమనించారు. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని అధికారులు స్పష్టం చేశారు. సెలవుల అనంతరం ఆదివారమే ఆయన వాషింగ్టన్ డీసీకి బయలుదేరి వెళ్లినట్లు తెలిసింది. అదుపులోకి తీసుకున్న వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించే ప్రయత్నం చేయలేదని ప్రాథమికంగా భావిస్తున్నారు. అతడు ఉపాధ్యక్షుడిని లక్ష్యంగా చేసుకుని ఈ చర్యకు పాల్పడ్డాడా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై వైట్ హౌస్ లేదా సీక్రెట్ సర్వీస్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# గాలిలోని కాలుష్యంతో ఇంధనం..

## ఐఐటీ గువాహటి శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ

పర్యావరణ పరిరక్షణ, హరిత ఇంధన ఉత్పత్తి దిశగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) గువాహటి పరిశోధకులు ఒక కీలక ముందడుగు వేశారు. గాలిలోని హానికారక కార్బన్ డై ఆక్సైడ్‌ను (జూఇ) సూర్యరశ్మి సహాయంతో మిథనాల్ ఇంధనంగా మార్చగల ఒక సరికొత్త పదార్థాన్ని (ఫోటోకెటలిస్ట్) విజయవంతంగా అభివృద్ధి చేశారు. ఈ పరిశోధన వివరాలను ప్రతిష్ఠాత్మక 'జర్నల్ ఆఫ్ మెటీరియల్స్ సైన్స్' ప్రచురించింది.

పెట్రోలియం ఆధారిత ఇంధనాల వాడకం వల్ల వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ పెరిగిపోతూ పర్యావరణానికి, భూతాపానికి కారణమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీరుస్తూనే, పర్యావరణానికి హాని కలగకుండా చూసేందుకు ఈ కొత్త టెక్నాలజీ దోహదపడుతుంది. థర్మల్ పవర్ ప్లాంట్లు, సిమెంట్, ఉక్కు, పెట్రోకెమికల్ పరిశ్రమల నుంచి వెలువడే జూఇను ఇంధనంగా మార్చడం ద్వారా కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

గతంలో గ్రాఫిటిక్ కార్బన్ నైట్రైడ్ అనే పదార్థంతో ఇలాంటి ప్రయత్నాలు జరిగినా, శక్తి నష్టం కారణంగా అవి విఫలమయ్యాయి. అయితే, ఐఐటీ గువాహటి బృందం గ్రాఫిటిక్ కార్బన్ నైట్రైడ్‌కు 'ఫ్యూ-లేయర్ గ్రాఫీన్'ను జోడించి ఈ సమస్యను అధిగమించింది. గ్రాఫీన్ కలపడం వల్ల ఈ మిశ్రమం సూర్యరశ్మిని సమర్థవంతంగా గ్రహించి, శక్తి నష్టాన్ని తగ్గించి, ఎక్కువ సేపు చురుకుగా పనిచేస్తున్నట్లు పరిశోధనలో తేలింది. 15 శాతం గ్రాఫీన్ ఉన్న మిశ్రమం అత్యంత మెరుగైన ఫలితాలను ఇచ్చిందని శాస్త్రవేత్తలు తెలిపారు.

"ఈ పరిశోధన పర్యావరణ సమస్యలను తగ్గించడంతో పాటు, హరిత ఇంధన ఉత్పత్తికి ఎంతగానో దోహదపడుతుంది" అని ఐఐటీ గువాహటి కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ మహుయా దే వివరించారు. తదుపరి దశలో ఈ టెక్నాలజీని పెద్ద ఎత్తున పరిశ్రమలలో వాడేందుకు వీలుగా అభివృద్ధి చేయాలని పరిశోధక బృందం లక్ష్యంగా పెట్టుకుంది.

# బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్... చైనాను దాటేసిన భారత్

- మొదటి పేజి తరువాయి
ఎగుమతి చేసే ప్రముఖ దేశంగా మారిందని అన్నారు. ఈ కొత్త వంగడాలను సాధ్యమైనంత త్వరగా రైతులకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చేందుకు పప్పుధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలోని గత 11 ఏళ్లలో 3,236 అధిక దిగుబడినిచ్చే వంగడాలకు ఆమోదం తెలిపినట్లు గుర్తుచేశారు. వాతావరణ మార్పులు, కరవు, నేలల లవణీయత వంటి సవాళ్లను తట్టుకునేలా ఈ కొత్త వంగడాలను రూపొందించినట్లు వివరించారు. ఒకప్పుడు ఆహార కొరత ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు ప్రపంచ దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే స్థాయికి చేరిందని చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. ఐసీఏఆర్, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ విత్తన కంపెనీల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన తెలిపారు.

# తెలంగాణలో జనసేన కమిటీలన్నీ రద్దు

- మొదటి పేజి తరువాయి
ఈ అడ్‌హాక్ కమిటీలు మొత్తం 30 రోజుల పాటు పనిచేస్తాయి. ఈ కమిటీ సభ్యులు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 300 వార్డులకు వెళ్లి విస్తృతంగా పర్యటిస్తారు. అక్కడ చురుకైన కార్యకర్తలను గుర్తించి, ప్రతి వార్డు నుంచి కనీసం ఐదుగురు సభ్యుల జాబితాను సిద్ధం చేసి పార్టీ కార్యాలయానికి సమర్పిస్తారు. ఈ నివేదికల ఆధారంగా త్వరలోనే కొత్త శాశ్వత కమిటీలను ప్రకటించి, పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్ఠం చేయనున్నారు.

ఈ పునర్వ్యవస్థీకరణతో తెలంగాణలో జనసేనకు కొత్త జోష్ వచ్చి, క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. పవన్ నాయకత్వంలో పార్టీ మరింత చురుగ్గా ముందుకు సాగుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# మండలిలో కంటతడి పెట్టిన ఎమ్మెల్సీ కవిత..

- మొదటి పేజి తరువాయి
2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించామని చెప్పారు. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోతే రాష్ట్రంలో ఎలా ఉంటుందని ప్రశ్నించారు. పార్టీలో అవినీతిని ప్రశ్నిస్తే తనపై కక్షగట్టారని ఆరోపించారు. ఈడీ, సీబీఐలతో పోరాడేటప్పుడు పార్టీ తనకు అండగా నిలవలేదని, కేసీఆర్‌పై కక్షతో బీజేపీ తనను జైలులో పెట్టించినా పార్టీ ఆదుకోలేదని కవిత విమర్శించారు.

**అన్నింటా అవినీతే..**

"అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు.. అన్నింటా అవినీతి జరిగింది. సిద్దిపేటలో నిర్మించిన కలెక్టరేట్ ఒక్క వర్షానికే కొట్టుకుపోయింది. అమరవీరులకు తగిన గుర్తింపు ఇవ్వాలని, ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీ వేదికల్లో డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగాను. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నిమార్లు కోరినా ఉపయోగం లేకుండా పోయింది. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కాళేశ్వరం విషయంలో కేసీఆర్ పై వచ్చిన ఆరోపణలను బీఆర్ఎస్ లో పెద్ద నాయకులమని చెప్పుకునే వాళ్లు ఎవరూ స్పందించలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేర్లు మీడియాకు వెల్లడించాను" అని కవిత అన్నారు.

## వృత్తి జీవితానికి 'ఏఐ' హానికరమని మాట్లాడటాన్ని ఆపేయాలి

- మొదటి పేజి తరువాయి
వాస్తవ ప్రపంచంపై దాని ప్రభావం పట్ల దృష్టి సారించాలని సూచించారు.

మానవ సామర్థ్యాలను పెంపొందించడానికి ఏఐ ఒక సాధనంగా ఉపయోగపడుతుందని, ఇది మానవులకు ప్రత్యామ్నాయం కాదని ఆయన స్పష్టం చేశారు. ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో ఉత్పత్తి రూపకల్పన, సామాజిక అంశాల ప్రాముఖ్యతను గుర్తించాలని ఆయన అన్నారు. ఏఐ పరిశ్రమ కొత్తదనపు దశ నుంచి సవాళ్లతో కూడిన సమయంలోకి ప్రవేశించిందని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా వేలాది కంపెనీలకు సేవలందించిన ఆఫీస్, విండోస్ సాఫ్ట్‌వేర్ స్థానంలో ఏఐ ఏజెంట్లను వినియోగించాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోందని ఆయన తెలిపారు.ఏఐను స్వతంత్ర మేధస్సుగా పరిగణించరాదని ఆయన అభిప్రాయపడ్డారు. మానవ ఆలోచనలను మెరుగుపరిచే, ప్రజల లక్ష్యాల సాధనకు తోడ్పడే ఒక సాధనంగా దీనిని చూడాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఏఐని ఏ విధంగా వినియోగిస్తారనే దానిపై ఈ సాంకేతికత వినియోగం ఆధారపడి ఉంటుందని తెలిపారు. కోపైలట్, అనుబంధ ఉత్పత్తులను బలోపేతం చేయడానికి, మరింత ఆధునిక ఏఐ నమూనాలపై మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెడుతోందని ఆయన వెల్లడించారు.

## మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక

- మొదటి పేజి తరువాయి
మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. తెలుగు భాషకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దేశంలో వందలాది భాషలు ఉన్నప్పటికీ ప్రాచీన హోదా పొందిన ఆరు భాషల్లో తెలుగు ఒకటని గుర్తుచేశారు. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో అత్యధికంగా మాట్లాడే నాలుగో భాష తెలుగు అని, ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వివరించారు. ఈ మహాసభలకు దాదాపు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకావడం తెలుగు భాష గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఆధునిక తెలుగు భాషకు పితామహుడైన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను తెలుగు జాతి ఎప్పటికీ మరువలేదని చంద్రబాబు కొనియాడారు. "'నేను తెలుగువాణ్ణి.. నాది తెలుగుదేశం' అని గర్వంగా చాటిచెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్" అని ప్రశంసించారు. 1985లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర విభజన తర్వాత రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భాషను సులభంగా పరిరక్షించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. "ప్రస్తుతం ఎన్నో కొత్త యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. మనం తెలుగులో మాట్లాడితే చాలు, అవి సమాధానం చెబుతున్నాయి. టైప్ చేయడం రాని వారు కూడా సాంకేతికత సాయంతో భాషను వినియోగించుకునే సౌలభ్యం ఏర్పడింది" అని వివరించారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, వాటిని భావి తరాలకు అందించేందుకు ఇలాంటి మహాసభలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి 3న ప్రారంభమైన ఈ మహాసభలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుంచి తెలుగు భాషాభిమానులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించం

పిటిషన్‌గా మార్చి దాఖలు చేయాలని కోర్టు నుంచి సూచన అందిందని తెలిపారు. వచ్చే వాయిదాకు తానే స్వయంగా హాజరై స్టే ఆర్డర్ కోరతామని చెప్పారు. తెలంగాణ మాత్రమే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను నిలిపివేయించడంలో సఫలమైందని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ఆ ప్రాజెక్టు ఆగిపోయిందన్నారు. పదేళ్ల పాలనలో జలవనరుల నిర్వహణలో బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# బీజేపీకి బీఆర్ఎస్ ఎంపీ రూ.40 కోట్ల విరాళం



హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ ఎంపీ హెటెరో పార్థసారధి రెడ్డి బీజేపీకి అత్యధికంగా విరాళాలు ఇచ్చిన తెలంగాణ వ్యాపారవేత్తగా నిలిచారు. హెటెరో కంపెనీ యజమాని అయిన పార్థసారధి రెడ్డి బీఆర్ఎస్ కన్నా బీజేపీకే ఎక్కువ విరాళాలు ఇచ్చారు. వ్యక్తిగతంగా రూ.15 కోట్లు బీజేపీకి విరాళంగా ఇచ్చిన ఆయన ఎలక్టోరల్ ట్రస్ట్ ద్వారా కంపెనీ అయిన హెటెరో లాబ్స్ నుంచి రూ. 25 కోట్లు ఇచ్చారు. అంటే దాదాపుగా నలభై కోట్లు ఆయన ఒక్క ఏడాదిలో బీజేపీకి విరాళంగా ఇచ్చారు.ఇక తెలంగాణ లోని అపర్ణ రియల్ ఎస్టేట్ సంస్థ 2 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారా కూడా తెలంగాణకు చెందిన ఫార్మా దిగ్గజాలు బీజేపీకి భారీ మొత్తంలో విరాళాలు ఇచ్చాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ రూ. 35 కోట్లు, అరబిందో ఫార్మా రూ. 35 కోట్లు, దివిస్ ల్యాబ్స్ రూ. 15 కోట్లు విరాళాలు ఇచ్చాయి. బీఆర్ఎస్ పార్టీకి దారుణంగా విరాళాలు పడిపోయాయి. స్వయంగా బీఆర్ఎస్ ఎంపీగా ఉన్న పార్థసారధి రెడ్డి బీజేపీకే ప్రాధాన్యం ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ విరాళాల్లో సరికొత్త రికార్డు సృష్టించింది. బీజేపీకి అందిన మొత్తం విరాళాలు రూ. 6,088 కోట్లకు చేరాయి. ఇది కాంగ్రెస్ పార్టీకి అందిన విరాళాలు రూ. 522 కోట్లు మాత్రమే. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే విరాళాలు ఎక్కువగా వస్తాయి. కానీ రాజకీయ పార్టీలకు సంస్థలు ఇచ్చే విరాళాల్లో 90 శాతం బీజేపీ పార్టీకే వెళ్లడం ఇక్కడ అందర్నీ ఆశ్చర్యపరిచేలా చేస్తోంది.

# క్రూయిజ్ ట్రిప్ పేరుతో హైదరాబాద్ వ్యక్తికి రూ.2.42 లక్షల కుచ్చుటోపీ

- గూగుల్ సెర్చ్‌లో కనిపించిన వెబ్ సైట్ ద్వారా క్రూయిజ్ ట్రిప్ బుక్ చేసిన బాధితుడు
- పలు దఫాలుగా రూ.2.42 లక్షలు చెల్లించిన బాధితుడు
- మోసపోయానని గుర్తించి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రూయిజ్ ట్రిప్ పేరుతో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి సైబర్ నేరగాళ్లు రూ.2.42 లక్షలు కుచ్చుటోపీ పెట్టారు. పలు దఫాల్లో లక్షల రూపాయలు చెల్లించిన బాధితుడు, చివరకు తాను మోసపోయానని గుర్తించి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాచిగూడకు చెందిన ఒక వ్యక్తి గూగుల్ సెర్చ్‌లో కనిపించిన వెబ్‌సైట్ ద్వారా డిసెంబర్ 26న కొచ్చి-లక్షద్వీప్-ముంబై క్రూయిజ్ ట్రిప్ బుక్ చేసుకున్నాడు. నాలుగు టిక్కెట్లు తీసుకున్న అతను ముందస్తు అడ్వాన్సుగా రూ.23,680 చెల్లించాడు. ఒకేసారి అంతమొత్తం ట్రాన్స్ ఫర్ అవకపోవడంతో పలు దఫాల్లో చెల్లింపులు జరపాలని అవతలి వ్యక్తి సూచించాడు.లక్షద్వీప్ పర్మిట్ ఛార్జీలు, పిల్లల ఛార్జీలు, సాంకేతిక కారణాలు ఇలా పలు కారణాలు చెప్పి పలుమార్లు అవతలి వ్యక్తి పేమెంట్ చేయించాడు. బుకింగ్ క్యాన్సిల్ కింద కూడా రూ.48,500 కట్టాలని డిమాండ్ చేశాడు. మొత్తం రూ.2.42 లక్షలు బాధితుడు చెల్లించాడు. అదనంగా కట్టిన మొత్తాన్ని రిఫండ్ చేస్తామని అవతలి వ్యక్తి నమ్మించే ప్రయత్నం చేశాడు.కానీ అనుమానం వచ్చిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సదరు కంపెనీ కస్టమర్ కేర్ ప్రతినిధిగా ఒక వ్యక్తి వాట్సాప్ ద్వారా తనను సంప్రదించినట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్స్ డిప్యూటీ కమిషనర్ ఒక అడ్వైజరీని జారీ చేశారు. పర్యాటక ప్యాకేజీలను అధికారిక వెబ్‌సైట్ లేదా ఆథరైజ్డ్ ఏజెంట్ల ద్వారానే బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. గూగుల్ సెర్చ్ లేదా అడ్వర్టైజ్‌మెంట్లలో కనిపించే సైట్లను నమ్మి పేమెంట్లు చేయవద్దని సూచించారు. సాంకేతిక సమస్యలు, పేమెంట్ ఫెయిల్యూర్ పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే అనుమానించాల్సిన విషయమేనని పేర్కొన్నారు. అధికారిక వెబ్‌సైట్‌లలో ఉండే కస్టమర్ కేర్ నెంబర్లనే విశ్వసించాలని సూచించారు. వాట్సాప్‌లో సంప్రదించే వారిని విశ్వసించవద్దని తెలిపారు.

# హరీశ్ రావుకు సుప్రీంకోర్టులో బిగ్ రిలీఫ్

ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్, రాధాకిషన్ రావులకు ఊరట
వీరిపై దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్లను కొట్టివేసిన సుప్రీం
హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:**ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. హరీశ్, మాజీ డీసీపీ రాధాకిషన్ రావులపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రెండు స్పెషల్ లీవ్ పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది.గతంలో తెలంగాణ హైకోర్టు హరీశ్ రావు, రాధాకిషన్ రావులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేసిన తీర్పును ధర్మాసనం సమర్థించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది. ఈ తీర్పుతో హరీశ్ రావు ఈ కేసు నుంచి ఊరటపొందినట్టయింది. బీఆర్ఎస్ నేతలు దీన్ని పెద్ద విజయంగా చూస్తున్నారు. ప్రభుత్వం రాజకీయ కక్షతో కేసులు పెడుతోందని ఆరోపిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తీర్పుపై ఇంకా అధికారికంగా స్పందించలేదు.

# 3 వేల కోట్లకు ముంచేసిన సాహితీ ఇన్‌ఫ్రాపై నాలుగేళ్ల తర్వాత ఛార్జ్ షీట్ దాఖలు




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌శ్రీలో చర్చనీయాంశంగా మారిన సాహితీ ఇన్ ఫ్రా స్కాంపై సీసీఎస్ పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. సాహితీ స్కాం 3 వేల కోట్లుగా సీసీఎస్ పోలీసులు తేల్చారు. నాలుగేళ్ల తర్వాత ఛార్జ్ షీట్ దాఖలు చేయడం గమనార్హం. సాహితీ ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో మోసం చేసినట్లు ఇప్పటికే ఈ సంస్థపై 64 కేసులు నమోదయ్యాయి. 64 కేసులపై సీసీఎస్ టీం విచారణ జరుపుతోంది. అమీన్‌పూర్‌ఎలోని శర్వాణి ఎలైట్‌యకు సంబంధించి 17 కేసులు నమోదయ్యాయి. 17 కేసులకు సంబంధించి సీసీఎస్ పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.శర్వాణి ఎలైట్‌శ్రీకి సంబంధించి రూ.500 కోట్ల పైచిలుకు

-4 లో



# బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ నుంచి తోకముడిచారు

- ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పి అసెంబ్లీ నుంచి జారుకుందని విమర్శ
- బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యక్ష ప్రశ్నలు వేశారన్న మంత్రి
- ముఖ్యమైన అంశాలపై చర్చ సమయంలో హాజరు కాకపోవడం సరికాదని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ శాసనసభ్యులు తోక ముడిచారని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని చెప్పిన ప్రతిపక్షం అసెంబ్లీ నుంచి జారుకుందని ఆయన ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీరాలు పలికారని అన్నారు. సభాపతిని అవమానపరిచేలా వారు వ్యవహరించినందుకు వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యక్ష ప్రశ్నలు వేశారని అన్నారు. కానీ ఇప్పుడు మాత్రం సభలో కనిపించడం లేదని విమర్శించారు. శాసనసభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.
వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసిందని వెల్లడించారు. ప్రతిపక్షానికి అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ బయట మాట్లాడటమేమిటని ఆయన ప్రశ్నించారు.

# ఎవరైనా పార్టీలు పెట్టుకోవచ్చు..

## కవిత ఆత్మగౌరవం ఆమె కుటుంబ అంశం

కేఏ పాల్ కూడా పెట్టారు
బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీలు పెట్టుకోవచ్చని బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు అన్నారు. కవిత పెట్టబోయే పార్టీపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేయించాలని అన్నారు. ఆమె ఆత్మగౌరవం దెబ్బతినటం అనేది వాళ్ల కుటుంబ అంశమని అన్నారు. కవిత పార్టీతో బీజేపీకి ఎలాంటి నష్టమూ ఉండబోదన్నారు.
తెలంగాణ ప్రజలుబీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. కవిత తప్పు చేసింది కాబట్టే జైలుకు వెళ్లిందని చెప్పారు. బీజేపీ కక్ష పూర్వక రాజకీయాలకు వ్యతిరేకమని చెప్పారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

సభా హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలు
ఎత్తిపోతల, కృష్ణా జలాల్లో ఒప్పందంపై తప్పుదోవ పట్టించారని పేర్కొన్న ఎమ్మెల్యేలు
సభాపతి సూచనల మేరకు శాసన సభ కార్యదర్శికి నోటీసులు అందజేత



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. నదీ జలాలపై చర్చ సందర్భంగా సభను తప్పుదోవ పట్టించారని పేర్కొంటూ సభా హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినిట్స్, రాయలసీమ ఎత్తిపోతల పనుల నిలిపివేత, కృష్ణా జలాల్లో తాత్కాలిక ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.సభాపతి సూచన మేరకు ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతిరెడ్డికి నోటీసులు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన కింద చర్యలు చేపట్టాలని కోరుతూ అసెంబ్లీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో కేపీ వివేకానంద్, కోవ లక్ష్మి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి.


- ట్రినిటీ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ లో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు..



**జయశంకర్ భూపాలపల్లి, పెన్ పవర్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని.. చదువు మనకు జ్ఞానం ఇస్తే, క్రీడలు మనకు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక సెయింట్ పీటర్స్ హైస్కూల్ ప్రాంగాణంలో జరిగిన ట్రినిటీ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో సోమవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో కేవలం పుస్తక జ్ఞానం సరిపోదని, ఆరోగ్యకరమైన శరీరం,సానుకూల దృక్పథం ఉంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. క్రీడలు మనలో టీమ్ స్పిరిట్‌ను పెంచుతాయని,ఓటమిని ధైర్యంగా స్వీకరించే శక్తిని ఇస్తాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం విద్యతో పాటు క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతోందన్నారు. పాఠశాలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని, ఇట్టి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాన్నారు.చదువులో ప్రతిభ చూపడమే కాదు, క్రీడల్లోనూ ముందుండేలా మార్గనిర్దేశనం చేయాలన్నారు.విద్యతో విజ్ఞానం, క్రీడలతో శక్తి.. ఈ రెండింటిని సమన్వయం చేసుకుంటే మీరు జీవితంలో తప్పకుండా విజయవంతులు అవుతారన్నారు. భూపాలపల్లి జిల్లా నుంచే దేశానికి గర్వకారణమైన విద్యార్థులు, క్రీడాకారులు ఎదగాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు.

# మన ముఖ్యమంత్రి వీధి రౌడీలా మాట్లాడుతున్నాడు..






**జయశంకర్ భూపాలపల్లి: పెన్ పవర్:** జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు ఎండీ క్వార్టర్స్ నందు పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ & భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని మాట్లాడుతూ...సింగరేణి యాజమాన్యం ప్రస్తుతం అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో సంస్థను నడుపుతోంది. ఇది నిజంగా ఆందోళన కలిగించే విషయం. మరింత బాధాకరమైన అంశం ఏమిటంటే, ఈ పరిస్థితులను ప్రశ్నించాల్సిన కార్మిక సంఘాలు కూడా పూర్తిగా వైఫల్యం చెందాయి.సింగరేణి అనేది తెలంగాణ ప్రజలకు గర్వకారణమైన సంస్థ. దసరా, రంజాన్ వంటి పండుగలను ప్రజలు ఆనందంగా ఏవిధంగా జరుపుకుంటారో, అదే విధంగా సింగరేణి కార్మికులు జరుపుకునే సింగరేణి డే ను ఈనాడు సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోలేని నిస్సహాయ స్థితిలో ఉంది.ఈ పరిస్థితికి పూర్తిగా యాజమాన్యం మరియు ప్రభుత్వ విధానాలే కారణం.సింగరేణికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, అదే సమయంలో ఫుట్‌బాల్ వంటి క్రీడా కార్యక్రమాలకు సింగరేణి డబ్బులను ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసం?

**సింగరేణి సొమ్ము వాడటం ఎందుకు...?**

**ప్రభుత్వం దివాలా తీసిందా...?**

సింగరేణిపై నిజంగా ప్రేమ ఉంటే, ఇప్పటికే అనేక మంది పారిశ్రామికవేత్తలపై ఒత్తిడి తెచ్చి, భయపెట్టి, సుమారు 100 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన పరిస్థితులు ఎందుకు వచ్చాయి అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. కాబట్టి మిత్రులారా, సింగరేణి భవిష్యత్తు కోసం, కార్మికుల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాల్సిన సమయం ఇది. ఇప్పటికైనా యాజమాన్యం, ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకుని సింగరేణిని కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ రాష్ట్రంలో రాజకీయ మార్పు ఎప్పుడూ సింగరేణి కార్మికుల నుంచే మొదలైంది. అదే విధంగా రాబోయే రోజుల్లో కూడా మార్పు ఇక్కడి నుంచే మొదలవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికలే ప్రభుత్వానికి బుద్ధి చెప్పే మార్గం. ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం పూర్తై సంవత్సరం గడిచిపోయినా, ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. అవసరం వచ్చినప్పుడు మాత్రమే ఎన్నికలు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం.ఈ పరిస్థితుల్లో సింగరేణి కార్మిక సోదరులు అందరూ ఆలోచన చేయాల్సిన సమయం వచ్చింది.గతంలో ధర్నాలు,రాస్తారోకోలు చేసి నిరసన తెలిపే పరిస్థితులు ఉండేవి.కానీ నేటి పరిస్థితుల్లో ఆ మార్గాలు సరిపోవు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి నిజమైన గుణపాఠం చెప్పాలంటే ఓటు ద్వారానే చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో అధికార పక్షానికి చెంపపెట్టు లాంటి తీర్పు రావాల్సిన అవసరం ఉంది. అందుకు బలమైన ప్రతిపక్షంగా ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు అనుకూలంగా ప్రజలు తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని మేము స్పష్టంగా చెబుతున్నాం.గత పది సంవత్సరాల్లో భూపాలపల్లి పట్టణం ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలందరూ చూశారు.గతంలో తాగునీటి కోసం ప్రజలు ఎంతగా ఇబ్బంది పడ్డారో మనకు గుర్తుంది.గతంలో సింగరేణి అండర్‌గ్రౌండ్ మైన్స్ నుంచి వచ్చే నీటిని కార్మికులకు మాత్రమే అందించే పరిస్థితి ఉండేది. కానీ మిగతా పట్టణ ప్రాంతాల్లో ప్రజలు నీటి కోసం తీవ్రంగా అల్లాడారు. అలాంటి పరిస్థితుల్లో కేసీఆర్ గారి నాయకత్వంలో స్వచ్ఛమైన గోదావరి జలాలను ప్రతి ఇంటికీ అందించి తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించిన గొప్ప మనసున్న నాయకుడు కేసీఆర్, ఆయన నాయకత్వాన్ని ప్రజలు ప్రత్యక్షంగా అనుభవించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల పునర్వ్యవస్థీకరణ ద్వారా భూపాలపల్లి ఒక చిన్న గ్రామపంచాయతీ స్థాయి నుంచి జిల్లా కేంద్రంగా ఎదిగింది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఇక్కడే ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజల అవసరాలను వెంటనే పరిష్కరించే పరిపాలన వ్యవస్థను తీసుకురావడం భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ గారి నాయకత్వంలో తీసుకున్న గొప్ప నిర్ణయం.
సమైక్య రాష్ట్రంలో హైదరాబాద్‌లో మాత్రమే ఉస్మానియా, గాంధీ వంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీలే ఉండేవి. కానీ కేసీఆర్ గారి నాయకత్వం లో భూపాలపల్లి వంటి మారుమూల ప్రాంతంలో కూడా మెడికల్ కాలేజీ వచ్చింది. దీనివల్ల పేద, గ్రామీణ విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి రావడం ఒక చారిత్రాత్మక మార్పు.
ఈ అభివృద్ధి అంతా ఎవరి పాలనలో జరిగిందో ప్రజలు గుర్తుంచుకోవాలి.
రాబోయే ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుని, ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వాన్ని తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మికులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ నగర్ విలీనం అంశాన్ని రాజకీయం చేయకండి

**సంగారెడ్డి: పెన్ పవర్:** పటాన్చెరు నియోజకవర్గం, తెల్లాపూర్ విద్యుత్నగర్ను తెల్లాపూర్ సర్కిల్లో కలపాలన్న అంశాన్ని రాజకీయ వేదికగా మార్చడం సరికాదని తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకమరి ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ అన్నారు. తెల్లాపూర్లో నిర్వహించిన ప్రెస్మీట్లో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్షను తాము వ్యతిరేకించడం లేదని, అయితే ఈ సమస్యను పార్టీలకతీతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చామని తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులపై అసత్య ప్రచారం చేయడం తగదని హెచ్చరించారు.
హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా తెల్లాపూర్ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో కలపడం ఆనందకరమని పేర్కొన్నారు. భారతీనగర్ డివిజన్లో వార్డు మెంబర్లు ఉండటం, ఆన్లైన్ సేవల ద్వారా ప్రజలకు పనులు సులభంగా జరుగుతున్నాయని, పరిపాలనా పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు స్పష్టం చేసినట్లు తెలిపారు. అయితే డివిజన్ కార్యాలయం తెల్లాపూర్లో ఉంటే మరింత అనుకూలంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.బీఆర్ఎస్ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేదా జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట కలిసి ధర్నా చేద్దామని సవాల్ విసిరారు. ఎమ్మెల్యేకు వినతిపత్రాలు ఇచ్చింది కూడా వారేనని గుర్తు చేశారు. సమావేశంలో భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఒకటే డివిజన్గా కొనసాగించాలని కోరిన విషయాన్ని వెల్లడించారు. తెల్లాపూర్ను తండ్రితో, బీహెచ్ఈఎల్ను తల్లితో పోల్చుతూ, విద్యుత్నగర్ను భారతీనగర్ డివిజన్లో కలపడం తప్ప మరెక్కడికీ కలపలేదని వ్యాఖ్యానించారు. గత పాలకుల వైఫల్యాల వల్లే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని విమర్శించారు. ఎంఐజీ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుండటంతోనే కొందరు ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. నిజాయితీ ఉంటే ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. ఎంఐజీ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా పోరాడేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎంఐజీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మైసూర్ శాండిల్ సబ్బు, పారాషూట్ కొబ్బరి నూనె కొంటున్నారా..? హుజూర్ నగర్‌శ్రీలో ఏమైందో చూడండి !




**హైదరాబాద్ పెన్ పవర్:** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో నకిలీ సరుకుల ముఠా గుట్టురట్టయింది. తక్కువ ధరకు కిరాణా షాపులకు నకిలీ సబ్బులు, షాంపూలు అమ్ముతున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కొబ్బరి నూనె, బిస్కెట్ ప్యాకెట్లు, టీ పొడి పేర్లతో నకిలీ దందా నడిపిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అనుమానంతో తోటి వ్యాపారులు ముఠా సభ్యులను రోడ్డుపై నిలదీశారు. హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ఎకు ఈ పంచాయతీ చేరింది. స్థానికుల ఫిర్యాదుతో పోలీసుల విచారణ చేశారు.మైసూర్ శాండిల్ పేరుతో నకిలీ సబ్బులు విక్రయం, పారాషూట్ కొబ్బరి నూనె, రెడ్ లేబుల్ టీ పేర్లతో మోసం చేసినట్లు తేల్చారు. బ్రిటానియా బిస్కెట్లు, వివిధ షాంపూలు నకిలీగా గుర్తించారు. కంఫర్ట్ లాంటి లిక్విడ్లు కూడా నకిలీవేనని అనుమానం ఉంది.మనం కొనుగోలు చేస్తున్న సరుకులు అసలేవా? నకిలీవా? అనే సందేహంతో స్థానికుల్లో ఆందోళన పెరిగింది. కొంతమంది వ్యాపారులే అక్రమ దందాకు ప్రోత్సాహం ఇస్తున్నట్టు ఆరోపణలున్నాయి. నకిలీ సరుకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.

## 3 వేల కోట్లకు ముంచేసిన సాహితీ ఇన్‌యిఫ్రాపై నాలుగేళ్ల తర్వాత ఛార్జ్ షీట్ దాఖలు

- 3 పేజి తరువాయి

వసూలు చేసినట్లు గుర్తించారు. వసూలు చేసిన డబ్బులు మొత్తాన్ని సొంత ప్రయోజనాలకు సాహితీ లక్ష్మీనారాయణ వాడుకున్నాడు. ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో సాహితీ లక్ష్మీనారాయణ డబ్బులు వసూలు చేశాడు. అతి తక్కువ ధరకే ప్లాట్లు ఇస్తామంటూ సాహితీ లక్ష్మీనారాయణ మోసం చేశాడు. సాహితీ స్కాంపై మొత్తం 13 మంది నిందితులపై అభియోగాలు నమోదయ్యాయి. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్‌నిలో సాహితీ ఇన్ ఫ్రా ఓ హౌసింగ్ ప్రాజెక్టు చేపట్టింది. 32 ఫ్లోర్లతో 10 హైరైజ్ టవర్స్ నిర్మిస్తున్నట్లు ప్రచారం చేసుకుంది. ప్రీ లాంచ్, ఆఫర్స్ పేరుతో 2019 నుంచి 2022 వరకు మార్కెటింగ్ చేసింది. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి పర్మిషన్లు తీసుకోకుండానే ప్రీ లాంచ్ ప్రారంభించింది. 2019 జూన్ వరకు 1,752 మందిపైకి పైగా కస్టమర్ల నుంచి రూ.504 కోట్లు వసూలు చేసింది. ఇలా 9 ప్రాజెక్టుల పేరుతో దాదాపు 3వేల 500 మంది దగ్గర వేల కోట్లకు పైగా డబ్బులు వసూలు చేసింది. అయితే, ప్రీ లాంచ్ అగ్రిమెంట్ ప్రకారం ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. తీసుకున్న డబ్బును బాధితులకు తిరిగి ఇవ్వలేదు. దీంతో 2022 ఆగస్టులో 240 మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మెదక్, సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ల పరిధిలో 50కి పైగా కేసులు నమోదయ్యాయి.

## తెలంగాణలో మరో 17 మంది మావోయిస్టులు మాత్రమే ఉన్నారు




**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రానికి చెందిన మరో 17 మంది మావోయిస్టులు లొంగిపోతే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా నిలుస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన వారు 17 మంది మాత్రమే ఉన్నారని ఆయన వెల్లడించారు. వారిలో కేంద్ర కమిటీలో నలుగురు, రాష్ట్ర కమిటీలో ఐదుగురు, డివిజన్ కమిటీలో ఆరుగురు, అండర్ గ్రౌండ్‌లో ఇద్దరు ఉన్నారని తెలిపారు. వారిలో ఐదుగురు మహిళలు ఉన్నారని ఆయన అన్నారు.ఈ 17 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2.25 కోట్ల రివార్డు ఉందని ఆయన చెప్పారు. వారంతా లొంగిపోవాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. ఆపరేషన్ కగార్ గడువు లోపే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలిస్తే పోలీసు శాఖ నుంచి వారికి అవసరమైన సహాయం అందుతుందని ఆయన అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** మూసాపేట్ లో రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మూసాపేట ఏషియన్ లక్ష్మీ కళా థియేటర్లో మేనేజర్గా పనిచేస్తున్న వెంకటస్వామి (53) మృతి చెందాడు. ఆదివారం అర్ధరాత్రి డ్యూటీ ముగించుకుని ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా గేదెలు రోడ్డుపైకి రావడంతో ఢీకొన్నట్లు సమాచారం. తీవ్ర గాయాలతో సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కూకట్పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. .

## జేఎన్టీయూహెచ్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

**హైదరాబాద్: పెన్ పవర్:** జేఎన్టీయూహెచ్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు జీ.ఓ 11ను ఉద్యోగంలో చేరిన తేదీ నుంచే అమలు చేసి, పెండింగ్ బకాయిలను చెల్లించాలని కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. 2018 నుంచి జీతాలు బకాయిలుగా ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. సోమవారం నుండి యూనివర్సిటీ లో “చాక్ డౌన్” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు బి. సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి డా. ఎస్. శివా రెడ్డి తెలిపారు. తమకు న్యాయం చేసే వరకు క్లాసులకు హాజరు కాబోమని తెలిసి చెప్పారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని



**పెద్దపల్లి పెన్ పవర్:** ఉమ్మడి రాష్ట్ర మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆయన అధికారిక నివాసంలో మాదిగశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని కలిశారు. ఈ సందర్భంగా మాదిగ ప్రొఫెసర్లు, ఓ.యూ ఉద్యమకారులు , వివిధ సంఘాల ప్రతినిధులు సుమారు 50 మంది మాదిగ ప్రతినిధుల బృందం మంత్రికి శాలువ, పూల బొకేతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో మాదిగల పరిస్థితులపై చర్చించి, అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు పరిచేలా చూడాలని మంత్రి అడ్లూరిని బొంకూరి సన్నీ కోరారు. అసెంబ్లి ఎన్నికల్లో చేవెళ్ల భారీ బహిరంగ సభలో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు, ఎస్ సీలకు 18 శాతం రిజర్వేషన్లు, ప్రత్యేక కార్పొరేషన్లు, ఇలా దళిత సమాజానికి ఇచ్చిన హామీల ను వెంటనే అమలు పరిచేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి వెంటనే అమలు చేయాలని కోరినట్లు. ఇలా చేస్తే రాష్ట్రంలోని దళిత కుటుంబాలు అభివృద్ధిలోకి వచ్చి ఆర్థికంగా,రాజకీయంగా, సామాజికంగా ఎదుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల సీనియర్ నాయకులు, ప్రొఫెసర్లు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి కోర్సులపై అవగాహన సదస్సు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి:** పెన్ పవర్:జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు 100% జాబ్ గ్యారెంటీతో అందించే వివిధ ఉపాధి కోర్సుల గురించి ఈ నెల 7న సమీకృత జిల్లా కలెక్టరేట్లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా నైపుణ్య శిక్షణతో పాటు 100% జాబ్ గ్యారంటీతో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం, ఎల్.ఎస్.సి, రెడింగటన్ ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ తో ఉపాధి కోర్సులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ పాసైన అభ్యర్థులకు రియల్ టైం ఫార్క్ లిఫ్ట్ ఆపరేటర్ 38 రోజుల వ్యవధి గల కోర్సు, ఇంటర్ ఉత్తీర్ణతతో ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు 53 రోజుల విభక్తి గల సప్లై అసోసియేట్ కోర్సు ఉచితంగా అందించడం జరుగుతుందని, కోర్స్ తో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం, పరిశ్రమల పరిశీలన, స్కిల్ ఇండియా సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు 19 నుంచి 28 ఏళ్ల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు వార్షిక ఆదాయం మూడు లక్షల లోపు ఉన్న వారందరూ ఉచిత శిక్షణ కోర్సుకు హాజరు కావచ్చుని, ఈ కోర్సుల పట్ల అవగాహన కార్యక్రమం ఈ నెల 7న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నామని, జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకు లు సద్వినియోగం చేసుకోవాల ని కలెక్టర్ పేర్కొన్నారు.

# నకిలీ ఓటర్లను తొలగించాలని కలెక్టర్‌ను కోరిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..



**జయశంకర్ భూపాలపల్లి:** పెన్ పవర్:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇటీవల విడుదల చేసిన ఓటర్ లిస్ట్ జాబితాలో ఉన్న నకిలీ ఓటర్లను వెంటనే తొలగించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వచ్ఛమైన ఎన్నికలు జరగాలంటే ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నకిలీ ఓట్ల వల్ల ప్రజల నిజమైన హక్కులు దెబ్బతింటాయని, అందుకే సమగ్ర విచారణ చేసి అర్హతలేని ఓటర్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ ఆదర్శవంతంగా నిలవాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**
గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ (జివిబిఎల్) ఆధ్వర్యంలో మంత్రా (మంత్ర) చాప్టర్ను ఆదివారం ఆల్వాల్ లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జి వి బి ఎల్ వ్యవస్థాపకులు & సీఈఓ రాజశేఖర్ మాంచి ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. టైటన్ కౌన్సిల్ అధ్యక్షులు జిల్లా ప్రసాద్వాటు కౌన్సిల్ సభ్యులు రవి కొండూరి, తరుణ్ చింత, పెద్ది నవీన్ పాల్గొని ప్రసంగించారు. లాంచ్ అంబాసి డర్ లింగ కృష్ణ మూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంత్రా చాప్టర్ చైర్మన్ శివ ప్రసాద్ ఇల్లెందుల మాట్లాడుతూ క్రమశిక్ష ణతో కూడిన వ్యాపార నెట్వర్కింగ్ ద్వారా సభ్యుల వ్యాపార వృద్ధే లక్ష్యమని తెలిపారు. ఇతర చాప్టర్ హెట్లు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# మదర్ డైరీ ముందు పాడి రైతుల అందోళన

**రంగారెడ్డి:** **పెన్ పవర్:**హయత్ నగర్ లో ఉన్న మదర్ డైరీ ముందు నల్గొండ మరియు రంగారెడ్డి జిల్లాల పాడి రైతుల ఆందోళనకి దిగారు. గత 5 నెలలుగా పేడింగ్ లో ఉన్న 9బిల్లులు రైతులకు వెంటనే చెల్లించాలని సంస్థ ముందు బైఠాయించి ఆందోళనలకు దిగారు. పాడి రైతుల పాల బిల్లులు పెండింగ్లో పెట్టిన చైర్మన్ రాజీనామా చేయాలని పాల ట్యాంకర్లు మధర్ డైరీ లోపలికి వెళ్లకుండా అడ్డుకున్న పాడి రైతులు,బిల్లులు చెల్లించే వరకు నిరసన కొనసాగుతుందని హెచ్చరించారు..

# నా కూతురికి జరిగిన అన్యాయం ఎవరికీ జరగకూడదు

**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికాలో హత్యకు గురైన నికిత తండ్రి ఆనంద్ మీడియాతో మాట్లాడారు. చివరగా హ్యాపీ న్యూ ఇయర్ డాడీ అని చెప్పింది..అంటూ కన్నీరు మున్నీరయ్యాడు. నాలుగేళ్ళ క్రితం నా కూతురు అమెరికా వెళ్ళింది. నా కూతురు నిఖిత ను అర్జున్ శర్మా అనే యువకుడు హత్య చేశాడు. అర్జున్ శర్మ గతంలో నా కూతురు రూమ్మెంట్ గా ఉన్నాడు. అందరినీ డబ్బులు అడిగి తీసుకునేవాడు. నా కూతురు దగ్గర నుండి కూడా డబ్బులు తీసుకున్నాడు అని అంటున్నారు. ఆడబ్బులు విషయంలోనే అడగడానికి అర్జున్ దగ్గరికి నికిత వెళ్లినట్లు ఆమె స్నేహితులు చెప్తున్నారు . ఆ తర్వాత నిఖితను హత్య చేసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అక్కడి నుండి ఇండియాకి పారిపోయి వచ్చాడు. నాలుగు సంవత్సరాల క్రితం అమెరికాకు నా కూతురు చదువుకోడానికి వెళ్ళింది ప్రస్తుతం జాబ్ చేస్తుందని అన్నారు.చివరిగా 31 వ తారీకు ఫోన్ చేసి న్యూ ఇయర్ విషెస్ చెప్పింది... అదే చివరి మాట. నా కూతురికి జరిగిన అన్యాయం ఎవరికీ జరగకూడదు. అధికారులు తన కూతురు మృతదేహాన్ని ఇండియాకి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నానని అన్నారు.

# మహిళలకు మట్టి గాజులు అందమే కాదు.. ఆరోగ్యం కూడా.. ఉపయోగాలు ఇవే..!

**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ మహిళలు గాజులు ధరించడం ...పూర్వకాలం నుంచి వస్తున్న సంప్రదాయం.. సరే ఇప్పుడంటే ప్యాషన్? పేరుతో సంప్రదాయాలను పట్టించుకోవడం లేదు కాని.. మహిళల చేతికి మట్టి గాజులు అందమే కాదు.. ఆరోగ్య కారణాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు పండుగలతో పబ్బానికో.. ప్లాస్టిక్? .. లేదా గాజుతో తయారు చేసిన గాజులను తగిలించుకుంటున్నారు. అసలు పూర్వకాలంలో మట్టి గాజులనే ఎందుకు వేసుకొనే వారో ఈ స్టోరీలో తెలుసుకుందాం. . .!





హిందూ సంప్రదాయంలో మహిళలు గాజులు ధరించడం అనేది కేవలం అలంకారం మాత్రమే కాదు, దాని వెనుక లోతైన శాస్త్రీయ , ఆరోగ్య కారణాలు దాగి ఉన్నాయి. మట్టి గాజులు ధరించడం వల్ల శరీరానికి కలిగే మేలు అంతా ఇంతా కాదు. మహిళలు మట్టిగాజులు ధరించడం వెనుక ఆరోగ్య కారణాలున్నయని చెబుతున్నారు. వేడిని నియంత్రిస్తుంది: మహిళలు చాలా సేపు పొయ్యి దగ్గర గడుపుతారు. ఇప్పుడంటే గ్యాస్? పొయ్యిలు.. ఎలక్ట్రానిక్ రైస్ కుక్కర్లు..ఓవెన్ లు వచ్చాయనుకోండి. పూర్వకాలంలో కట్టెల పొయ్యిగాని.. బొగ్గుల కుంపటి కాని.. కిరసనాయిల్ స్టవ్ గాని వాడేవారు. వీటిపై వంట ఆలస్యం అవుతుంది. అంతసేపు పొయ్యి దగ్గర ఉండటం వలన శరీరానిని వేడి ఉంటుంది. మట్టికి చల్లబరచే గుణం ఉంటుంది. చేతులకు మట్టి గాజులు ధరించడం వలన పొయ్యి నుంచి వెలువడే వేడి మట్టి గాజులు తగ్గిస్తాయి. దీని వల్ల శరీరంలో అధిక వేడి తగ్గుతుంది.

బీపీని తగ్గిస్తుంది: మట్టి గాజులు రక్తసరఫరాలో అంతరాయాన్ని నిరోధిస్తాయి. తద్వారా.. రక్తపోటును అదుపులోఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

**వ్యాధి నిరోధక శక్తి:** మట్టిలో అనేక ఖనిజాలు ఉంటాయి. ఈ ఖనిజాల్లో రోగ నిరోధక శక్తి ఉంటుంది. మట్టిగాజులు చర్మానికి తగులుతూ ఉంటాయి. అలా తగిలినప్పుడు మట్టి ఖనిజాల్లో ఉండే ఇమ్యూనిటి పవర్? ఖనిజాలు చర్మం ద్వారా శరీరంలోకి చేరుతుంది. ప్లాస్టిక్? గాజులు రసాయనాలతో తయారు చేస్తారు. ఈ రసాయనాల వలన స్కిన్? ఎలర్జీ వచ్చే అవకాశం ఉంది.

**మనస్సు ప్రశాంతత:** మట్టి నుంచి సహజ వాసన... స్పర్శతో మనస్సును ప్రశాంతంగా ఉంటుంది. మానసికంగా ఒత్తిడి.. ఆందోళన తగ్గడంలో మట్టి గాజులు కీలక పాత్ర పోషిస్తాయని పెద్దలు చెబుతారు.

**ప్రకృతితో అనుబంధం:** మానవ శరీరం పంచభూతాలతో నిర్మితమైంది. మట్టి గాజులు ధరించడం వలన ప్రకృతితో నేరుగా సంబంధాన్ని కలిగి ఉంటాము. ఇది శరీరంలోని శక్తిని ఉత్తేజపరుస్తుంది.

**పాజిటివ్ ఎనర్జీ :** మట్టిని పవిత్రంగా భావిస్తారు. పూజా కార్యక్రమాలు లేదా పండుగల సమయంలో మట్టి గాజులు ధరించడం వల్ల సానుకూల శక్తి (గ్రశింఠ్ఐజవ జుఅవతీస్త్రఎ) పెరుగుతుందని పెద్దలు చెబుతారు.

**ప్రతికూలతను తొలగిస్తుంది:** చేయి అటూ ఇటూ కదిపేటప్పుడు చేతికి ఉన్న మట్టి గాజులు ఒకదానికొకటి తగిలి సౌండ్? వస్తుంది. ఈ శబ్దం ? మన చుట్టూ ఉండే ప్రతికూలతను తగ్గిస్తుంది. అంతేకాదు గర్భిణీల విషయంలో లోపల ఉండే శిశువు ఈ శబ్దాన్ని విని ఆనందంగా ఉంటాడట.. అందుకే గర్భిణీలను పురాణాలు.. దేవుడి కథలు చదవమంటారు.

**పర్యావరణం:** గాజులు ఒక్కోసారి పగులుతాయి. అవే మట్టి గాజులు మళ్లీ మట్టిలోనే కలిసిపోతాయి. అవే మెటల్? లేదా ప్లాస్టిక్? గాజులైతే పర్యావరణానికి హాని కలిగిస్తాయి.

# అగ్రవర్ణ పేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలి

**జనాభా ప్రాతిపధికన రిజర్వేషన్లు కల్పించాలి**
**ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారిలో అలసత్వం వద్దు**
**ప్రజావాణిలో కలెక్టర్ కు ఓసి జేఏసీ నాయకుల వినతి**




**హైదరాబాద్ పెన్ పవర్:** అగ్ర వర్ణాలోని పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలనీ ఓసి జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ఓ.సి.జెఏసీ నాయకులు ఓ.సి వర్గాలకు సంబంధించిన పలు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.

ఈనెల 11 న వరంగల్ లో నిర్వహించనున్న ఓసి ల సింహ గర్జన సభను విజయవంతం చేయాలనీ కోరుతూ జగిత్యాల వైశ్య భవన్ లో ఓసి నాయకుల సన్నాహాక సమావేశం నిర్వహించి అనంతరం నాయకులు కలెక్టరెట్ కు వెళ్లి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఓసి జేఏసీ నాయకులు ఎన్నం కిషన్ రెడ్డి, అయిల్నేని సాగర్ రావు, మహంకాళి రాజన్న, సిరిసిల్ల రాజేందర్ శర్మలు మాట్లాడుతూరాష్ట్ర ,జాతీయ స్థాయిలో ఓ.సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఓ.సి కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఓ.సి వర్గాలకు జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా జనరల్ స్థానాల్లో ఓసి అభ్యర్థులే పోటీచేసేలా రాజ్యాంగ సవరణ చేయాలనీ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఓసిల్లోని ప్రతి విద్యార్థికి విద్య, ఉద్యోగాల్లో సహాయం పడేలా ఉండాలన్నారు. ఓ.సి వర్గాలకు చెందిన 10 శాతం ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.ఈ డబ్ల్యూ ఎస్ సర్టీఫికెట్ల జారిలో జగిత్యాల జిల్లాలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని, నిబంధనల మేరకు వెంటనే జారీ చేయాలనీ కలెక్టర్ ను కోరారు.

సమావేశంలో నాయకులు దేవరాశెట్టి జనార్దన్,మోతే ఉమాపతి శర్మ, ప్రసాద్ రావు, బండ పెల్లి చంద్రశేఖర్, రేణికుంట శ్రీనివాస్, అక్కెనపల్లి కాశినాథం, అయిల్నేని స్వప్న, వెంకటేశ్వర్ రావు, సిరిసిల్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**
**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 55**



**జగిత్యాల పెన్ పవర్:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ లు, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, మెట్ పెల్లి ఆర్డీవో ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూర్చొని మాట్లాడుకోండి తెలుగు రాష్ట్రాలకు సుప్రీం హితవు

**హైదరాబాద్ పెన్ పవర్:** దశాబ్దాలుగా సాగుతున్న తెలుగు రాష్ట్రాల జల జగడం ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం గడప తట్టింది. పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకున్న వివాదం సోమవారం సుప్రీంకోర్టులో విచారణ రసవత్తరంగా సాగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వం అనే కొత్త మార్గాన్ని సూచించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరు రాష్ట్రాల వాదనలు విన్న న్యాయస్థానం, కేవలం న్యాయపరమైన పోరాటాల కంటే పరస్పర చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడమే శ్రేయస్కరమని అభిప్రాయపడింది.

తెలంగాణ వాదన: మా వాటాకు గండి పడుతుంది.

తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ తన వాదనలను బలంగా వినిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరద జలాల వినియోగం పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.విభజన తర్వాత ఏర్పడిన కొత్త రాష్ట్రంగా తెలంగాణకు తన నీటి అవసరాలు ఉన్నాయి. ఏపీ ప్రభుత్వం ఏకపక్షంగా, ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఈ ప్రాజెక్టును చేపడుతోంది. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. అంతే కాకుండా ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని, లేని పక్షంలో తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆయన మధ్యంతర ఉపశమనాన్ని కోరారు.

ఆంధ్రప్రదేశ్ కౌంటర్; మా భూభాగంలో ప్లాన్ చేసుకుంటే తప్పేంటి?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి గట్టిగా బదులిచ్చారు. ఈ ప్రాజెక్టు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కవారికి అభ్యంతరం ఏంటీ అనే ఆసక్తికరమైన ఉదాహరణతో రోహత్గి తన వాదన వినిపించారు. రాయలసీమ వంటి కరవు ప్రాంతాలకు నీటిని అందించడమే తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలను వాడుకోవడమే తమ ఉద్దేశమని, ఇది జాతీయ ప్రాజెక్టు కాదని, కేవలం రాష్ట్ర అవసరాల కోసం చేస్తున్న ప్లానింగ్ మాత్రమేనని ఏపీ వాదించింది. తెలంగాణ కూడా గోదావరిపై వేర్వేరు ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏపీ తరపున మరో న్యాయవాది జగదీప్ గుప్తా కోర్టుకు వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ సూర్యాకాంత్ కొన్ని కీలకమైన ప్రశ్నలు అడిగారు. ప్రాజెక్టు ఇంకా ప్లానింగ్ దశలోనే ఉన్నప్పుడు అభ్యంతరాలు ఎందుకు, ఒక వేళ ప్లానింగ్ డాక్యుమెంటేషన్ విఫలమైతే ఏపీ నిధులే వృథా అవుతాయి కదా, అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు నిర్మించే సమయంలో పరివాహక ప్రాంత రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం అవసరమని సీజేఐ సూచించారు. ఈ చిక్కుముడి విప్పడానికి సుప్రీంకోర్టు మూడు ప్రధాన పరిష్కారాలను ఇరు రాష్ట్రాల ముందు ఉంచింది.

సివిల్ సూట్ ఫైల్ : సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ద్వారా రావాలని సూచించింది. కేంద్ర కమిటీకి అధికారాలు : ఇప్పటికే కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీకి తెలంగాణ అభ్యంతరాలను పరిశీలించే అధికారం ఇవ్వడం. అవసరమైతే ప్రాజెక్టును
నిలిపి వేసే నిర్ణయాధికారాన్ని కూడా ఆ కమిటీకి అప్పగించడం మధ్యవర్తిత్వం: ఇరు రాష్ట్రాలు కూర్చొని చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడం జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి న్యాయపరిధి ఉంటుందని గుర్తు చేస్తూ, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం వెతకాలని సీజేఐ కోరారు. అయితే సుప్రీంకోర్టు సూచించిన ఈ ప్రతిపాదనలపై తమ నిర్ణయాన్ని తెలియజేయడానికి తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. దీంతో ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది.

# మార్కెట్ ను ముంచెత్తుతున్న నకిలీలలు

**మహబూబ్ నగర్, జనవరి 5, పెన్ పవర్:**
మార్కెట్లో కల్తీ వంట నూనె విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అత్యుత్తమ బ్రాండ్ల పేరుతో మార్కెట్లోకి వస్తున్న వంట నూనెలను ప్రజలు వినియోగిస్తూ అస్వస్థతను కొనితెచ్చుకుం టున్నారు. సాధారణ పప్పులు, ఇతర పదార్థాలతో పాటు వంట నూనెలను కూడా కల్తీ చేస్తున్నారు. గజ్వేల్ ప్రాంతంలో ఏళ్ల తరబడిగా ప్రముఖ బ్రాండ్లకు చెందిన వంట నూనెలను కల్తీ చేస్తూ వ్యాపారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. అధిక లాభాలను ఆర్జించడానికి నూనెలలో ఇతర నూనెలు పదార్థాలు కలుపుతూ కల్తీ చేయడమే కాకుండా ప్రముఖ కంపెనీల కవర్లను ముద్రించి వాటి ద్వారా కల్తీ వంట నూనెలనువిక్రయిస్తున్నారు.ముఖ్యంగా ఓ ప్రముఖ కంపెనీ పేరుతో ప్రచారంలో ఉన్న పొద్దు తిరుగుడు విత్తనాలతో తయారు చేసిన వంట నూనెలను పత్తి గింజల నూనెతో కలిపి విక్రయిస్తున్నారు. ఈ కల్తీ నూనెను సాధారణంగా వంటలకు విక్రయించిన సమయంలో ఎలాంటి తేడా కనిపించడం లేదు. మాంసాహారం కానీ, తిను బండారాలు కానీ ఎక్కువగా వేయించిన ప్పుడు ఆ పదార్థాలు, నూనె కూడా పత్తి గింజల నూనె మాదిరిగా వాసనవస్తున్నాయి. కొనుగోలుదారులు కిరాణా దుకాణం యజమానులను అడిగిన సందర్భంలో డీలర్ ను సంప్రదించాలని సూచిస్తున్నారు.సంబంధిత డీలర్లు మాకు ఎలాంటి సంబంధం లేదంటూ, నూనె ప్యాకెట్లపై ఉండేకంపెనీ అడ్రస్ ను సంప్రదించాలని సూచిస్తూ చేతులెత్తేస్తున్నారు. సదరు కంపెనీ వంటనూనె పత్తి గింజల నూనె మాదిరిగా వాసన వస్తుందని డీలర్ ని వివరణ కోరగా పత్తి గింజల నూనె కలపడానికి ప్రభుత్వాలేఅనుమతులు ఇస్తున్నట్లు వెల్లడించడం గమనార్హం. వంటనూనె ( పొద్దు తిరుగుడు గింజల నూనె) కల్తీ విషయంలో జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ అధికారులు అందుబాటులో లేకపోవడంతో పూర్వ అధికారులను సంప్రదించగాఅసలు విషయం బయట పెట్టారు. వేర్వేరు గింజల నూనెను
కలిపి వంట నూనెగా విక్రయించడానికి ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వదని వారు వెల్లడించారు. ప్రతి వంటనూనె ప్యాకెట్లపై ఏయే పదార్థాలు వంటనూనె తయారీకి వినియోగిస్తారో వివరాలు రాసి ఉంటాయని చెప్పారు.అంటే డీలర్లు కూడా ఈ విషయంలో వాస్తవాలను దాచిపెడుతున్నట్లు అధికారుల మాటల ద్వారా తేటతెల్లం అవుతుంది. గజ్వేల్ ప్రాంత అధికారులతోపాటు, జిల్లా స్థాయి అధికారులు సైతం మామూళ్ల మత్తులో తనిఖీలు చేపట్టకపోవడంతో కల్తీ వంట నూనెను వినియోగిస్తూ ప్రజలు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులుస్పందించి ప్రముఖ కంపెనీ వంటనూనె కల్తీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# వ్యక్తిగా వెళ్తున్నా... శక్తిగా వస్తా..

**హైదరాబాద్, జనవరి 5 పెన్ పవర్:**
రాజకీయ పార్టీగా అవతరిస్తుందని, అందరూ తనను ఆశీర్వదించాలని కవిత విజ్ఞప్తి చేశారు. శాసనమండలిలో ఆమె మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారబోతోందని, రాబోయే ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తామని ప్రకటించారు.కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. "వ్యక్తిగా సభ నుంచి వెళుతున్నా.. రాజకీయ శక్తిగా తిరిగి వస్తా" అని కవిత ప్రతిజ్ఞ చేశారు. ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ వేదిక రాబోతుందని, విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల కోసం తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. "అవమాన భారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారుతుంది" అని ఆమె పేర్కొన్నారు.సభ నుంచి బయటకు వచ్చాక కవిత మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారుల కోసం, వారి ఆశయాల కోసం తెలంగాణ జాగృతి పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానిస్తున్నానని ఆమె అన్నారు. అవినీతి, రైతుల మీద కేసులు, బీఆర్ఎస్ సొంత నాయకులపై కేసులు, ఇంకా మరెన్నో బీఆర్ఎస్‌లో జరిగిన అక్రమాల గురించి తాను అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. కుట్రదారులు, తెలంగాణ ద్రోహులు గెలిచారని మండిపడ్డారు. కానీ బీఆర్ఎస్ కోసం కడుపు కట్టుకుని పని చేసిన ఏ నాయకుడు ఉండలేకపోయారని అన్నారు. తాను ఊరుకునే వ్యక్తిని కాదని, కొట్లాడే ఆడబిడ్డనని అన్నారు. నాడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని నేడు కాంగ్రెస్ కూడా కొనసాగిస్తోందని ఆరోపించారు. అందుకే తెలంగాణలో ఒక రాజకీయ వేదిక అవసరమని, తెలంగాణ జాగృతి ఆ ఖాళీని పూర్తి చేస్తుందని అన్నారుఒక ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న తనను ఆదరించమని ఆమె కోరారు. ఎప్పుడైనా కొత్త రాజకీయ శక్తి వస్తున్నప్పుడు ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సహజమే అన్నారు. తాను బీఆర్ఎస్‌లో వాటాలు కుదరక బయటకు వచ్చానని కాంగ్రెస్ అంటోందని, తనతో కాంగ్రెస్ మాట్లాడుతోందని బీఆర్ఎస్ చెబుతోందని, కానీ ఆ వాదనల్లో వాస్తవం లేదని అన్నారు.తనకు దైవభీతి ఎక్కువ అని, లక్ష్మీనరసింహస్వామి మీద ప్రమాణం చేసి చెబుతున్నానని, తనది ఆస్తుల పంచాయితీ కాదని, రాజకీయ పంచాయితీ అని అన్నారు. తాను బీసీల గురించి, అవినీతి గురించి మాట్లాడానని గుర్తు చేశారు. మండలి ఛైర్మన్ తన రాజీనామాను ఆమోదిస్తే ప్రజల కోసం పూర్తిగా పోరాడతానని అన్నారు.బతుకమ్మ వేడుకలను అడ్డుకునే ప్రయత్నంతో నన్ను కట్టడి చేయాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారంటూ ఒక్కసారిగా బోరున ఏడ్చేశారు కవిత. ఉబికి వస్తున్న కన్నీళ్లు ఆపుకోలేక ప్రసంగం కొనసాగించారు. నేను ఎక్కడా తెలంగాణ బిడ్డలను, ప్రజలను బాధపెట్టకుండా నవ్వుతూ పనిశాను. నా వద్దకు కాంట్రాక్టర్లు , పెట్టుబడిదారులు లేదు. నిరుపేదలు,ఆశావర్కర్లు, బీడీ కార్మికులు ఇలా అనేక మంది నిరుపేదలు వారి సమస్యల పరిష్కారం కోసం మాత్రమే నా వద్దకు వచ్చారు. జీహెచ్ ఎంసీ కార్మికుల, సింగరేణి ఉద్యోగులు, విద్యుత్ ఉద్యోగులు ఇలా ఎవరు వచ్చినా పనిచేసిపెట్టాను. పార్టీ ఛానెల్లు , పేపర్లు ఎవరూ నాకు ఎటువంటి మద్దతు ఇవ్వలేదు. తెలంగాణ వచ్చిన 10ఏళ్లలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసుకోలేకపోయాము. నేను పార్టీని ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే తట్టుకోలేకపోయారు. కొందరు నన్ను టార్గెట్ చేశారు. పార్టీలోని కొందరు కక్షగట్టి బయటకు పంపారు.రాష్ట్ర స్థాయి నిర్ణయాల్లో మొదటి నుండి ఎక్కడా నా పాత్ర లేకుండా చేశారు. ధర్నా చౌక్ ను రద్దు చేయడం కూడా దారుణం. రైతులను కూడా అప్పట్లో అక్రమ అరెస్ట్ లు చేశారు. ప్రభుత్వంలో అవినీతిని ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీసుకెళ్తే పట్టించుకోలేదు. అమరజ్యోతి నుండి మొదలు సెక్రెటేరియట్, అంబేద్కర్ విగ్రహం..అవినీతి జరిగిన మాట ముమ్మాటికి వాస్తవం. కలెక్టరేట్లు సైతం అవినీతితో మునిగిపోయాయి.ఉద్యమకారులను సైతం నిర్లక్ష్యం చేసారు. మనిషికి 10లక్షలు ఇద్దామని చెప్పినా పట్టించుకోలేదు. పెన్షన్ ఇద్దామని చెప్పినా వినలేదు. నీళ్లు,నిధులు,నియామకాలు .. ఇలా అన్ని విషయాల్లోనూ గత ప్రభుత్వంలో అన్యాయం జరిగింది. ఇసుక దందాలు జరిగాయి. దళిత బిడ్డలు బలైపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోకపోవడం దారుణం. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరుచుకోకపోవడం దారుణం.కేసీఆర్ దగ్గర మాట్లడే ధైర్యం నాకు మాత్రమే ఉంది. ఆయన క్రింద ఉన్న అనేక మంది వ్యక్తులు తప్పుదోవపట్టిస్తున్నారు.టీఆర్ ఎస్ ను బీఆర్ ఎస్ గా మార్చే నిర్ణయాన్ని సైతం నేను తీవ్రంగా వ్యతిరేకించాను. ఆరోజు జరిగిన మీటింగ్ కు సైతం నేను వెళ్లలేదు. పేరు మార్పుకు ఒప్పుకోలేదు. తెలంగాణలో ఏం పీకామని ,జాతీయ స్థాయిలోకి వెళతాము. అనేక సమస్యలు ఇంకా ఉన్నాయి. లక్షా 89 కోట్లు ఖర్చుపెట్టినా సాగునీటి ప్రాజక్టులు సరిగా పూర్తి చేయలేకపోయాము. ఈ నిర్ణయాల వల్ల కాంట్రాక్టర్లు బాగుపడ్డారు. ఒకే కంపెనీకి లక్షల కోట్ల ప్రాజెక్టు అప్పగించడం దారుణం. బీజేపి సైతం తెలంగాణను పదేపదే మోసం చేస్తూ వస్తోంది. ఐఐటీ వంటి సంస్థలు తెలంగాణకు ఇవ్వలేదు. ఇక్కడి యువకులకు తీవ్ర అన్యాయం చేశాను. నేను బీజేపీపై పోరాటం చేస్తూనే ఉన్నాను. కేసీఆర్ పై కోపంతో నన్ను జైల్లో పెట్టారు. నన్ను జైల్లో పెట్టినప్పుడు పార్టీ ఎక్కడా అండగా నిలబడలేదు. నేను వారి భావజాలంతో లేనప్పుడు నన్ను తీసేయాలి.కానీ పార్టీలో ఉంచుతూ నన్ను ఒంటరిని చేశారు. కేసీఆర్ ను ఎవరు విమర్శించినా పట్టిచుకోరు, అదే హరీష్ రావు అంటే నిరసనలు చేస్తారు. ఇదే విషయాలు నేను ప్రెస్ మీట్ పెట్టి చెప్పాను. హరీష్ రావు అవినీతిపై బయటపెట్టానని నాపై పార్టీలో చర్యలు తీసుకున్నారు. బీఆర్ ఎస్ పార్టీ నిబంధనలు పెద్ద జోక్. షోకాజ్ నోటీసు ఇవ్వకుండానే సస్పెండ్ చేయడం దారుణం. కనీసం వివరణ కూడా ఇవ్వలేదు. ఒక పార్టీ నడిపే పద్దతి ఇది కాదు. బీఆర్ ఎస్ పార్టీ నుండి దూరమవుతున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. నా కుటుంబం, నా రక్తం,నా శ్రమ.. నేను 20 ఏళ్లు పార్టీ గుంచి పడ్డ శ్రమ గుర్తించకుండా, కనీసం ఉరితీసేవాడ్నైనా అడుగుతారు. నన్నుమాత్రం అడగలేదు. కాంగ్రెస్ నా సస్పెన్షన్ వాడుకోవాలని చూస్తున్నారు. నాది ఆస్తి పంచాయితీ కాదు, ఆత్మగౌరవ పంచాయితీ.

**నా ఇద్దరు బిడ్డలమీద ప్రమాణం..**

నాది ఆస్తుల పంచాయితీ కాదు, ఆత్మగౌరవ పంచాయితీ, నా ఇద్దరు బిడ్డలమీద ప్రమాణం చేసి చెబుతున్నాను. రాజకీయ నాయకులకు,పార్టీలకు మహిళనేతలపై కనీస గౌరవం లేదు. ఆడవాళ్ల కష్టాలు ఎవరికి చెప్పాలి. మహిళల కోసం పార్టీలు రాజ్యాంగాలు మార్చాలి. పార్టీలు అవకాశం ఇవ్వకపోతే ఎవరు మహిళలను పట్టించుకుంటారు. కేసీఆర్ గారంటే మాకు అపార గౌరవం ఉంది. ఉద్యమకారులకు , కష్టకాలంలో అండగా ఉన్నవారిని అందరినీ ఇలా ఆగం చేస్తారని అనుకోలేదు. ఉద్యమ ద్రోహులకు , రాజకీయ పునరావాస కేంద్రంగా బీఆర్ ఎస్ పార్టీ మారింది. నైతికత లేని పార్టీలో నేను ఉండలేను. ఆ పార్టీ పదవిలో కూడా ఉండలేను. నా రాజీనామా ఆమోదించాలని కోరుతున్నాను. కవిత భావోద్వేగ ప్రసంగం ఆద్యాంతం విన్న మండలి ఛైర్మన్ మాట్లడుతూ .. మరోసారి ఎమ్మెల్సీ పదవికి రాజీనామాపై ఆలోచన చేయాలని కోరారు. మీ ఆవేదన అర్థం చేసుకున్నాం. భావోద్వేగంతో నిర్ణయాలు సరికాదు. మరోసారి రాజీనామాపై ఆలోచన చేయాలని కోరుతున్నానని అన్నారు. వెంటనే స్పందించిన కవిత ఇప్పటికే నాలుగు నెలలు అయ్యింది. ఇప్పటికే సుధీర్ఘంగా ఆలోచన చేశాను. దయచేసి నా ఎమ్మెల్సీ రాజీనామా ఆమోదించాలని కోరుతున్నట్లు కవిత అన్నారు.

రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి

కల్వకుంట్ల కవిత తన సొంత సంస్థ అయిన 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ పార్టీగా మారుస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. శాసనమండలికి రాజీనామా చేసిన అనంతరం, అమరవీరుల స్తూపం సాక్షిగా ఆమె ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు, ప్రజల గొంతుకగా నిలిచేందుకు ఒక కొత్త రాజకీయ శక్తి అవసరం ఉందని, ఆ బాధ్యతను తెలంగాణ జాగృతి తీసుకుంటుంది అని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన కవిత, ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే
కక్షగట్టే ధోరణి పెరిగిపోయిందని, తనను ఘోరంగా అవమానించి బయటకు పంపారని ఆరోపించారు. ఈడీ, సీబీఐ కేసుల సమయంలో పార్టీ తనకు అండగా నిలవలేదని, తన సొంత పుట్టిన ఇల్లే తనను చిన్నచూపు చూసిందని వాపోయారు. అందుకే ఆత్మగౌరవం కోసం, ప్రజల పక్షాన నిలబడటం కోసం బంధాలన్నీ తెంచుకుని బయటకు వచ్చినట్లు వివరించారు. కొత్త పార్టీ విధివిధానాల గురించి మాట్లాడుతూ.. సెక్యులర్లు, మావోయిస్టు సానుభూతిపరులు, యువత, నిరుద్యోగులు తనతో కలిసి నడవాలని కవిత పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణే తన లక్ష్యమని, 2029 ఎన్నికల్లో తమ పార్టీ నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న జాగృతి జనం బాట యాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని, త్వరలోనే పార్టీ పేరు, జెండా మరియు అజెండాను అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ మహిళలను, నిరుద్యోగులను మోసం చేశాయని కవిత విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం ఏర్పడిన రాజకీయ శూన్యతను పూరించేందుకే తాను ఈ అడుగు వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, దేవుడి దయతో గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతాం. చట్టసభల్లో తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడుతాం అని ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. వైద్యశాఖలో త్వరలోనే 850 పోస్టుల భర్తీ

**హైదరాబాద్, జనవరి 5 పెన్ పవర్:**
తెలంగాణలోని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రులను సమూలంగా బలోపేతం చేస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. రాష్ట్రంలో అత్యున్నత వైద్య సేవలందించే నిమ్స్ ఆసుపత్రిపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. నిమ్స్‌లో అదనంగా 125 వెంటిలేటర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఖాళీగా ఉన్న 850 ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేస్తామని సభకు హామీ ఇచ్చారు.శాసనసభ వేదికగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి అనుగుణంగా అత్యాధునిక వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,790 వెంటిలేటర్ బెడ్లకు అదనంగా మరో 490 వెంటిలేటర్లను కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. వీటిని గాంధీ, ఉస్మానియా, ఎంజీఎంతో పాటు జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే,



రోగ నిర్ధారణలో కీలకమైన 9 కొత్త ఎంఆర్ఐ యంత్రాలను వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల పేదలకు ఖరీదైన పరీక్షలు ఉచితంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు. అత్యవసర సేవలపైనా ప్రభుత్వం దృష్టి సారించిందని, కొత్త అంబులెన్స్‌ల రాకతో రెస్పాన్స్ సమయం 18 నిమిషాల నుంచి 13 నిమిషాలకు తగ్గిందని మంత్రి తెలిపారు. ఈ ఏడాది మరో 79 అంబులెన్స్‌లను ప్రవేశపెట్టి ఈ సమయాన్ని 10 నిమిషాలకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. డయాలసిస్ రోగుల కోసం ప్రతి 25 కిలోమీటర్లకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకపై బస్తీ దవాఖానాల్లో మందుల కొరత లేకుండా నేరుగా సెంట్రల్ స్టోర్స్ నుంచి సరఫరా చేసేలా కొత్త విధానం తెస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

## మేడిపల్లిలో ఉప్పల్ కోర్టు కాంప్లెక్స్ లో లావాదేవీలు ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:** మల్కాజిగిరి జిల్లా మేడిపల్లిలో ఏర్పాటు చేసిన ఉప్పల్ కోర్టు కాంప్లెక్స్ లో నేటి నుండి కేసుల కార్యకలాపాలు మొదలైనాయి. ఉప్పల్ కోర్టు కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం వలన పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మేడిపల్లిలోని ఉప్పల్ కోర్ట్ కాంప్లెక్స్ ఏర్పాటు కావడం సంతోషం. ప్రస్తుతానికి పూర్తి వస్తువులు లేకున్నా మునుముందు పూర్తిస్థాయిలో వసతులు ఏర్పాటు చేయడానికి న్యాయవాదులుగా మేము కృషి చేస్తామని అన్నారు. ఉప్పల్, నాచారం మేడిపల్లి, ఘట్కేసర్, పోచారం పోలీస్ స్టేషన్లకు సంబంధించిన కేసులు ఈ కోర్టులో నడుస్తాయి. క్లైంట్లకు, లిటిగెన్స్ కి న్యాయవాదులకు ఇక్కడి కోర్టు కాంప్లెక్స్ గురించి తెలియాలి. న్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత పౌరులు ఉప్పల్ కాంప్లెక్స్ లో సేవలు ఉపయోగించుకోవాలని న్యాయవాదులు పేర్కొన్నారు..

## వెనిజులా అధ్యక్షుడి అపహరణ దారుణం

**హైదరాబాద్ పెన్ పవర్:** వెనిజులా అధ్యక్షుడు అపహరణ దారుణమని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కన్వీనర్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అంబటి జోజి రెడ్డి అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరు సమావేశంలో మాజీ అధ్యక్షులు ఆర్ వి ప్రసాద్ లతో కలిసి మాట్లాడారు. అగ్రరాజ్యం అమెరికా వెనిజులా దేశంలోని సహజ వనరులను దోచుకునేందుకు దురాక్రమణకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యహితంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చి అంతర్జాతీయ చట్టాలను ఉల్లంగిస్తుందని మండిపడ్డారు. ఆ దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం పాలించాలని తమ పార్టీ ఆకాంక్షిస్తుందని చెప్పారు. ఆజాద్ హిందు ఫౌజ్ ను స్థాపించి దేశ స్వాతంత్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించిన సుభాష్ చంద్రబోస్ స్థాపించిన పార్టీని గ్రామీణ స్థాయి వరకు తీసుకువెళ్తామని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లా మండల గ్రామీణ స్థాయిలలో ప్రత్యేక సభ్యత నమోదు కార్యక్రమాలను చేపడతామని చెప్పారు.

## తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 9న విద్యుత్ బిసి ఉద్యోగుల మహాసభ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈనెల 9న తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల్లో పని చేస్తున్న వేలాది మంది బీసీ ఉద్యోగుల 20వ రాష్ట్ర మహాసభ మరియు రాష్ట్ర సర్వసభ్య సమావేశం వరంగల్ నగరంలో జరగనుందని ఆర్ కృష్ణయ్య తెలిపారు. జూన్ 2, 2014 తర్వాత ఇచ్చిన పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి. మెరిట్ ప్రాతిపదికన సీనియారిటీలను ప్రకటించి ఇప్పటికే ఇచ్చిన జీవీ, ాజు, ాబఎ జుఅస్త్రఙఅవవతీ, జీూా, జష్ట్రవఎఙర్, జీబఅఙశీతీ ాంంఙర్ఖుత్ తదితర ఫీడర్ పోస్టుల పదోన్నతులు సమీక్షించి రెగ్యులర్ పదోన్నతులు కల్పించాలి విద్యుత్ సంస్థల్లో 1999 నుండి 2004 వరకు ఉద్యోగాల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచెయ్యాలి. విద్యుత్ సంస్థల్లో సుమారుగా 24 వేల మంది ఉద్యోగులను ఆర్టిజన్లుగా కొనసాగిస్తున్నారు వీరికి అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలి. విద్యుత్ సంస్థల్లో 01-06-2023 నుండి చేరుతున్న ఉద్యోగులకు ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ 15% సీలింగును ఎత్తివేసి వాస్తవ బేసిక్ & డిఏ లపై ఈపీఎఫ్ సంస్థలో జమచేయ్యాలని అన్నారు.జెన్కోలో కారుణ్య నియామకాల్లో ఇంజనీరింగ్ అర్హత కల్గిన అభ్యర్థులకు సబ్ ఇంజనీర్ ఉద్యోగం కల్పించాలి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాజ్యాంగాన్ని సవరించాలి. బీసీలకు చట్టసభలైన అసెంబ్లీల్లో మరియు లోక సభలో 50% రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించాలి. బీసీలకు ఉద్యోగ, విద్యా రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తి వేయాలి. కేంద్రంలో బీసీ కులాల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీ కులాలకు రాజ్యాంగ సవరణ ద్వారా జనాభా దామాషా పద్ధతిలో బడ్జెట్ ను కేటాయించాలి. రాష్ట్ర బీసీ కమీషనుకు కేంద్ర బీసీ కమిషనుకు ఉన్న అధికారాలను చట్టపరంగా కల్పించాలని అన్నారు.

## కొండగట్టుకు ఏపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షణీయం

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణలోని కొండగట్టు శ్రీ ఆంజ నేయస్వామి ఆలయ అభివృద్ధికి టీడీపీ అదినేత, ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు రూ.35.19 కోట్ల నిధులు మంజూరు చేయడం హర్ష ణీయమని తెలుగుదేశం పార్టీ జాతీ య ప్రచార కార్యదర్శి జె.దశరథ్ పేర్కొన్నారు. ఆదివారం నల్లకుంట లో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడు తూ.. 96 గదుల నిర్మాణం కోసం టీటీడీ నిధులు విడుదల చేయడం తో పాటు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా ఆలయాన్ని సం దర్శించి అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేయడం అభినందనీయ మని తెలిపారు. దీని వల్ల కొండ గట్టుకు వచ్చే భక్తులకు ఎంతో మే లు జరుగుతుందని తెలిపారు. కొం డగట్టు ఆలయ అభివృద్ధికి గతంలో రూ.100 కోట్లు కేటాయిస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయ న విమర్శించారు. ఇటీవల ఆపార్టీ అదినేత మాజీ సీఎం కేసీఆర్ చంద్ర బాబు నాయుడుపై ఆరోపణలు సరికావని హెచ్చరించారు. అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నయా పైసా కేటా యించకపోగా, నిధులు ఆర్జిత సేవ ల ఛార్జీలను పెంచి భక్తులపై అద నపు భారం మోపుతోందని ఆరో పించారు. భక్తులకు కనీస సౌకర్యా లు లేక ఇబ్బందులు పడుతున్నా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కొండగట్టు ఆలయానికి తగిన నిధులు కేటా యించి, అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని దశరథ్ డిమాండ్ చేశా రు.

## ఈవీఎం గోదాము ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతినెల ఈవీఎం గోదాము తనిఖీ లో భాగంగా సోమవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల గోదాములోని ఈవీఎంలను భద్రపరిచిన యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు మరియు సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.
గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత , జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టరేట్ ఏ.వో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 'ట్రౌట్' చేపల సాగు కేంద్రం



**రంగారెడ్డి, జనవరి 5, పెన్ పవర్:** హైదరాబాద్ శివారులో రెయిన్‌బో ట్రౌట్ చేపల పెంపకానికి సరికొత్త అధ్యాయం మొదలైంది. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత ఫారమ్‌ను రేపు కేంద్ర మంత్రి ప్రారంభిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికతతో వేడి వాతావరణంలోనూ శీతల నీటి చేపల పెంపకాన్ని ఇది సాధ్యం చేస్తుంది. గ్రామీణ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.మత్స్య పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి హైదరాబాద్ వేదికవుతోంది. సాధారణంగా హిమాలయాలు, శీతల పర్వత ప్రాంతాలకే పరిమితమైన 'రెయిన్‌బో ట్రౌట్' చేపలను.. ఇప్పుడు దక్షిణ భారతదేశపు ఉష్ణమండల వాతావరణంలో పెంచబోతున్నారు. దేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత రెయిన్‌బో ట్రౌట్ ఫారమ్‌ను కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రారంభించనున్నారు.రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ లిమిటెడ్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు చేపల సాగు అనేది ఆయా ప్రాంతాల వాతావరణంపై ఆధారపడి ఉండేది. కానీ ఈ ప్రాజెక్ట్ ఆ అంచనాలను తలకిందులు చేసింది. అత్యాధునిక ప్రెసిషన్ ఇంజనీరింగ్ , నీటిని నిరంతరం శుద్ధి చేసే వాటర్ రీసర్క్యులేషన్ సాంకేతికతతో హైదరాబాద్ వంటి వేడి వాతావరణంలో కూడా ఏడాది పొడవునా శీతల నీటి చేపలను పెంచవచ్చని ఈ సంస్థ నిరూపించింది. వాతావరణం కంటే సాంకేతికతే సాగుకు ప్రాధాన్యతనిస్తుందని ఈ కేంద్రం చాటిచెప్పనుందికేవలం ఉత్పత్తి కేంద్రంగానే కాకుండా పరిశోధనా సంస్థగా కూడాపనిచేయనుంది. గ్రామీణ యువతకు, విద్యార్థులకు ఆటోమేషన్, బయోసెక్యూరిటీ, ఆధునిక ఆక్వాకల్చర్ పద్ధతులపై ఇక్కడ ప్రత్యక్ష శిక్షణ ఇస్తారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా,నూతన పారిశ్రామికవేత్తలు తయారయ్యే అవకాశం ఉంది. మత్స్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ఇప్పటివరకు సుమారు రూ. 38,572 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది.ముఖ్యంగా కోల్డ్ వాటర్ ఫిషరీస్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకే పరిమితమైన ఈ సాగును ఇప్పుడు దేశవ్యాప్తంగావిస్తరిస్తున్నారు. ప్రస్తుతం ఏటా 14 లక్షల ట్రౌట్ విత్తనాల ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.మత్స్య రంగాన్ని కేవలం జీవనోపాధిగానే కాకుండా, ఒక సాంకేతిక ఆధారిత ఎగుమతి రంగంగా మార్చడమే ప్రభుత్వలక్ష్యం. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఇప్పటికే ఐటీబీపీతో ఒప్పందం చేసుకుని సరిహద్దు గ్రామాల్లో ఈ చేపల సరఫరాను ప్రోత్సహిస్తోంది. అదేవిధంగా జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ఫిషరీస్ క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నారు.హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న ఈ సరికొత్త సాగు కేంద్రం, భవిష్యత్తులో దేశీయంగా చేపల వినియోగాన్ని పెంచడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడంలో కీలక పాత్ర పోషించనుంది.

## ముందుకు సాగని ఆయిల్ పామ్...



**కరీంనగర్ జనవరి 5, పెన్ పవర్:** రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధి కోసం కేటాయించిన ఫ్యాక్టరీ జోన్లలో ఒప్పంద నిబంధనల ప్రకారం పురోగతి సాధించని కంపెనీలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. పురోగతి లేని ఆయిల్ పామ్ కంపెనీల ఫ్యాక్టరీ జోన్లను తగ్గిస్తూ, ఆయా ప్రాంతాలను తెలంగాణ ఆయిల్ ఫెడ్‌కు కేటాయిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఆయిల్ పామ్ (ఉత్పత్తి, ప్రాసెసింగ్‌ని యంత్రణ) చట్టం, 1993, నిబంధనలు– 2008 ప్రకారం, ఆయిల్ పామ్ కంపెనీలు రైతు నాట్ల నుంచి 36 నెలల్లోపు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి, ఫ్యాక్టరీ జోన్ పరిధిలో రైతులకు సేవలు అందించాల్సి ఉంటుంది.అయితే పలు కంపెనీలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, నాట్ల విస్తరణ, నర్స రీ అభివృద్ధి వంటి అంశాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు సమీక్షలు నిర్వహించినప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం తో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కరీంనగర్ జిల్లాలో కేటాయించిన 44,527 ఎకరాల కు 6,721 ఎకరా ల్లో మాత్రమే ఆయిల్‌పామ్ సాగులోనికి తెచ్చింది. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఫ్యాక్టరీ జోన్‌ను రద్దు చేసి తెలంగాణ ఆయిల్ ఫెడ్‌కు కేటాయించారు.మ్యాట్రిక్స్ పామ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో కేటాయించిన 30,552 ఎకరాలకుగాను, కేవలం 1,606 ఎకరాలు, అదేవిధంగా కేఎన్ బయోసైన్సెస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు హనుమకొండలోని 9 మండలాలు, వరంగల్ జిల్లాలలోని 2 మండలాలు కలిపి 14,000 ఎకరాలు లక్ష్యం ఇవ్వగా, కేవలం 2,136 ఎకరాలనే సాగులోనికి తెచ్చారు. ఆ జిల్లాల్లో ఫ్యాక్టరీ జోన్లను పూర్తిగా రద్దు చేస్తూ, వాటిని ఆయిల్ ఫెడ్‌కు కేటాయించారు. ప్రభుత్వం పంటల మార్పిడి అవసరాన్ని తెలియజేసేలా, వంటనూనెల దిగుమతులపై ఆధారాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్, ఆయిల్ పామ్‌కింద రాష్ట్రంలో ఈ కార్యక్రమా న్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వ్యవసాయశాఖ సెక్రటరీ తెలిపారు.

## ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంటికి బీఆర్ఎస్ నేతలు

**కరీంనగర్ జనవరి 5, పెన్ పవర్:** ఎమ్మెల్సీ నవీన్ రావు వెంట బి.ఆర్.ఎస్ పార్టీ ఎప్పుడు ఉంటుందని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి వెల్లడించారు. ఆదివారం ఫోన్ టాపింగ్ కేసు విషయంలో ఎమ్మెల్సీ నవీన్ రావును మూడు గంటల పాటు అధికారులు విచారించిన నేపథ్యంలోసోమవారం ఆయనకి పార్టీ తరఫున సంఘీభావం తెలిపేందుకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి సంఘీభావాన్ని తెలిపారు సందర్భాన్ని బట్టి దీనికి ప్రతి చర్య ఉంటుందని మధుసూదనాచారి వెల్లడించారు.

## ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**కరీంనగర్ జనవరి 5, పెన్ పవర్:** హైదరాబాద్ మధురానగర్ లోని తెలంగాణ మహిళా సహకార సంస్థ ఆవరణంలో ఏర్పాటు చేసిన జై భవాని (SHG) ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ను జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు నవీన్ యాదవ్, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బండ్రు శోభారాణి సెమవారం ప్రారంభించారు.

# కేసీఆర్ సెంట్రిక్ గా స్కెచ్

**హైదరాబాద్, జనవరి 5, పెన్ పవర్:**
దమ్ముంటే అసెంబ్లీకి రా. అన్ని అంశాలపై చర్చిద్దాం. ఓడగొడితే ప్రజల ముఖం చూడవా అంటూ..కేసీఆర్ ఇగోను టచ్ చేస్తున్నారు సీఎం రేవంత్. గులాబీ బాస్ మాత్రం రేవంత్ వ్యూహానికి చిక్కకుండా సభకు రాకుండానే తన సెంట్రిక్‌గానే చర్చ జరిగేలా స్కెచ్ వేశారట. దీంతో కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేలా రేవంత్ ఇంకా ప్రెజర్ పెంచుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కవిత కూడా కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే అనడం హాట్ టాపిక్ అవుతోంది. సభకు రాకుండానే సార్ లైమ్‌లైట్‌లో ఉండే ప్లాన్ చేస్తున్నారా? ఏం చేసైనా కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించాలనేది రేవంత్ వ్యూహమా?మొన్నటి వరకు గులాబీ దళపతి మౌనం తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా కొనసాగింది. లేటెస్ట్‌గా సార్ మీడియా ముందుకు వచ్చారు. కృష్ణా జలాలు, పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతలపై స్ట్రాంగ్ వాయిస్ వినిపించి చర్చకు తెరలేపారు. ఆ తర్వాత అసెంబ్లీ సెషన్ స్టార్టింగ్ రోజు సభకు అటెండ్ అయి ఇంకా క్యూరియాసిటీ పెంచేశారు. అసెంబ్లీలో చర్చలో పాల్గొనేందుకు కేసీఆర్ వస్తున్నారంటూ లీకులు వచ్చాయి. కానీ శుక్రవారం జరిగిన సభకు సార్ రాలేదు. సెంబ్లీకి హాజరైన బీఆర్ఎస్ శాసనసభ్యులుకూడా తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని వాకౌట్ చేశారు.అయితే కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ ఎత్తుకున్న రాగాన్ని ఎంతకు వదిలి పెట్టడం లేదు సీఎం రేవంత్. పదేపదే సవాళ్లు విసురుతున్నారు. పైగా మీరు సభకు రండి..సలహాలు..సూచనలు ఇవ్వండి అంటూ పిలుపిస్తున్నారు. అంతటితో ఆగకుండా కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన గౌరవానికి ఎలాంటి భంగం కలిగించబోమని హామీ ఇస్తున్నారు రేవంత్. గత సర్కార్ హయాంలో జరిగిన తప్పిదాలపై చర్చించేందుకు కేసీఆర్ సభకు రావాలని అంటున్నారు. అంతేకాదు కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేలా తెలంగాణ ఉద్యమకారులు ఒత్తిడి తేవాలని కూడా రేవంత్ చెప్పుకొస్తున్నారు. మంత్రి వివేక్, ప్రభుత్వ సలహాదారు కేకే లాంటి తెలంగాణ ఉద్యమకారులు కేసీఆర్ అసెంబ్లీకి వచ్చేలా ప్రెస్‌మీట్ పెట్టాలంటూ స్వయంగా రేవంతే సూచించడం ఆసక్తికరంగా మారింది.లేటెస్ట్‌గా సీఎం రేవంత్ చేసిన



వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికీ ఎన్నో సార్లు కేసీఆర్‌కు సవాల్ చేశారు రేవంత్. అయినా కేసీఆర్ మాత్రం రేవంత్ సవాల్‌ను స్వీకరించి అసెంబ్లీకి రావడం లేదు. అసలు రేవంత్ పేరెత్తి మాట్లాడేందుకు సార్ ఇష్టపడట్లేదంటున్నాయి గులాబీ శ్రేణులు. రేవంత్ మాత్రం ఏం చేసైనా కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించే స్కెచ్ వేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది.గౌరవానికి భంగం కలగకుండా చూసుకుంటానని చెప్తూనే.. దమ్ముంటే అసెంబ్లీకి రా అని సవాల్ విసరడం వెనక..పెద్ద ఎత్తుగడే ఉందన్న చర్చ జరుగుతోంది. అయితే లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కవిత కూడా సీఎం రేవంత్ లాగే..కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే అంటుండటం చర్చకు దారితీస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానం చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అంటున్నారు కవిత. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవు పలికారు.ఇలా పార్టీ ఏదైనా..లీడర్ ఎవరైనా..అందరినోట సార్ సభకు రావాల్సిందేనన్న మాట వినిపించేలా చేయాలన్నదే రేవంత్ స్కెచ్ అంటున్నారు. ఓవైపు సీఎం రేవంత్.. కేసీఆర్ సభకు రావాలంటూ సవాళ్లతో ఇగోను టచ్ చేసే స్కెచ్ వేస్తున్నారట. ఇప్పటివరకు కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించేందుకు రేవంత్ వేసిన ఎత్తులేవి సక్సెస్ కాలేదని..అందుకే రేవంత్ కొత్త డ్రామా షురూచేశారని గులాబీ లీడర్లు మండిపడుతున్నారు.కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ..తెలంగాణ ఉద్యమకారులతో ప్రెస్‌మీట్ పెట్టించి ప్రజల్లో ఓ చర్చకు తెరలేపాలనేది రేవంత్ వ్యూహమట. సరిగ్గా ఇదే టైమ్‌లో కవిత కూడా కేసీఆర్ సభకు రావాల్సిందేనంటూ మాట్లాడటం హాట్ టాపిక్ అవుతోంది. ఇలా అన్ని దిక్కుల ఒత్తిడి తెచ్చి కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించేందుకు రేవంత్ వేస్తున్న ఎత్తులు ఎప్పుడు సక్సెస్ అవుతాయో చూడాలి.

# కేటీఆర్ నియోజకవర్గం....మార్పు కోరుకుంటున్నారా..

**హైదరాబాద్, జనవరి 5, పెన్ పవర్:**
తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ పరిపాలించారు. రెండు పర్యాయాలు కూడా నాటి ముఖ్యమంత్రి కుమారుడు కేటీఆర్ కీలక శాఖలను పర్యవేక్షించారు. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉద్యమం జరిగిన నాటి నుంచి ఇప్పటివరకు సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఆయన కొనసాగుతున్నారు.సిరిసిల్లప్రాంతంలో కేటీఆర్ కు బలమైన క్యాడర్ ఉంది. ఇక్కడ చేనేత కార్మికులకు ఆయన అనేక విధాలుగా ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో లేదు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా కేటీఆర్ కొనసాగుతున్నప్పటికీ.. ఫార్ములా ఈ కార్ రేసు లో ఆయన తీవ్రస్థాయిలో అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఆయనను ఏసీబీ విచారించింది.2023 నుంచి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అనుకూల ఫలితాలను సాధించలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 ఫలితాలను సాధించింది. స్థానిక ఎన్నికల్లో చెప్పుకోదగ్గ స్థానాలను కూడా సాధించలేకపోయింది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓడిపోయింది. ఇన్ని ఓటముల సమయంలో భారత రాష్ట్ర సమితికి కార్య నిర్వాహక అధ్యక్షుడిగా కేటీఆర్ కొనసాగారు.కేటీఆర్ భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడి హోదాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పర్యాయాలు పర్యటించారు. గతంలో సిరిసిల్ల మీద కేటీఆర్ అంత సీరియస్ గా దృష్టి పెట్టేవారు కాదు. అయితే ఇప్పుడు కేటీఆర్ సిరిసిల్ల మీద ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. పలు కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. వారం వారం నియోజకవర్గానికి వెళ్తున్నారు. గతంలో కేటీఆర్ నెలకు



ఒకసారి సిరిసిల్లకు వస్తే గొప్పగానే ఉండేది. అయితే ఇప్పుడు పూర్తిగా మారిపోయింది.గడిచిన 10 సంవత్సరాల కాలంలో కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించానని చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు సిరిసిల్లలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇటీవల స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో ఆయన ఒక్కసారిగా ఆత్మ రక్షణలో పడిపోయారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి నల్లేరు మీద నడక మాదిరిగా గెలవలేదు. అధికార పక్షానికి పోటీ మాత్రమే ఇవ్వగలిగింది. అయితే ఈ ఫలితాలు కేటీఆర్ ను ఇబ్బందికి గురి చేశాయని వార్తలు వినిపిస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్ల నియోజకవర్గం లో కేటీఆర్ కు అనుకూలంగా అన్ని జరిగిపోయాయి. ఇప్పుడు పరిస్థితి మాత్రం అలా లేదు. కార్యకర్తలు ఇతర పార్టీలవైపు వెళ్ళడానికి ఆసక్తిగా ఉన్నారు. ఈ వలసలను అడ్డుకోవడానికి.. నాయకత్వంలో భరోసా నింపడానికి కేటీఆర్‌ప్రయత్నాలు చేస్తున్నారని.. అందువల్లే ప్రజలలో ఉండాలని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది.అధికారం ఉన్నప్పుడు కేటీఆర్ అభివృద్ధి పై దృష్టిపెట్టారని.. అప్పట్లో ఆయన నాయకత్వం మధ్య సమన్వయం సాధించడంలో దృష్టి పెట్టలేదని.. అందువల్లే సిరిసిల్లలో గులాబీ పార్టీ నాయకుల మధ్య విభేదాలు పెరిగాయని ప్రచారంలో ఉంది. అందువల్ల కేటీఆర్ ప్రజల్లో ఉంటున్నారు. వారి మధ్య ఉన్న గ్యాప్ ను పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు. రచ్చబండ లాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల ను కలిసే ప్రయత్నం చేస్తున్నారు.సిరిసిల్ల అనేది తెలంగాణ రాష్ట్రంలో ఒక నియోజకవర్గం మాత్రమే కాదు. కేటీఆర్ కు బలమైన రాజకీయ కోట. ఆ కోట ఎప్పటికీ బలంగానే ఉండాలి. అలా కాకుండా పగుళ్లు ఏర్పడితే ఇబ్బందికరమైన వాతావరణం నెలకొంటుంది. భవిష్యత్ కాలంలో కేటీఆర్ నాయకత్వాన్ని ఆ పరిణామం ఇబ్బందికి గురిచేస్తుంది. అందువల్ల ఈ నష్టాన్ని పూడ్చుడానికికేటీఆర్ ఏకంగా నియోజకవర్గంపై దృష్టి పెట్టారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతున్నారు .

# సీఎంవో లో షాడో లేడీ...?

**హైదరాబాద్, జనవరి 5, పెన్ పవర్:**
సరిగ్గా కొద్ది రోజుల క్రితం ఇండస్ట్రీల భూములకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం హిల్ట్ పేరుతో ఒక పాలసీ తీసుకొచ్చింది. ప్రభుత్వం దీని గురించి ఇంకా అధికారికంగా ప్రకటించక ముందే..ఆ వ్యవహారం మొత్తం గులాబీ పార్టీ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఏకంగా గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు.. కేటీఆర్ హైదరాబాద్ నగరంలో ఉన్న పారిశ్రామిక వాడల్లోకి వెళ్లారు. అధికార కాంగ్రెస్ పార్టీ మీద ఎంత విషం చిమ్మాలో.. అంత చిమ్మేశారు.. దీంతో స్వయంగా ఐటీ శాఖ మంత్రి రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఆ పాలసీ గురించి తాము మాట్లాడలేదని.. చర్చల దశలో ఉన్నాయని వ్యాఖ్యానించారు.హిల్ట్ పాలసీకి సంబంధించిన వ్యవహారం గులాబీ పార్టీకి చేరడానికిప్రధానంగా ఇద్దరు అధికారులు కారణమని ప్రభుత్వం ఆలస్యంగా గుర్తించింది. ఆ తర్వాత వారిపై వేటు వేసింది. ఈ వ్యవహారంతో సెక్రటేరియట్ లో ఏం జరుగుతోంది.. సీఎం ఓలో ఏం జరుగుతోంది అనే చర్చ మొదలైంది. ప్రభుత్వ విధానాలు రహస్యంగా ఉండాల్సిన చోట ఇలా బహిర్గతం కావడం పట్ల చాలామంది ముక్కున వేలేసుకున్నారు. ఆ ఇద్దరు అధికారుల వ్యవహార శైలి తర్వాత సీఎంఓ లో తీసుకునే నిర్ణయాలు బయటికి వెళ్ళకుండా ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.ఇప్పుడు తెలంగాణ సీఎంఓ గురించి ఓ సంచలన కథనం ప్రసారమైంది. దీనిని రాజ్ న్యూస్ అనే ఛానల్ ప్రసారం చేసింది. తెలంగాణ సీఎం ఓలో మాధవి అనే ఒక మేడం ఉన్నారట. ఆమె ఏం చెబితే సీఎం ఓలో అది జరుగుతుందట. అంతేకాదు తిరుపతిలో ఆమెకు విఐపి ప్రోటోకాల్ కూడా ఇప్పించారట. తెలంగాణ సీఎంఓ మొత్తాన్ని ఆమె శాసిస్తున్నారట. అనుకూలమైన అధికారులకు పోస్టింగులు కూడా ఆమె ఇప్పిస్తున్నారట. దీనికోసం భారీగానే వసూలు చేస్తున్నారట. పైగా ఆమెకు ప్రభుత్వంలో కీలకమైన నాయకుడి అండదండలు ఉన్నాయట.. అందువల్లే ఆమె ఏం చేసినా సరే సీఎం ఓలో చెల్లుబాటు అవుతోందట. వాస్తవానికి ఇలాంటి విషయాలను గులాబీ పార్టీ అనుకూల మీడియా లేదా ఆ పార్టీ మౌత్ పీస్ టెలికాస్ట్ చేయాలి. కానీ ఇంత నిగూఢమైన సమాచారాన్ని గులాబీ పార్టీ అనుకూల మీడియా సంపాదించలేకపోయింది. దాని కంటే ముందుగానే రాజ్ న్యూస్ లో ఈ వార్త ప్రసారమైంది. ఇది నిజమా? అని గ్రూక్ ను అడిగితే నిరాధారం అని చెప్పింది. అయితే ఇదే రాజు న్యూస్ పేరుతో తెలంగాణ భవన్లో గులాబీ పార్టీ అనుకూల ఛానల్ ప్రసారాలు చేసేది. ఆ తర్వాత కొంతకాలానికి టీ న్యూస్ ఏర్పాటయింది. ఇప్పుడు ఇదే గులాబీ పార్టీకి రాజ్ న్యూస్ ప్రసారం చేసే కథనాలు సోషల్ మీడియాలో పోస్టింగులు అయ్యాయి. ఈ ప్రకారం చూసుకుంటే టీ న్యూస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే విధంగా ప్రయత్నించడం లేదని అర్థమవుతోంది.
మేడమ్ సార్ మేడమ్ అంతే!
తెలంగాణ సీఎంవోలో మేడమ్ మాధవి గారి హవా
సీఎంవోలో ఆమె చెప్పిన పని జరగపోతే అంతే సంగతులు
తిరుపతిలో ఆమెకు వీఐపీ ప్రోటోకాల్ ఇప్పించింది ఎవరు?
తెలంగాణ సీఎంవో ను శాసిస్తున్న ఆ లేడీ షాడో సీఎం ఎవరు?

# ఇందిరా గాంధీ హంతకుల ఉరి తీత పూర్వాపరాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** అమృత సర్ లోని స్వర్ణ దేవాలయం కేంద్రంగా బింద్రెన్ వాలా తదితరులు ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న నేపధ్యంలో, స్వర్ణ దేవాలయాన్ని ఉగ్రవాదుల నుంచి విడిపించే చర్యగా ఆపరేషన్ బ్లూ స్టార్ కు దివంగత ప్రధాని ఇందిరా గాంధీ ఆదేశమిచ్చారు. భింద్రన్ వాలే, అమ్రిక్ సింగ్, షూబేగ్ సింగ్ వంటి ప్రముఖులు సహా, ఆ ఆపరేషన్ లో చాలామంది మరణించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం సైన్యం పక్షన 79మంది, ఉగ్రవాదుల వైపున 492 మంది మరణించారు. ఐతే ఇతరుల కథనాల ప్రకారం సైనికులు 500 కన్నా ఎక్కువ సంఖ్యలోనూ, ఇతరులు 3వేల మంది, వీరిలో అధిక సంఖ్యాకులు సైనికచర్యలో చిక్కుకు పోయిన సాధారణ భక్తులు, చనిపోయారు. ఈ చర్యకు ప్రతీకారంగా ప్రధాని నివాసంలోనే ఆమె అంగరక్షకులే ఇందిర దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ దారుణ సంఘటన జరిగిన రోజు ఏమి జరిగిందో తెలుసుకుందాం. 1984 అక్టోబర్ 30 మధ్యాహ్నం ఇందిరా గాంధీ చేసిన చివరి ప్రసంగాన్ని ఎప్పటి లాగే ఆమె సమాచార సలహాదారు హెచ్‌వై శారదాప్రసాద్ తయారు చేశారు. ఆరోజు ఆమె ముందుంగా తయారు చేసుకున్న ప్రసంగ పాఠం కాకుండా సొంతంగా మాట్లాడారు. ఆమె మాట్లాడే తీరులోనూ మార్పు కనిపించింది. ఇదిర ప్రసంగం ఇలా సాగింది: cనేనీ రోజు ఇక్కడున్నాను. రేపు బహుశా ఇక్కడ ఉండక పోవచ్చు. నేను ఉంటానా, ఉండనా అన్న దానిపై నాకేమీ బాధ లేదు. నేను సుదీర్ఘ కాలమే జీవించాను. నేను ప్రజాసేవలో నా జీవితాన్ని గడిపినందుకు గర్వపడుతున్నా. నేను నా చివరి శ్వాస వరకూ సేవ చేస్తూనే ఉంటాను. నేను చనిపోతే నా ఒక్కో రక్తం బొట్టూ దేశాన్ని పటిష్టం చేయడానికి తోడ్పడు తుంది.c ఆ రాత్రి ఢిల్లీకి చేరుకునే సరికి ఇందిర బాగా అలసి పోయారు. ఆ రోజు రాత్రి ఆమె చాలా తక్కువ సేపు నిద్రపోయారు. ముందు గదిలో పడుకున్న సోనియా ఉదయం 4 గంటల సమయంలో ఆస్థమా మందు వేసుకోవడం కోసం బాత్రూంకు వెళ్లినప్పుడు ఇందిర మెలకువతోనే ఉన్నారు. ఆమె కూడా తన వెనుకే బాత్రూం వరకూ వచ్చారనీ, మందు వెదకడంలో తనకు సహాయం చేశారనీ సోనియా గాంధీ తన పుస్తకం ꞉రాజీవ్꞉లో రాశారు. మళ్లీ ఇబ్బంది కలిగితే తనను పిలవమనీ, తాను మెలకువ తోనే ఉంటానని ఇందిర తనకు చెప్పారని సోనియా రాశారు. తక్కువ అల్పాహారం తీసుకుని, ఉదయం ఏడున్నరకల్లా ఇందిర తయారయ్యారు. ఆ రోజు ఆమె నల్లటి అంచున్న కాషాయ రంగు చీర కట్టుకున్నారు. మొదటి అపాయింట్‌మెంట్ పీటర్ ఉస్తీనోవ్‌తో. ఆయన ఇందిరా గాంధీపై ఒక డాక్యుమెంటరీ తీస్తున్నారు. ఒక రోజు ముందు జరిగిన ఒడిశా పర్యటనలో కూడా ఉస్తీనోవ్ ఆమెను చిత్రీకరించారు. మధ్యాహ్నం ఆమె బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి జేమ్స్ కాలెఘన్‌నూ, మిజోరం నాయకుడొకరినీ కలవాల్సి ఉంది. ఆ రాత్రి ఆమె బ్రిటన్ రాకుమారి యాన్‌కు విందు ఇవ్వాల్సి ఉంది. అల్పాహారం తర్వాత మేకప్ మ్యాన్ ఆమె ముఖంపై పౌడర్, బ్లషర్ అద్దుతుండగా డాక్టర్ కేపీ మాథుర్ అక్కడికి చేరుకున్నారు. ఆమెను చూడడానికి ఆయన రోజూ వచ్చే సమయం అదే. ఆమె డాక్టర్ మాథుర్‌ను లోపలికి పిలిచి అక్కడే మాట్లా డారు. తొమ్మిది గంటల 10 నిమిషాలకు ఆమె బయటికి వచ్చినప్పుడు ఎండ తీవ్రంగా ఉంది. ఆమెపై ఎండ పడకుండా ఉండేందుకు ఓ సైనికుడు నారా యణ్ సింగ్ నల్లరంగులో ఉన్న గొడుగును పట్టుకొని ఆమె పక్కన నడుస్తున్నారు. ఆమెకు కాస్త వెనకాల ఆర్కే ధావన్, ఇందిరా గాంధీ వ్యక్తిగత సహాయకులు నాథు రామ్ ఇంకొంచం వెనుక ఉన్నారు. అందరి కన్నా వెనుక ఆమె ప్రైవేట్ సెక్యూరిటీ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ రామేశ్వర్ దయాళ్ ఉన్నారు. ఇందిర అక్బర్ రోడ్ వైపు నుంచి వైట్ గేట్ వైపు వెళుతున్నప్పుడు ఆమె ధావన్‌తో మాట్లాడు తున్నారు. ఆరోజున కార్యక్రమాల గురించి ధావన్ ఆమెకు వివరిస్తున్నారు. ఇంతలో అక్కడ డ్యూటీలో ఉన్న ఓ సెక్యూరిటీ గార్డు బియాంత్ సింగ్ రివాల్వర్ తీసి ఇందిరా గాంధీపై కాల్పులు జరిపాడు. బుల్లెట్ ఆమె కడుపులో దిగింది. పాయింట్ బ్లాంక్ రేంజిలో మరో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. దీంతో ఆమె భుజం, గుండె, వీపుపై తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి నుంచి ఐదడుగుల దూరంలో సత్వంత్ సింగ్ తన థమ్సన్ ఆటో కార్బైన్ గన్ పట్టుకొని అక్కడే నిలబడి, ఇందిరా గాంధీ కింద పడుతు న్నప్పుడు దిగ్భ్రాంతి చెంది కదల లేక పోయాడు. బియాంత్ సింగ్ అతనిని కాల్పులు జరపమని గట్టిగా అరిచాడు. సత్వంత్ సింగ్ వెంటనే తన థమ్సన్ ఆటో కార్బైన్ లో ఉన్న మొత్తం 25 బుల్లెట్లను ఆమె శరీరంలోకి దించాడు. అప్పుడు అందరికన్నా వెనకాల నడుస్తూ వచ్చిన రామేశ్వర్ దయాళ్ ముందుకు పరిగెత్తే క్రమంలో ఆయన ఇందిరా గాంధీ దగ్గరకు చేరుకోక ముందే తొడ, కాళ్లపై సత్వంత్ జరిపిన కాల్పుల తో కిందపడి పోయాడు.అప్పుడే బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్ తమ ఆయుధాలను కింద పడేసి cమేమేం చేయాలను కున్నామో చేసేశాం. ఇప్పుడు మీరు ఏం చేయాలను కుంటున్నారో చేసుకోండి.c అన్నారు. దగ్గరలో ఉన్న ఓ రూమ్ నుంచి ఐటీబీపీ దళాలు పరిగెత్తుకొచ్చి సత్వంత్ సింగ్‌ను అదుపులోకి తీసు కున్నాయి. ఎప్పుడూ అక్కడ ఓ అంబులెన్స్ ఉండేది. కానీ, ఆ రోజు డ్రైవర్ ఎందుకో రాలేదు. అప్పుడే ఇందిరా గాంధీ రాజకీయ సలహాదారు మఖన్ లాల్ ఫోతేదార్ కారు తీయండని అరిచాడు.ఇందిరమ్మను ఆర్కే ధావన్, భద్రతా అధికారి దినేష్ ఇద్దరూ అక్కడి నుంచి లేపి తెల్లటి అంబాసిడర్ కారు వెనుక సీటులో పడుకో బెట్టారు. ముందు సీట్లో ధావన్, ఫోతేదార్, డ్రైవర్ ముగ్గురూ కూర్చున్నారు. సోనియా గాంధీ అరుస్తూ పరిగెత్తుకుని వచ్చారు. రక్తసిక్తమైన ఇందిర తలను సోనియా గాంధీ తన ఒడిలో పెట్టుకున్నారు. కారును వేగంగా ఎయిమ్స్ వైపు కు తీసుళ్లారు. సోనియా గాంధీ గౌన్ ఇందిరా గాంధీ రక్తంతో తడిసి పోయింది. కారు తొమ్మిది గంటల 32 నిమిషాలకు ఎయిమ్స్‌కు చేరింది. ఎమర్జెన్సీ వార్డు గేటు తెరిచి ఇందిరా గాంధీని కారు నుంచి కిందకి దింపేందుకే మూడు నిమిషాల సమయం పట్టింది. అప్పుడు అక్కడ ఒక్క స్ట్రెచర్ కూడా అందుబాటులో లేదు. ఎలాగోలా ఒక స్ట్రెచర్‌ను ఏర్పాటు చేశారు. ఇందిరా గాంధీని కారు నుంచి బయటకు తీసుకు వస్తున్నపుడు అక్కడున్న డాక్టర్లు కంగారు పడుతూ, వెంటనే ఎయిమ్స్ సీనియర్ కార్డియాల జిస్టుకు ఫోన్ చేసి సమాచారం అందించారు. కొద్ది నిమిషాల్లోనే డాక్టర్ గులేరియా, డాక్టర్ ఎంఎం కపూర్, డాక్టర్ ఎస్ బలరాం అక్కడ ప్రత్యక్షమయ్యారు. ఎలక్ట్రో కార్డియోగ్రామ్‌లో ఇందిరా గాంధీ గుండె ఎక్కడో పని చేస్తున్నట్లుగా చూపిస్తోంది కానీ పల్స్ రేట్ మాత్రం చూపించడం లేదు. ఒక డాక్టరు ఆమె ఊపిరి తిత్తులకు ఆక్సిజన్ చేరాలని, ఆమె మెదడు పని చేయాలని ఆమె నోటి ద్వారా శ్వాస నాళంలోకి ఒక ట్యూబు వేశాడు. ఇందిరా గాంధీ శరీరంలోకి 80 బాటిళ్ల రక్తాన్ని ఎక్కించారు. cఆమెను చూసిన వెంటనే ఆమె ఇక లేరని అనుకున్నాను. దాన్ని నిర్ధారించేందుకు ఈసీజీ స్కానింగ్ చేశాం. అప్పుడే అక్కడున్న ఆరోగ్య శాఖ మంత్రి శంకరానంద్‌ను ఇప్పుడేం చేద్దాం అని అడిగా. ఆమె మరణించారని ప్రకటించాలా? అని అడిగితే ఆయన వద్దన్నారు. ఆ తర్వాత ఆమెను ఆపరేషన్ థియేటర్‌లో తీసుళ్లాంc అని డాక్టర్ గులేరియా పేర్కొన్నారు. డాక్టర్లు ఆమె శరీరాన్ని హార్ట్ అండ్ లంగ్ మెషీన్‌పై పెట్టారు. ఈ మెషీన్ వల్లే ఆమె రక్త ఉష్ణోగ్రత 37 డిగ్రీల నుండి 31 డిగ్రీలకు పడిపోయింది.ఆమె చనిపోయారని తెలిసినా ఎయిమ్స్ ఎనిమిదో అంతస్తుపై ఉన్న ఆపరేషన్ థియేటర్‌లో ఆమెను తీసుళ్లారు. కాల్పులతో ఆమె కాలేయంలో కుడి భాగం ఛిద్రమైందని నిర్ధారించారు. ఆమె పెద్ద ప్రేగులో దాదాపు 12 రంధ్రాల య్యాయి. చిన్న ప్రేగు కూడా దాదాపు దెబ్బతింది. ఓ ఊపిరితిత్తి లోకి బుల్లెట్ దూసుళ్లింది. బుల్లెట్ల తో ఆమె వెన్నెముక కూడా దెబ్బ తింది. కేవలం ఆమె గుండె మాత్రమే సురక్షతంగా ఉంది.

ఇందిర మరణించారని కాల్పులు జరిపిన నాలుగు గంటల తర్వాత ప్రకటించారు. దాదాపు రెండు గంటల 23 నిమిషాలకు ఇందిరా గాంధీ ఇక లేరని ప్రకటించారు.ఇందిరా గాంధీపై ఇలాంటి దాడి జరగొచ్చనే విషయంపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ముందే ఆందోళన వ్యక్తం చేశాయని ఇందిరా గాంధీ జీవిత చరిత్ర రాసిన ఇందర్ మల్హోత్రా పేర్కొన్నారు. సిక్కు భద్రతా సిబ్బందిని మొత్తం ఆమె ఇంటి నుంచి తీసేయాలని ఇంటిలిజెన్స్ ఏజెన్సీలు సిఫారసు కూడా చేశాయి. కానీ దీనికి సంబంధించిన ఫైలు ఇందిరా గాంధీ వద్దకు వెళ్ళిన పుడు ఆమె ఆగ్రహించి cఆరింట్ వి సెక్యులర్ ? (మేము లౌకిక నాయ కులం కామా?) అని ప్రశ్నించారు. ఆ తర్వాత ఒకేసారి ఇద్దరు సిక్కు భద్రతా సిబ్బందిని ఆమె వద్ద డ్యూటీలో ఉంచ కూడదని నిర్ణయించారు. సందర్భం కలిసొచ్చి బియాంత్, సత్వంత్ ఇద్దరూ ఒకేచోట ఉండి ఆపరేషన్ బ్లూ స్టార్ కి ఇందిరా గాంధీపై ప్రతీకారం తీర్చుకున్నారు. ఇందిరా గాంధీ హత్య కేసులో నిందితులకు చివరకు ఉరిశిక్ష విధించ బడింది. ఐదేండ్ల తర్వాత ఇందిరా గాంధీని చంపారన్న నేరారోపణలపై తీహార్ జైలులో బియాంత్‌సింగ్, సత్వంత్ సింగ్, కేహార్ సింగ్ ముగ్గురికి ఉరిశిక్ష విధించబడి, 6 జనవరి 1989న శిక్ష అమలు చేయబడింది.

# కవితక్క.. ఎందీ లెక్క




**హైదరాబాద్, జనవరి 5, పెన్ పవర్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ కు పెద్ద అడ్డుగా మారారు. కల్వకుంట్ల కవిత కారు స్పీడుకు బ్రేకులు వేస్తున్నట్లే కనిపిస్తుంది. ఒకరకంగా రాజకీయంగా కాంగ్రెస్ ను అణగదొక్కి తాము పైకి రావాలని భావిస్తున్న గులాబీ పార్టీకి ముల్లులాగా కల్వకుంట్ల కవిత తయారైందని చెప్పాలి. ఆమె ఆగ్రహం హరీశ్ రావు పైన. ఆమె కోపం సంతోష్ రావు పైన. ఆమె అసంతృప్తి కేటీఆర్ పైన. కానీ ప్రతి రోజూ కల్వకుంట్ల కవిత చేసే వ్యాఖ్యలు ఆ పార్టీని రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నాయి. సొంత పార్టీలోనే కవిత వ్యాఖ్యలను సమర్ధించే వారు అనేక మంది ఉన్నారు. తాజాగా హరీశ్ రావు పై కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు మరోసారిగులాబీ పార్టీలో కలకలం రేపుతున్నాయనే చెప్పాలి.ఒకవైపు కృష్ణా నది జలాల అంశంపైన, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపైన ప్రభుత్వ విమర్శలను తిప్పి కొట్టాలని బీఆర్ఎస్ భావిస్తుంటే దానికి కల్వకుంట్ల కవిత గండి కొడుతున్నట్లే కనపడుతుంది. హరీశ్ రావును ఒక మాట అంటే అసెంబ్లీ ని బాయ్ కాట్ చేశాడన్నారు. మరి కేసీఆర్ ని ఎన్నో మాటలు అన్నప్పుడు ఎందుకు చేయలేదని కవిత ప్రశ్నించారు. గుంట నక్క హరీశ్రావు ధనదాహం తీర్చుకోవడం కోసం పాలమూరు ప్రజల నోట్లో మట్టి కొట్టాడంటూ కల్వకుంట్ల కవిత ఆరోపించార. జూరాల నుంచి నిర్మించాల్సిన పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును శ్రీశైలానికి మార్చింది హరీశ్ రావే నని‌అన్నారు. కేవలం కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు దండుకోవడానికే ఈ మార్పు చేశాడంటూ కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు.సొంత రాష్ట్రం వస్తే నీళ్లు వస్తాయని, వలసలు ఆగిపోతాయని, తమ బతుకులు బాగుపడతాయని అనుకున్న పాలమూరు ప్రజలు గుంట నక్క హరీశ్ రావు చేతుల్లో బలైపోయారంటూ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. హరీశ్ రావు ధనదాహానికి పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజలు బలైపోయారంటూ కల్వకుంట్ల కవిత అనడంతో ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు ఊతమిచ్చినట్లయింది. అయితే కల్వకుంట్ల కవిత కు కౌంటర్ ఇచ్చే వారు ఇప్పుడు బీఆర్ఎస్ లో కనిపించడం లేదు. అలాగే హరీశ్ రావు కూడా తనపై కవిత చేస్తున్న ఆరోపణలకు కూడా సమాధానం ఇవ్వలేదు. కల్వకుంట్ల కవిత ను కంట్రోల్ కేసీఆర్ పెట్టకుంటే పార్టీ మరింత డ్యామేజ్ అవుతుందని గులాబీ పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తం కల్వకుంట్ల కవిత కారు స్పీడ్ కు బ్రేకులు వేస్తున్నారన్నది సుస్పష్టంగా తెలుస్తోంది.

# ఏసీల్లేకుండా ఫ్యూచర్ సిటీ

**హైదరాబాద్, జనవరి 5, పెన్ పవర్:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశానికే ఆదర్శంగా నిర్మించాలని సంకల్పించింది. తెలంగాణ విజన్ 2047లో భాగంగా దీనిని నిర్మిస్తోంది. ఇప్పటికే పనులుప్రారంభమయ్యాయి. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఫ్యూచర్ సిటీలోనే ఎకనామిక్ సమ్మిట్ నిర్వహించారు. భారీగా పెట్టుబడులు రాబట్టారు. ఈ నేపథ్యంలో సీఎం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏసీలు లేకుండా సిటీనిర్మిచాలని భావిస్తున్నారు. ఏసీలకు ప్రత్యామ్నాయంగా డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ (డీసీఎస్) ప్రవేశపెడుతోంది.ఫ్యూచర్ సిటీని తెలంగాణ ప్రభుత్వం 30 వేల ఎకరాల్లో నిర్మించనుంది. రంగారెడ్డి జిల్లా మీరాఖాన్‌పేటలోఈమేరకు పనులు జరుగుతున్నాయి. ఇందులో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ (సీబీడీ)లో ఏఐ సిటీ (300 ఎకరాలు), హెల్త్‌సిటీ (200 ఎకరాలు), ఎడ్యుకేషన్ హబ్ (500 ఎకరాలు), లైఫ్ సైన్సెస్ పార్క్ (3వేల ఎకరాలు)ఏర్పాటు. గుజరాత్ గిఫ్ట్ సిటీ, పోచంపల్లి ఇన్ఫోసిస్, ఐటీ కారిడార్ గేట్‌వేల్లో ఇప్పటికే డీసీఎస్ విజయవంతమైంది.ఏసీల ఏర్పాటుతో వాయు కాలుష్యం పెరుగుతుంది. ఇప్పటికే ప్లాస్టిక్ రహిత నగరంగా హైదరాబాద్‌నుమాచ్చడంపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ఫ్యూచర్ సిటీలోనూ కాలుష్యం లేకుండా నిర్మించడంలో భాగంగా ఏసీలు లేకుండా చేయాలని నిర్ణయించింది. ఏసీలు వేడిని పెంచుతాయి. డీసీఎస్ ఒక సెంట్రల్‌పాయింట్‌లో నీటిని చల్లబరిచి పైపుల ద్వారా భవనాలకు సరఫరా చేస్తుంది. గదులలోని ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్లు ఈ చల్లని నీటితో ఉష్ణోగ్రత తగ్గిస్తాయి. వేడెక్కిన నీరు తిరిగి ప్లాంట్‌కు వెళ్తుంది. మళ్లీ చల్లబడి పైపలద్వారా తిరిగి వస్తుంది.డీసీఎస్‌తో 30 శాతం విద్యుత్ ఆదా అవుతుంది. పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుంది. కార్బన్ ఉద్గారాలు 2540% వరకు తగ్గుతాయి ఫ్యూచర్‌సిటీలో మాల్స్, టౌన్‌షిప్‌లకు ఇది అనువైనమోడల్. దీర్ఘకాలంలో నిర్మాణ ఖర్చు తక్కువ, ఆస్తి విలువలు పెరుగుతాయి. తెలంగాణలో మొదటిసారి డీసీఎస్ ఫ్యూచర్ సిటీలో అమలవుతోంది. దీంతో ఈ నగరం గ్లోబల్ స్మార్ట్ సిటీల స్థాయికి ఎదుగుతుంది.

## తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో ఎన్డీయేదే విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో ఈ ఏడాది జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయేదే విజయమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడులోని పుదుకోట్టై జిల్లా పల్లత్తివయల్ ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అవినీతికి మారుపేరుగా మారిందని, ఇక్కడి మంత్రులపై అవినీతి కేసులున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్నా 20 శాతం కమీషన్ డీఎంకే నేతలకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. మరోవైపు మహిళలకు భద్రత లేదని, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ ఉద్యోగులు, నర్సులు వీధుల్లోకి వచ్చి తమ డిమాండ్ల కోసం పోరాడే పరిస్థితి నెలకొందని విమర్శించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తమిళ భాషాభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేస్తోందని పేర్కొన్నారు.

## కాలుష్యంపై పోరుకు 'సముద్ర ప్రతాప్'.. ప్రారంభించిన రాజ్‌నాథ్‌సింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** 'సముద్ర ప్రతాప్ నౌకను రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జలప్రవేశం చేయించారు. గోవా షిప్‌యార్డ్‌లో ఈ కార్యక్రమం జరిగింది. దీనిని ఇప్పటికే భారత తీరగస్తీ దళానికి (ఇండియన్ కోస్ట్‌గార్డ్) అప్పగించిన సంగతి తెలిసిందే. కాలుష్య నియంత్రణకు ఉపయోగపడేలా గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ ఈ నౌకను నిర్మించింది. సముద్ర జలాల్లో కాలుష్యాన్ని.. ముఖ్యంగా చమురు వ్యర్థాలను నిర్మూలించి జలచరాలను కాపాడేందుకు దోహదపడే అధునాతన సాంకేతికత ఇందులో ఉంది."ఈ నౌక మన సంకల్పానికి నిదర్శనం. సాగరాల్లో కాలుష్య నియంత్రణపై దృష్టి సారించి దీనిని తీర్చిదిద్దారు. దీంతోపాటు తీర గస్తీ, సముద్ర భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలకంగా వ్యవహరిస్తుందని భావిస్తున్నాను. ఇందులో 60 శాతానికిపైగా స్వదేశీ పరికరాలను వినియోగించాం. దేశ స్వావలంబన దిశగా ఇదొక కీలక ముందడుగు" అని రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు.

## పీవోకేను భారత్‌లో విలీనం చేయాలి: బ్రిటన్ ఎంపీ



**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మూ కశ్మీర్‌పై బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకే సహా జమ్మూకశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో విలీనం చేయాలని భారత ప్రభుత్వానికి సూచించారు. కశ్మీర్‌ను పాక్ ఆక్రమించడాన్ని తాను గతంలోనూ వ్యతిరేకించానని.. ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటానన్నారు. ఆర్టికల్ 370 రద్దును ఇప్పుడు కాకుండా 1992లో కశ్మీరీ పండితుల వలసల కన్నా ముందే చేపట్టాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైపుర్‌లో జరిగిన హై టీ కార్యక్రమంలో బ్రిటన్ ఎంపీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అక్రమంగా ఆక్రమించడమే కాకుండా.. పీవోకే ప్రాంతంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విస్తరిస్తుండం సరైన చర్య కాదని బాబ్ బ్లాక్‌మన్ అన్నారు. జమ్మూ కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో విలీనం చేసుకోవాలని తాను అనేకసార్లు సూచించినట్లు తెలిపారు. గతేడాది పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. కొన్నేళ్లుగా జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితులు మెరుగుపడుతుండడంతో అక్కడ శాంతి నెలకొందని తాను భావించానని.. కానీ పహల్గాం దాడితో ఉగ్ర సమస్య మళ్లీ వెలుగులోకి వచ్చిందన్నారు. భారత సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని విస్తరిస్తే ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురయ్యే అవకాశం ఉంటుందని.. పాక్‌ను హెచ్చరించారు.

## అస్సాంలో భూకంపం.. తీవ్రత 5.1గా నమోదు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, త్రిపురలోని వివిధ ప్రాంతాల్లో భూకంపం సంభవించింది. అస్సాంలోని మోరిగావ్‌లో భూ ప్రకంపనల తీవ్రత 5.1గా నమోదు కాగా.. త్రిపురలోని గోమతిలో 3.9గా నమోదైంది. మోరిగావ్‌కు 50కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని ప్రభావంతో మేఘాలయలో కూడా వివిధ చోట్ల స్వల్పంగా భూమి కంపించింది.

## మందు బాబులకు రైతు షాక్...

**మెదక్, జనవరి 5, పెన్ పవర్:** మెదక్ జిల్లా రైతు ఆనంద్ తన మామిడి తోటను 'మందుబాబుల' బారి నుంచి కాపాడుకోవడానికి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తోటలో మద్యం తాగితే 25 చెప్పుదెబ్బలు, రూ. 5,000 జరిమానా విధిస్తామని హెచ్చరిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ వినూత్న హెచ్చరిక సోషల్ మీడియాలో వైరల్ అయింది.సాధారణంగా తోటల్లోకి పక్షులు, జంతువులు రాకుండా రైతులు కాపలా కాస్తారు. కానీ మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన రైతు ఆనంద్ మాత్రం 'మందుబాబుల' బారి నుంచి తన మామిడి తోటను కాపాడుకోవడానికి ఒక సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన తోటను మద్యం తాగే స్థావరంగా మార్చుకున్న వారిని హెచ్చరిస్తూ ఆయన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆనంద్‌కు నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కనే మామిడి తోట ఉంది. నర్సాపూర్ పట్టణంలో మద్యం కొనుగోలు చేసే కొందరు వ్యక్తులు, దారి పక్కనే ఉన్న ఈ తోటను తమ 'బార్'గా మార్చుకున్నారు. చెట్ల నీడన కూర్చుని హాయిగా మద్యం సేవించడమే కాకుండా, వెళ్లేటప్పుడు ఖాళీ సీసాలను తోటలోనే పగలగొట్టి వెళు న్నారు. అలాగే తిన్న పదార్థాల వ్యర్థాలను డిస్పోజబుల్ ప్లేట్లు, గ్లాసులు తోట నిండా పడేసి అపరిశుభ్రం చేస్తున్నారు.మందుబాబులు పగలగొట్టిన గాజు ముక్కల వల్ల తోటలో పనిచేసే కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిందెలు చూడటానికి, నీళ్లు పెట్టడానికి వెళ్లే కూలీల కాళ్లకు ఈ సీసా పెంకులు గుచ్చుకుని పలుమార్లు రక్తగాయాలయ్యాయి. ఎన్నిసార్లు చెప్పినా, బతిమిలాడినా మందుబాబుల ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఆనంద్ విసిగిపోయారు. శాంతితో చెప్పినప్పుడు వినని వారికి 'సామ దాన భేద దండోపాయాలు' వాడాలని నిర్ణయించుకున్న ఆనంద్.. తన తోట చుట్టూ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అందులో ఆయన రాసిన మాటలు చూసి మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.'ఇక్కడ మామిడి చెట్లలో మద్యం తాగరాదు. తాగినచో వారికి 25 చెప్పుదెబ్బలు.. అలాగే రూ. 5,000 జరిమానా విధించబడును' అని ఆ బ్యానర్‌లో స్పష్టంగా హెచ్చరించారు. ఈ వినూత్న హెచ్చరికను చూసిన స్థానికులు దాన్ని ఫోటో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో అది కాస్తా వైరల్ అయ్యింది. నెటిజన్లు ఈ రైతు ధైర్యాన్ని అభినందిస్తున్నారు. అన్నదాత ఆవేదనను అర్థం చేసుకోవాలి.. తోటలు పార్టీలకు వేదికలు కావు అంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు. మరి ఈ ఘాటు హెచ్చరిక తర్వాతైనా మందుబాబులు తమ పద్ధతి మార్చుకుంటారో లేదో వేచి చూడాలి

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## ఇన్ఫోసిస్‌లో 21 వేల ఫ్రెషర్ల నియామకం

## 2026లో ఇన్ఫోసిస్‌లో 21 వేల ఫ్రెషర్ల నియామకం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ 2026లో దాదాపు 21,000 మంది ఫ్రెషర్లను నియమించుకోనుంది. ప్రత్యేక టెక్ జాబ్‌ల కోసం సంవత్సరానికి రూ.7 లక్షల నుంచి రూ.21 లక్షల వరకు ప్యాకేజీలు అందించనుంది. ఈ జీతాలను నాలుగు స్లాబ్‌లుగా విభజించారు. స్పెషలిస్ట్ ప్రోగ్రామర్ ఎల్3 (ట్రైనీ)కు వార్షికంగా రూ.21 లక్షలు, ఎల్2కు రూ.16 లక్షలు, ఎల్1కు రూ.11 లక్షలు, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజనీర్‌కు రూ.7 లక్షలు ఇస్తారు. ఈ జాబ్‌ల కోసం బిఇ, బిటెక్, ఎంఇ, ఎంటెక్, ఎంసిఎ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎఐపై దృష్టి పెట్టిన కారణంగానే ఈ జీతాల పెంపు జరిగిందని ఇన్ఫోసిస్ సిహెచ్‌ఆర్ఒ షాజీ మాథ్యూ తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 12,000 మంది ఫ్రెషర్లను నియమించామని సిఎఫ్ఒ జయేష్ సంఘ్రాజ్కా తెలిపారు. కంపెనీలో ఉద్యోగుల సంఖ్య వరుసగా ఐదో త్రైమాసికంలో పెరిగింది.

## మాట వినకుంటే మదురో కంటే ఘోరమైన గతి..

## వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలికి ట్రంప్ వార్నింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు. అగ్రరాజ్యం మాట వినకుంటే ఆమె భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఓ మీడియా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించడంతో ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగ్జ్ (అవశ్రీఎం =శీఎతీఱస్త్రబవఓ) తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆమె నియామకంపై శనివారం ట్రంప్ స్పందిస్తూ.. వెనెజువెలా (ఎవఅవఓబవశ్రీబ)లో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అమెరికా చేయాలనుకుంటున్న పనులను చేసేందుకు డెల్సీ సుముఖంగా ఉందన్నారు. అయితే, తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె అమెరికా (ఖూూ) చర్యలను విమర్శించారు. మదురోను నిర్బంధించడం సరికాదని, ఆయనను వెంటనే వదిలేయాలని డిమాండ్ చేశారు.డెల్సీ స్పందనపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "డెల్సీ మేం సహించబోం. ఆమె సరైన నిర్ణయాలు తీసుకోకపోతే మదురో కంటే ఘోరమైన గతి పడుతుంది. వెనెజువెలాపై మా నియంత్రణకు ఆమె అంగీకరించాల్సిందే. అప్పుడే ఆ దేశాన్ని మేం పునర్ నిర్మించగలం. మేం కోరుకున్నది ఆమె చేస్తే.. వెనెజువెలాలో మా బలగాలను మోహరించబోం" అని ట్రంప్ హెచ్చరించారు.మాతో కలిసి పనిచేయండి: డెల్సీవెనెజువెలాపై అమెరికా దాడుల వేళ ట్రంప్ కలిసి పని చేసేందుకు అమెరికా ప్రభుత్వానికి డెల్సీ ఆహ్వానం పంపించారు. "శాంతిస్థాపనకు మేం కట్టుబడి ఉన్నాం. వెలుపలి నుంచి ఎలాంటి ముప్పు లేకుండా అంతర్జాతీయ సహకారంతో గౌరవప్రదంగా జీవించాలని మా దేశం కోరుకుంటోంది. ప్రతి దేశంలో శాంతియుత పరిస్థితులు ఉన్నప్పుడే ప్రపంచశాంతి నెలకొంటుందని మేం విశ్వసిస్తున్నాం. అమెరికాతో పాటు అన్ని దేశాలతో మర్యాదపూర్వక, సమతుల్య సంబంధాలు నెలకొల్పడానికి మేం ప్రాధాన్యమిస్తాం. మా దేశ పురోగతి కోసం మాతో కలిసి పని చేసేందుకు అమెరికాను ఆహ్వానిస్తున్నాం" అని ఆమె తన సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు.

## వెనెజువెలాపై సైనిక ఆపరేషన్..



**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణ అమెరికా దేశం వెనెజువెలాపై అమెరికా మెరుపు దాడులు (Venezuela airstrikes) చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల సమాచారం యూఎస్ మీడియా(ఖూ వీవఎఱబ) సంస్థలకు ముందే తెలిసినట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన ఈ ఆపరేషన్ మొదలు కాకముందే.. శుక్రవారం రాత్రి న్యూయార్క్ టైమ్స్, వాషింగ్టన్ పోస్టు పత్రికలకు దీనికి సంబంధించిన సమాచారం వచ్చినట్లు వార్తా సంస్థ మాఫర్ తెలిపింది. అయితే.. ఈ విషయం బయటకు వెళ్తే అమెరికా సైన్యానికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ప్రభుత్వ అధికారులు హెచ్చరించడంతో.. ఆయా పత్రికలు కొన్ని గంటల పాటు ఈ సమాచారాన్ని ప్రచురించకుండా ఆపినట్లు తెలుస్తోంది.వెనెజువెలాపై దాడులకు సంబంధించిన వివరాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్' ద్వారా శనివారం తెల్లవారుజామున 4.30 గంటల తర్వాత ప్రకటించారు. ఈ దాడులకు ముందు కాంగ్రెస్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోలేదు. వెనెజువెలా రాజధాని కారకాస్‌లో పలు చోట్ల పేలుళ్లు జరిగాయని, తక్కువ ఎత్తులో విమానాలు చక్కర్లు కొట్టాయని, ఆ వెంటనే పౌరులు, సైనిక స్థావరాలపై అమెరికా దాడులకు పాల్పడిందని వెనెజువెలా ప్రభుత్వం ప్రకటించింది. అనంతరం ఆ దేశాధ్యక్షుడు మదురో, ఆయన సతీమణిని యూఎస్ సైన్యం బంధించినట్లు ట్రంప్ ప్రకటించారు.

## ఆ మోసాల వలలో పడొద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:** స్థానికులు, ఉద్యోగార్థులకు దుబాయ్ పోలీసులు అడ్వైజరీ జారీ చేశారు (ఐబఎఱఙ). నకిలీ వర్క్ వీసా స్కామ్‌లో పడొద్దని హెచ్చరించారు. తప్పుడు ఉద్యోగ ఆఫర్లు, చట్టవ్యతిరేక వీసా హామీలతో స్కామర్లు బురిడీ కొట్టిస్తున్నారని అడ్వైజరీలో పేర్కొన్నారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అధికారిక మార్గాలు, ప్రభుత్వ లైసెన్స్ పొందిన నియామక సంస్థల ద్వారా ఉద్యోగ ఆఫర్లను ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఈ తరహాలో ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు సూచించారు. ఉపాధి కల్పిస్తామంటూ, వీసా హామీల విషయంలో ఎలాంటి ముందస్తు చెల్లింపులు చేయొద్దని హెచ్చరించారు.

## ఢిల్లీలో వాయు కాలుష్యం : ఎమ్మెల్యేల నిరసన



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో కాలుష్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం తక్షణమే వేగవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఢిల్లీ అసెంబ్లీ ఆవరణలో మాస్కులు పెట్టుకుని ఆప్ ఎమ్మెల్యేలు నిరసన చేశారు. అసెంబ్లీ ప్రతిపక్షనేత అతిషి నాయకత్వాన ఈ నిరసన జరిగింది. వాయుకాలుష్యాన్ని తగ్గించడానికి ఢిల్లీ ప్రభుత్వం తక్షణమే విధాన చర్యలు చేపట్టాలని, క్షీణిస్తున్న గాలి నాణ్యతలకు ప్రభుత్వమే వహించాలని ఆప్ డిమాండ్ చేసింది. ఢిల్లీలో తీవ్రమైన గాలి కాలుష్యం వల్ల ప్రజారోగ్యం దెబ్బతింది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. కాలుష్యాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఈ నిరసనలో ఆప్ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలు, పారిశ్రామిక ఉద్గారాలు, పొరుగు రాష్ట్రాలు హర్యానా వంటి రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడం వంటి విషయాల్లో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆప్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి బాడిగ నరసింహారావు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆయన నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వర్‌కు నట జీవిత ఆరంభం లో స్త్రీ పాత్ర ధారణలో అభినయం నేర్పారు. మహా నటి సావిత్రికి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. బందా, స్థానం, బళ్ళారి, సిఎస్సార్, కస్తూరి, రేలంగి లాంటి మేటి నటులతో కలిసి నటించారు. కవి సామ్రాట్ విశ్వనాథ తన నాట్యానికి భావ నాట్యం అనే పేరు పెట్టబడి, హరికథ పితామహుడు ఆదిభట్ల నారాయణ దాసు ఆశు కవితాశీస్సులు, స్థానం నరసింహ రావుచే బంగారు పతకం అందుకున్నారు. కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, నండూరి వంటి కవుల గీతాలకు నాట్యాన్ని కూర్చారు. స్త్రీ పాత్ర ధారణలో సాటిలేని మేటి అనిపించు కున్నారు. ఆయనే బహుముఖ ప్రజ్ఞాశాలి బాడిగ వెంకట నరసింహారావు.ఒకటిన్నర శతాబ్దాల తెలుగు నాటక రంగ చరిత్రలో ప్రత్యేక స్థానం పొందింది గుడివాడ నాటక రంగం. పౌరాణిక, చారిత్రాత్మక, సాంఘిక నాటకాల ప్రదర్శనలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలిచింది. ఎందరో నటులు, నటీమణులు, సంగీత విద్వాంసులు, నృత్యకారులు, రచయితలు, చిత్రకారులు, జానపద కళాకారులు, నాటక సంస్థలు, డ్రామా డ్రెస్ కంపెనీలు, వివిధ వాయిద్య కారులతో సుసంపన్న మయింది. వెండితెరకు తరువు లీనిన తారలను, నేపథ్య సంగీతానికీ, గానానికి అజరా మరమైన స్వరాన్ని అలంకరించింది గుడివాడ. బివి స్వగ్రామం కొత్తవరం అయినా, గుడివాడ లో స్థిర నివాసం ఏర్పర చుకొని కళాకా రునిగా ప్రసిద్ధి కెక్కారు బి.వి.నరసింహారావుగా లబ్ద ప్రతిష్టులయిన బాడిగ వెంకట నరసింహారావు. 1913 ఆగస్టు 15న కృష్ణాజిల్లా కౌతరం గ్రామంలో జన్మించిన బి.వి. వందల సంఖ్యలో బాలగేయాలు రాశారు. కథలూ, నాటికలు, గేయ నాటికలు, బాల సాహిత్యంపై అనేక వ్యాసాలు రాశారు. బాల సాహిత్యం తయారు చేయడమే గాక, ఆడి, పాడి ప్రచారం చేశారు. బాడిగ వెంకట నరసింహా రావు (ఆగస్టు 15, 1913 – జనవరి 6, 1994) బాలబంధు బిరుదాం కితుడు, ప్రముఖ కవి, సాహితీ వేత్త, బాల సాహిత్య కారుడు, నటుడు, నాట్యా చార్యుడు, చిత్రకారుడు, బాల గేయ రచయితగా గుడివాడ పేరును దేశమంతటా చాటిన బహుముఖ ప్రజ్ఞాశాలి. రంగస్థలం మీద స్త్రీ వేషధారణ చేయటంలో అందెవేసిన చేయి. వెండి తెర వేల్పులు... అక్కినేని నాగేశ్వర్ రావుకు ఆడవేషాలు వేసే కాలంలో అభిన యంలో ఆయన శిక్షణ ఇచ్చారు. మహా నటి సావిత్రిని నృత్యంలో తీర్చి దిద్దారు. అభినయం, సంగీ తం, చిత్రలేఖనం పుట్టకతో ప్రాప్తిం చాయి. తోటి పిల్లలతో కలసి ఆపూ పులి, హరిశ్చంద్ర, ధ్రువ, మొదల యిన చిన్న నాటకాలు వేయడంతో ప్రారంభమయినది బి.వి. రంగస్థల జీవితం. కాకినాడ ఆంధ్ర సేవా సంఘంలో కస్తూరి శివరావు, రేలంగి వెంకట్రామయ్య ఆయనకు సహ ధ్యాయులుగా ఉండేవారు. గయో పాఖ్యానం లోని కృష్ణార్జునుల సంవాదాన్ని పద్యబ్రహ్మ శ్రీ వేయించారు. ఇందులో అర్జును డుగా బి.వి నటించారు. గజేంద్ర మోక్షం కథ గీతాన్ని ఆనంద భైరవి రాగాన్ని, ఆది తాళంలో నేర్చు కున్నారు. కూచిపూడి భాగవతుల యక్ష గానాలు, దేవదాసి నృత్యం, చూచిందే తడవుగా అభినయించే వారు. కిలాంబికృష్ణమాచార్యులు వద్ద అనార్కలి నాట్య శిక్షణ తీసు కున్నారు బివి. తులాభారం లో సత్యభామ, రుక్మాంగదలో మోహిని, చింతామణిలో చింతా మణి, పాత్రాభినయాన్ని క్షణ్ణంగా అభ్యసించి ప్రదర్శించారు. 1940లో మద్రాసు ఆంధ్ర సంఘం లో బి.వి సరసన సలీంగా బందా కనక లింగేశ్వర రావు నటించారు. స్థానం నరసింహారావు, బళ్ళారి రాఘవ, సిఎస్సార్ , నగరాజారావు, కస్తూరి శివరావు, రేలంగి వెంకట్రా మయ్య, మొదలయిన గొప్ప నటులతో కలసి ఎన్నో స్త్రీ పాత్రల లో నటించారు. క్షణం లో చీర సింగారించి కోవటం ఆయనకే సొంతం. సినీ నటి సావిత్రికి నృత్యంలో, అక్కినేనికి ఆడవేషాలు వేసే కాలంలో అభినయంలో శిక్షణ ఇచ్చారు. ఆంధ్ర జాలరి సంపత్ కుమార్ ఆయన ప్రశిష్యులు. అంతర్జాతీయ ఖ్యాతి పొందిన కోరాడ నరసింహా రావు బి. వి.కి ఏకలవ్య శిష్యులు. చల్లపల్లి, ముక్త్యాల, జయంతి పురం, బొబ్బిలి, వేమయమ్మ పేట, సంస్థానాలలో జానపద నాట్యం చేసారు. బందరు టౌన్ హాల్ లో మునిమాణిక్యం నరసింహారావు బి.వి. నాట్య ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఆనాటి ప్రదర్శనకు చిత్రకారుడు, రచయిత అడవి బాపిరాజు వ్యాఖ్యాత. బి.వి. నాట్యం తిలకించిన కవి సామ్రాట్ విశ్వనాథ ఆయన నాట్యానికి ఃభావనాట్యంః అని పేరు పెట్టారు. 1942లో పాలకొల్లులో బి.వి. నాట్యాన్ని తిలకించిన ఆదిభట్ల నారాయణ దాసు మనసు పుల కించి అమాంతంగా రంగస్థలం మీదికి దుమికి ఆశువుగా పద్యం చెప్పి ఆశీర్వదించారు. 1944లో బందరు నాటక కళా పరిషత్తు లో స్థానం నరసింహా రావు, బి.వి నాట్యానికి ముగ్ధులై బంగారు పతాక మిచ్చారు. బి.వి. ఏకబిగిన మూడు గంటల ప్రదర్శన ఇచ్చే వారు. దాదాపు 30 ఏళ్లపాటు నాట్య రంగానికి బి.వి. విశేషసేవ చేశారు. జానపదాలకు నాట్యాభి నయం కూర్చారు. కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, నండూరి వంటి కవుల గీతాలకు నాట్యాన్ని కూర్చారు. బాలరసాలు, పాలబడి పాటలు, ఆవు – హరి శ్చంద్ర, విరిసిన పూలు, నా కథలు, ప్రియదర్శి, బాలతరం, చిన్నారి లోకం, పూల బాలలు, ఋతువాణి వంటి 17 పుస్తకాలు రచించారు. బి.వి. తనకు వలం రాసిన లేఖలను పుస్తకంగా వెలువరించారు. 1a958 నుండి నాట్య ప్రదర్శనలు ఇవ్వటం ఆపేసి బాల రచయితగా మారి పేరు ప్రఖ్యాతులు గాంచారు.సామాన్య కుటుంబం నుండి బహు ముఖ ప్రజ్ఞాశాలిగా ఎదిగిన బివి 1968లో ఉద్యోగ విరమణ చేసి గుడివాడలో స్థిర నివాసం ఏర్పరచు కొని వివిధ రకాల సేవలు అందిస్తూ, శేష జీవితాన్ని గడిపారు. పిల్లల కోసం ఎన్నో రచనలు చేసి ఃబాల బంధుః గా సత్కరించ బడ్డారు. ఆయన రచించిన పాల బడి పాటలు'కు 1958లో జాతీయ బహుమతి పొందింది. 1975లో ప్రపంచ తెలుగు మహా సభలలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను సత్కరించింది. ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ 'బాలబంధు' బిరుదాన్ని వారికి ప్రసాదించింది. ఃభారత కళా నిధిః గా బిరుదు పొందిన బివి, తమ సన్నిహితులు, ఆప్త మిత్రులు గుడిపాటి వెంకట చలం శత జయంతి సభకు అధ్యక్షత వహిం చేందుకు విజయవాడ పుస్తక మహోత్సవానికి వెళ్లి సభలో ప్రసంగిస్తూ, గుండె పోటుకు గురై,1994 జనవరి 6న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# కూచిపూడి యక్షగానాల సృష్టికర్త చింతా వెంకటరామయ్య

**హైదరాబాద్ పెన్ పవర్:** కూచిపూడి నృత్యం గురించి తెలియని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ఇది ఒక భారతీయ నాట్యం. కూచిపూడి భారతదేశంలో ఉన్న శాస్త్రీయ నృత్య రూపం, ఇది నాట్య శాస్త్రాన్ని 100% వరకు అనుసరిస్తుంది. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన నాట్య రూపం. ఇది కృష్ణా జిల్లాకు చెందిన కూచిపూడి (మొవ్వ మండలం) గ్రామంలో పుడుదు పోసుకుంది. కూచిపూడి గ్రామం విజయవాడ నుండి 32 మైళ్ళ దూరంలో ఉంది.శాతవాహన రాజులు కూచిపూడి కళారాధకులుగా ప్రసిద్ధి గాంచారు. వైష్ణవారాధనకే అంకితమైన ఈ రూపాన్ని భాగవత మేళ నాటకం అనేవారు. చాలాకాలం వరకు, కూచిపూడి నృత్యం దేవాలయాలలో ప్రదర్శింప బడేది. సాంప్రదాయం ప్రకారం, పూర్వం బ్రాహ్మణ కులానికి చెందిన మగవారే కూచిపూడి నృత్యాన్ని చేసేవారు. అందుకే వీరిని కూచిపూడి భాగవతులు అంటారు.15 వ శతాబ్దంలో సిద్ధేంద్ర యోగి, కూచిపూడి నాట్యంలో ఆడవారు నాట్యం చేయడానికి అనుగుణంగా, కొన్ని మార్పులు చేసి, దానిని పరిపుష్టం గావించారు. బ్రాహ్మణులు కూచిపూడిలో స్థిరపడి ఈ నాట్యాన్ని అభ్యసించటంతో ఆ ఊరి పేరే ఈ నాట్యానికి సిద్ధించింది.కూచిపూడి నాట్యానికి యక్షగాన సొబగులు అద్దిన ప్రతిభాశాలి, నాట్యాచార్యులు, నాట్య గురువు, కూచిపూడి నాట్యత్రయంలో ఒకరు చింతా వెంకట్రామయ్య. పురాణాల ఆధారంగా గ్రహించిన కథకు, సంగీతం, నృత్యం, నటనల మేలు కలయిక వల్ల రూపొందించ బడి, అభివృద్ది పరచబడిన వినూత్న ప్రక్రియ కూచిపూడి యక్షగాన కళా రూపం. సదరు కళా రూప సృష్టికర్త వెంకట్రామయ్య. ఈ కూచిపూడి నాట్య కళా రూపానికి ప్రాచుర్యం కల్పించడం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ముగ్గురిలో ఆయన ఒకరు కాగా, మిగతా ఇద్దరు వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, వేదాంతి వెంకటనారాయణ శాస్త్రి.వెంకట్రామయ్య ఎనిమిది సంవత్సరాల వయస్సులో సత్యభామ, గొల్లభామ, యెరుకల సాని, నారద, హరిశ్చంద్ర తదితర స్త్రీ, పురుష పాత్రలను పోషించారు. బీ తరువాత సంవత్సరాల్లో, ఆయన కూచిపూడి నృత్య నాటకాలకు సూత్రధారుని (ప్రధాన కథకుడు) పాత్రను పోషించారు. సూత్రధారుడు అనగా నాట్యము నడిపించే వ్యక్తి. ఆయన వెంకటరామా నాట్య మండలిని కూచిపూడిలో 145 సంవత్సరాల క్రితం స్థాపించి, అభివృద్ధిగా నిర్వహించి, ఆ సంస్థ ద్వారా అనేక మంది ఉత్తమ నట శ్రేష్టులను సృష్టించి, ఈ నాటి కూచిపూడి నాట్య కళకు భవ్య యశస్సును సమ కూర్చి పెట్టిన ప్రముఖ నాట్యాచారుడు. ప్రయాణ సౌకర్యాలు అంతగా లేని కాలంలో ఎడ్ల బండ్లపై ఆంధ్రావని అంతటా తిరిగి ప్రదర్శనలు ఇవ్వడం సామాన్యమైన విషయం ఏమీ కాదు. దీన్ని బట్టి వెంకట్రామయ్య కూచిపూడి నాట్య, నాటక కళా ప్రచారానికి చేసిన కృషి స్పష్టం అవుతున్నది. గోల్కొండ నవాబులలో చివరివాడు, కళలు మరియు అక్షరాల యొక్క అన్నీ తెలిసిన వ్యక్తి అబ్దుల్ హసన్ తనీషా, గ్రామం గుండా వెళుతున్నప్పుడు వారు ప్రదర్శనను చూశారు. వారి అద్భుతమైన నటనకు ప్రభావం, అతను కుచిపుడి అనే ఈ గ్రామాన్ని వారికి బహుకరించారు.యక్షగాన పితామహుడిగా, కూచిపూడి నాట్య మహా మహోపాధ్యాయునిగా పేరు తెచ్చుకున్న చింతా వెంకట రామయ్య... తమ అగ్రజుడు చింతా రత్తయ్య, ఏలేశ్వరపు నారాయణప్ప సాన్నిధ్యంలో నాట్య శిక్షణలో ఆరితేరారు. భక్త ప్రహ్లాద, ఉషా పరిణయం, హరిశ్చంద్ర, శశిరేఖా పరిణయం వంటి నాటకాలలో స్వయం ప్రతిభ సంతరించుకుని, భారతదేశ మంతటా వాటిని సుప్రసిద్ధం చేశారు. నాట్య శాస్త్ర ప్రకాండులైన వేదాంతం చలపతి, ఆది నారాయణ, భరత కళా ప్రపూర్ణ వేదాంతం రాఘవయ్య, వెంపటి సత్యనారాయణ శర్మ (పెద్ద సత్యం), పసుమర్తి కృష్ణమూర్తి, వేదాంతం పార్వతీశం, భాగవతుల రామకోటయ్య, పసుమర్తి వేణుగోపాల శర్మ, వేమూ పూర్ణచంద్రరావు, ఆయన కుమారులూ, భరత నాట్య కళాప్రపూర్ణ చింతా కృష్ణమూర్తి ఆయన శిష్యులే కావడం విశేషం.చింతా వెంకటరామయ్య 1860 వ సంవత్సరంలో జన్మించారు. తండ్రి శివరామయ్య, తల్లి అరుంధతమ్మ. చిరు ప్రాయంలోనే పాటలో, ఆటలో, హాస్యంలో అనుభవం సంపాదించి, సత్యభామ వేషపు హావ భావాలను, దరువుల్ని, పాటను మమేకం చేస్తూ, ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే రీతిలో శ్రమించారు. వెంకట రామయ్య ప్రతిభా పాట వాలను గమనించి, ఏలేశ్వరపు నారాయణప్ప, వారి బృందంలో చేర్చు కున్నారు. 12 వ సంవత్సరం లోనే అన్నగారైన వెంకటరత్నం వద్ద నాట్య శిక్షణను ప్రారంభించి 16 సంవత్సరాలకే విశేష నాట్యశాస్త్ర అనుభవాన్ని సంపాదించారు.ఆయన భాగవత మేళాన్ని 1875 నుండి దాదాపు 1936 వరకూ నిర్వహించారు. ఈనాటికీ కొనసాగుతున్న వెంకటరామా నాట్యమండలి 1875 లో వెంకట రామయ్య ప్రారంభించి, నిర్వహించిందే. కొంతకాలం భాగవతమనే పేరుమీద, భామా కలాపాన్ని ప్రదర్శించారు. ప్రజాభిరుచుల్ని అర్థం చేసుకుని, అనుసరించి యక్షగానాలను ప్రవేశపెట్టి, భక్త ప్రహ్లాద, ఉషాపరిణయం, గయోపాఖ్యానము, రుక్మాంగద, హరిశ్చంద్ర, శశిరేఖ పరిణయం మొదలైన నాటకాలను ప్రదర్శించి ప్రజాదరణను, మన్ననలను పొందారు. వెంకటరామయ్య శిక్షణ ఇవ్వడంలో పూర్తిగా నిమగ్నం అయ్యేవారు. నిరంతరం ప్రదర్శన గురించే ఆలోచిస్తూ, ఆయనకు ఏ సమయంలో, ఏ అడుగు, ఏ భావం, ఏ రీతి, ఏ భంగిమ స్ఫురణకు వస్తే దానిని అప్పుడే అక్కడే శిష్యులకు నేర్పే వారు. ప్రయాణ సౌకర్యాలు లేని ఆనాడు ఆంధ్రదేశమం నాలుగు చెరగులా ఎడ్ల బండ్లలో ప్రయాణం చేసి ప్రదర్శనలిచ్చి, ఉన్నతాధికారుల వద్దా, సంస్థానాధీశ్వరుల వద్దా పారితోషికాలు పొందారు. వేదాంతం రాఘవయ్య పాత్ర నిర్వహణలో సర్వసమర్థునిగా తయారు చేసి 1934 లో మద్రాసులో గూడవల్లి రామబ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఆంధ్ర నాటక కళా పరిషత్తులో, తాను సూత్రధారునిగా ప్రదర్శన ఇప్పించి, ఃసెహభాష్ః అనిపించి, వేదాంతం రాఘవయ్య ఉన్నత స్థానానికి చేరుకునే క్రమానికి పునాదులు వేశారు. వెంకట్రామయ్య శిష్యులలో పసుమర్తి వేణుగోపాలకృష్ణ శర్మ చివరి వారు. వేదాంతం రాఘవయ్య, వెంపటి పెదసత్యం, పసుమర్తి కృష్ణమూర్తి ఆయన వద్ద శిక్షణ పొందిన వారే. ఇంతటి ప్రతిభావంతుడైన వెంకట్రామయ్య 90 సంవత్సరాలు ధ్రువతారగా వెలుగొంది 1949 జనవరి 6 న కీర్తిశేషులైనారు.

# కేరళకు సెల్యూట్‌ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం కొనసాగాలి


**హైదరాబాద్ పెన్ పవర్:** మోదీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రత్యామ్నాయాన్ని లేవనెత్తుతున్న కేరళకు కార్మిక వర్గం సంఘీభావం తెలిపింది. సవాళ్లను ఎదుర్కొంటూ కార్మిక వర్గ ప్రత్యామ్నాయ విధానాన్ని ప్రత్యక్షంగా సమర్థిస్తున్న ఎల్‌డీఎఫ్ ప్రభుత్వానికి సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభ సెల్యూట్ చేసింది. దీనికి సంబంధించిన తీర్మానాన్ని సీఐటీయూ ఉపాధ్యక్షులు అనాది కుమార్ సాహు ప్రతిపాదించగా, మాణిక్ దేవ్ బలపర్చారు. అనంతరం ఈ తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం చూపిన ప్రతిఘటనను, తిరువనం తపురంలో కార్మిక సమ్మేళనం నిర్వహించడానికి తీసుకున్న చొరవను ఈ మహాసభ ప్రశంసించింది. కేరళ కార్మిక అనుకూల ప్రత్యామ్నాయ విధానాలు, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అనుకరించగల విప్లవాత్మక నమూనా అని పేర్కొంది.ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ ప్రజా అనుకూల విధానాలను రక్షించడానికి దేశంలోని కార్మికులు ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చింది. 'కేంద్రం నిధుల నిరాకరణ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభ సమయంలోనూ కార్మికుల సంక్షేమ బోర్డుల్లో పెన్షన్లు, పరిహారాన్ని పెంచే నిర్ణయాలు తీసుకుంది. దేశంలోనే అత్యధిక కనీస వేతనం పొందుతున్న రాష్ట్రం కేరళ. అక్కడ అనేక వ్యవసాయ పంటలకు అత్యధిక కనీస మద్దతు ధరను అందిస్తున్నది. ప్రజారోగ్యం, విద్యా రంగాల్లో కేరళ సాధించిన విజయాలు అసమానమైనవి. అందరికీ గృహ నిర్మాణం కల్పించడానికి ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం కృషి చేస్తోంది. తీవ్ర పేదరికాన్ని నిర్మూలించిన మొదటి రాష్ట్రంగా అవతరించిన కేరళ, శ్రామిక ప్రజల పట్ల తన అచంచల నిబద్ధతను మరోసారి ప్రదర్శించింది' అని పేర్కొంది. 'కేంద్ర ప్రభుత్వ వివిధ షరతులు, ఆంక్షలు విధించడంతో కేరళపై విధించిన ఆర్థిక దిగ్బంధనంపై మహాసభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. విపత్తు సహాయ నిధులను కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమానవీయంగా తిరస్కరించడం దారుణం' అని పేర్కొంది.'రాష్ట్ర లౌకిక సంప్రదాయాన్ని, మత ఐక్యతను నాశనం చేయడానికి కార్పొరేట్–మత కూటమి చేస్తున్న ప్రయత్నాలపై మహాసభ ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వ దురాగతాలకు వ్యతిరేకంగా కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని రక్షించడానికి తమ సాహసోపేత పోరాటాన్ని కొనసాగిస్తున్న కేరళ కార్మిక–రైతు ఉద్యమాలను ఈ మహాసభ అభినందించింది. కేరళలో ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల్లో వ్యాప్తి చేయాలని, అటువంటి హక్కులను సాధించడానికి పోరాటాన్ని తీవ్రతరం చేయాలని అన్ని యూనిట్లకు పిలుపునిచ్చింది. వివక్షను తొలగించడంతో రాజ్యాంగంలో వాగ్దానం చేసిన సమాఖ్య విధానాన్ని నిలబెట్టడంతో రాష్ట్ర హక్కులను నిర్ధారించాలని మహాసభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చేలా చూసుకోవాలని కేరళ కార్మికులకు మహాసభ పిలుపునిచ్చింది. ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ ప్రజానుకూల ప్రత్యామ్నాయ విధానాలను రక్షించడానికి దేశ వ్యాప్తంగా కార్మికులు ఐక్యంగా నిలబడాలని మహాసభ కోరింది.కార్మిక, రైతులు, ప్రజాస్వామ్య హక్కులపై దాడికి ఖండన

దేశంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు, రైతులు, ప్రజాస్వామ్య హక్కులపైన తీవ్ర దాడి జరుగుతుందని మహాసభ విమర్శించింది. దాడులను కార్మిక వర్గం తిప్పికొట్టాలని పిలుపునిచ్చింది. కార్మిక, రైతు, ప్రజాస్వామ్య హక్కులపై దాడిని మహాసభ ఖండించింది. ఈ తీర్మానాన్ని ఎంపీ ఎలమారం కరీం ప్రతిపాదించగా ఉషారాణి మద్దతు తెలిపింది. '2025 సంవత్సరం చివరి వారాల్లో, దేశవ్యాప్తంగా జరిగిన వరుస హింసాత్మక ఘటనలు ఆందోళనకర ధోరణిని బయటపెట్టాయి.

ఈ దాడులు, తమపై దాడి చేసినవారిచే బంగ్లాదేశీయులు, చైనీయులు అని ముద్ర వేయబడిన వలసదారులపై మూక హింస రూపంలో జరిగాయి.

ఈ కేసుల్లో బాధితులైన ముగ్గురూ దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భారతీయ పౌరులే. భాష, ప్రాంతం, రూపం, ఊహించిన జాతీయత ఆధారంగా ఏర్పడిన అనుమాన విధ్వ ప్రాంతాల్లో మూక హింసకు దారితీసింది. ఇది అత్యంత ఆందోళనకరం, ఇటువంటి ఘటనలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. హింస ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేయాలి. అస్సాం, పశ్చిమ బెంగాల్‌లలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాటు పేరుతో బీజేపీ రెచ్చగొట్టే ప్రచారం చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న మూకలు నిస్సహాయ ప్రజలపై దాడి యాదృచ్ఛికం కాదు. ఇవి కొన్ని మితవాద సంస్థల సైద్ధాంతిక దాడిలో భాగమే' అని మహాసభ పేర్కొంది.

## లాలూ ప్రసాద్ యాదవ్ పిటిషన్‌పై సీబీఐకి నోటీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** కుంభకోణంలో ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ పిటిషన్‌పై స్పందన తెలియజేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు సోమవారం సిబిఐని ఆదేశించింది. అయితే ఈ దశలో విచారణను నిలిపివేయలేమని జస్టిస్ సూర్యకాంత శర్మ వ్యాఖ్యానించారు. కేసులో సిబిఐ వివరణను పరిశీలించకుండా ఆదేశాలు తీసుకోలేమని పేర్కొన్నారు. సిబిఐకి నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను జనవరి 14కి వాయిదా వేసింది. గతేడాది అక్టోబర్ 13న ట్రయల్ కోర్టు లాలూ ప్రసాద్ యాదవ్ ఆయన భార్య రబ్రీదేవి, కుమారుడు తేజస్వీ యాదవ్ సహా మరో 11మందిపై ఐపిసి కింద మోసం, నేరపూరిత కుట్ర మరియు అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద అభియోగాలను మోపింది. ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ లాలూ ప్రసాద్ యాదవ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# భారీగా తగ్గిన వెండి

**హైదరాబాద్ పెన్ పవర్:** భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుతున్నాయనే సంకేతాల నేపథ్యంలో వెండి ధరలు ఒక్కసారిగా భారీగా పడిపోయాయి. సోమవారం ఎంసిఎక్స్ మార్కెట్లో కిలో వెండి ధర ఒక్క రోజే రూ. 21 వేలు తగ్గింది. మధ్యాహ్నం తర్వాత ఒక్క గంటలోనే కిలో వెండి ధర భారీగా తగ్గి రూ. 2,33,120 కు చేరింది. ముఖ్యంగా ఉక్రయిన్–, రష్యా యుద్ధానికి సంబంధించి సానుకూల పరిణామాలు కనిపించడంతో పెట్టుబడిదారుల్లో లాభాల స్వీకరణ కనిపించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ఉండటంతో సురక్షత పెట్టుబడిగా భావించే వెండిపై అమ్మకాల ఒత్తిడి పెరిగింది. ఇటీవల వెండి కిలోకు రూ. 2,54,174 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరింది. దీని తర్వాత చోటుచేసుకున్న భారీ పతనం ఇదే కావడం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్లలో కూడా వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కనిపించాయి. సోమవారం ప్రారంభంలో వెండి ధర ఔన్సుకు తొలిసారిగా 80 డాలర్లని దాటింది. అయితే లాభాల స్వీకరణ కారణంగా ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి తగ్గింది. అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా వెండిపై పెట్టుబడిదారుల ఆసక్తి ఇంకా కొనసాగుతోంది. ఇదే సమయంలో బంగారం ధరలు కూడా ఎంసిఎక్స్‌లో ఫిబ్రవరి 2026 డెలివరీ ధర 10 గ్రాములకు రూ. 1,40,230కు చేరింది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సుకు

# భారత్ నుంచి 50 బిలియన్ డాలర్ల ఐఫోన్ల ఎగుమతితో రికార్డు!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశం ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో కొత్త చరిత్ర సృష్టించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం ద్వారా యాపిల్ ఐఫోన్ల ఎగుమతులు భారీ మైలురాయిని చేరుకున్నాయి. గత ఐదేళ్లలో భారత్ నుంచి ఏకంగా 50 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 4.15 లక్షల కోట్లు) విలువైన ఐఫోన్లు విదేశాలకు ఎగుమతి అయ్యాయి. 2026 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లోనే (ఏప్రిల్–డిసెంబర్ 2025) దాదాపు 16 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను యాపిల్ ఎగుమతి చేసింది.భారత్ నుంచి ఎగుమతి అవుతున్న మొత్తం స్మార్ట్‌ఫోన్లలో 75 శాతం వాటా ఐఫోన్లదే కావడం విశేషం. ఈ విజయంతో మొబైల్ తయారీలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానానికి చేరింది. ప్రస్తుతం దేశంలో టాటా గ్రూప్‌కు చెందిన మూడు ప్లాంట్లు, ఫాక్స్‌కాన్‌కు చెందిన రెండు ప్లాంట్లలో ఐఫోన్ల తయారీ జరుగుతోంది.ఎగుమతులే కాకుండా దేశీయ మార్కెట్లోనూ యాపిల్ సత్తా చాటుతోంది. 2025లో ఇప్పటివరకు 65 లక్షల ఐఫోన్ 16 యూనిట్లు అమ్ముడై, దేశంలో అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్‌గా రికార్డు సృష్టించింది.

# ఇవి బ్యాటరీలకు ఆధార్ తరహా నెంబర్లు




**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ శనివారం ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల సంబంధిత కీలక ముసాయిదా మార్గదర్శకాలు వెలువరించింది. ఇవి కార్లు ఇతర వాహనాలకు అత్యవసరంగా వాడే బ్యాటరీలకు ఇకపై ఆధార్ తరహా నిర్దిష్ట క్రమ సంఖ్యలను పొందుపర్చేందుకు ప్రతిపాదించారు. సమర్థవంతమైన రీ ఛార్జింగ్‌కు, వీటి ఉనికి తెలుసుకునేందుకు (ట్రెసిబిలిటి) ఈ నెంబర్ల ప్రక్రియ ఉపయోగపడుతుందని మార్గదర్శకాలలో మంత్రిత్వ శాఖ తెలిపింది. ముసాయిదా అమలులోకి వస్తే బ్యాటరీల ఉత్పత్తిదార్లు లేదా దిగుమతిదార్లు తప్పనిసరిగా వీటికి 21 అంకెల బ్యాటరీ ప్యాక్ ఆధార్ నెంబరు అంటే బిపిఎఎన్‌ను తప్పనిసరిగా పొందుపర్చుకోవల్సి ఉంటుంది. లేకపోతే ఇటువంటి బ్యాటరీలు ఉనికిలోనికి రావడానికి వీలుండదు. బిపిఎఎన్ అధికారిక పోర్టల్‌లో సంబంధిత బ్యాటరీ ప్యాక్ డైనమిక్ డేటాను జతచేయాల్సి ఉంటుంది. ఈ మేరకు బ్యాటరీల ఉత్పత్తిదార్లకు ఈ నిబంధన తప్పనిసరి చేస్తారు. మార్కెట్‌లోకి పంపే ప్రతి బ్యాటరీకి ఈ నెంబరు నిర్థిష్టంగా ఉండటంతో వాటిని గుర్తించేందుకు వీలేర్పడుతుంది. రీసైక్లింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందని అధికార వర్గాలు తమ ప్రకటనలో తెలిపాయి.

# ఒక ప్రత్యేక మైలురాయితో 2026కి స్వాగతం పలికిన తలసేమియా సికిల్ సెల్ సొసైటీ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక ముఖ్యమైన విజయంతో నూతన సంవత్సరాన్ని ప్రారంభిస్తూ, జన్యు రక్త రుగ్మతలను నిర్మూలించడానికి తాము చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో ఒక ప్రధాన మైలురాయిని సాధించినట్లు తలసేమియా ఢ సికిల్ సెల్ సొసైటీ వెల్లడించింది. మే 2025 మరియు జనవరి 1, 2026 మధ్య, కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో 54 ప్రినాటల్ డయాగ్నసిస్ (భ్రూణ) పరీక్షలను టీఎస్సీఎస్ విజయవంతంగా నిర్వహించింది. తలసేమియా మరియు సికిల్ సెల్ అనీమియాకు సంబంధించి పిండం యొక్క స్థితిని అంచనా వేయడానికి ఈ పరీక్షలు చాలా కీలకమైనవి, తద్వారా ఈ తీవ్రమైన వ్యాధులతో బాధపడే పిల్లల జననాన్ని నివారించడానికి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవచ్చు.ఈ విజయం నివారణ ఆరోగ్య సంరక్షణ , జన్యు పరీక్షల పట్ల సొసైటీ యొక్క నిరంతర నిబద్ధతను నొక్కి చెబుతుంది. ప్రతి విజయవంతమైన నిర్ధారణ ఈ రుగ్మతల వ్యాప్తిని జనాభాలో తగ్గించడానికి ఒక అడుగు ముందుకు వేసినట్లే. ఈ మైలురాయి 'తలసేమియా రహిత భారతదేశం' దిశగా తమ లక్ష్యంలో మరో ముఖ్యమైన ముందడుగు అని టీఎస్సీఎస్ ప్రతినిధులు పేర్కొన్నారు. అధునాతన రోగనిర్ధారణ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, అవగాహన మరియు నివారణలో టీఎస్సీఎస్ ముందుండి, తదుపరి తరానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిస్తోంది.

# బిఎండబ్ల్యూ టెండర్ రద్దు..



**హైదరాబాద్ పెన్ పవర్:** వివాదాస్పదంగా మారిన ఏడు బిఎండబ్ల్యూ కార్ల కొనుగోళ్ల టెండరును అవినీతి నిరోధక వ్యవస్థ లోక్‌పాల్ రద్దు చేసింది. లోక్‌పాల్ కోసం మొత్తం రూ 8 కోట్ల విలువ చేసే విలాసవంత కార్ల సేకరణకు ఇందుకు ముందు టెండర్లు పిలిచారు. రెండు నెలల కిందటి ఈ నిర్ణయాన్ని ఇప్పుడు వెనకకు తీసుకున్నారని అధికారులు తెలిపారు. అత్యంత ఖరీదైన కార్ల కొనుగోళ్ల నిర్ణయంపై ప్రతిపక్ష పార్టీలు, సభ్య సమాజ కార్యకర్తలు, సోషల్ మీడియాలలో తీవ్రస్థాయి విమర్శలు వెల్లువెత్తాయి.ఈ నేపథ్యంలోనే లోక్‌పాల్ వీటి సేకరణ నిర్ణయం వెనుకకు తీసుకుంది. లోక్‌పాల్ పూర్తి స్థాయి ధర్మాసనం సమావేశం నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కొనుగోళ్లకు సంబంధించి అక్టోబర్ 16వ తేదీన వెలువరించిన టెండర్ జారీని నిలిపివేశారు. ఈ మేరకు డిసెంబర్ 16వ తేదీన సవరణ ప్రకటన వెలువడిందని లోక్‌పాల్ వర్గాలు ఇప్పుడు తెలిపాయి.

## వెనెజువెలాపై అమెరికా నియంత్రణ.. చమురు ఉత్పత్తి పెంపు

# .. బకాయిలు వసూలవుతాయ్

**హైదరాబాద్ పెన్ పవర్:** వెనెజువెలా అధ్యక్షుణ్ని చెర పట్టి, ఆ దేశ చమురు రంగాన్ని అమెరికా చేతుల్లోకి తీసుకుంటున్న నేపథ్యంలో, మనదేశ చమురు రంగానికి ప్రయోజనం కలుగుతుందా.. కష్టాలు ఎదురవుతాయా అనే సందేహం అధికుల్లో వస్తోంది. ఈ పరిణామం ఫలితంగా మనదేశ చమురు కంపెనీలకు లబ్ధి చేకూరుతుందని, భారీమొత్తం బకాయిలు వసూలవుతాయని అంచనా వేస్తున్నారు. వెనెజువెలా చమురు రంగాన్ని అమెరికా టేకోవర్ లేదా పునర్వ్యవస్థీకరణ చేస్తే, మన దేశానికి రావాల్సిన 1 బిలియన్ డాలర్ల (రూ. 9000 కోట్ల) బకాయిలకు మోక్షం లభించొచ్చు. ఆ దేశంలో మనదేశ కంపెనీలు నిర్వహిస్తున్న క్షేత్రాల నుంచి ముడిచమురు ఉత్పిత్తిని పెంచే అవకాశమూ ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకప్పుడు వెనెజువెలాకు అతిపెద్ద చమురు దిగుమతిదారుగా మనదేశం ఉండేది. గరిష్ఠ స్థాయిలో రోజుకు 4,00,000 బ్యారెళ్లకు పైగా చమురును అక్కడి నుంచి దిగుమతి చేసుకుంది. 2020లో ఆ దేశంపై అమెరికా ఆంక్షలు, నియంత్రణపరమైన ఇబ్బందులు పెరగడంతో మనదేశం చమురు కొనుగోళ్లను నిలిపివేసింది. ఓఎన్‌జీసీ విదేశ్‌కు సానుకూలంతూర్పు వెనెజువెలాలోని శాన్ క్రిస్టోబల్ చమురు క్షేత్రాన్ని ఓఎన్‌జీసీ విదేశ్ సంయుక్తంగా నిర్వహిస్తోంది. కీలకమైన టెక్నాలజీ, పరికరాలు, సేవలపై అమెరికా ఆంక్షలతో ఈ క్షేత్రంలో ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. అక్కడ భారీ నిల్వలున్నా, మనకు ఉపయోగపడటం లేదు. ఈ చమురు క్షేత్రంలో 40% వాటా కలిగిన ఓఎన్‌జీసీ విదేశ్‌కు 2014 వరకు 536 మి.డాలర్ల (దాదాపు రూ. 4,800 కోట్లు) డివిడెండ్లను చెల్లించడంలో వెనెజువెలా విఫలమైంది. అనంతర కాలానికీ ఇంతే మొత్తాన్ని చెల్లించడానికి అవసరమైన ఆడిట్‌లకు అనుమతి నిరాకరించడంతో్లయిమ్‌ల సెటిల్‌మెంట్ ఆగిపోయింది.



10 రెట్ల ఉత్పత్తి పెరిగే వీలుఒకవేళ అమెరికా ఆంక్షలు సడలిస్తే, గుజరాత్‌లోని మాతృసంస్థ ఓఎన్‌జీసీ చమురు క్షేత్రాల నుంచి రిగ్‌లు, ఇతర పరికరాలను శాన్ క్రిస్టోబల్‌కు ఓఎన్‌జీసీ విదేశ్ తరలించవచ్చు. ఫలితంగా రోజుకు 5,000–10,000 బ్యారెళ్లకు పడిపోయిన చమురు ఉత్పత్తిని 10 రెట్ల మేర పునరుద్ధరించొచ్చని అధికారులు చెబుతున్నారు. వెనెజువెలా నుంచి మళ్లీ చమురు ఎగుమతులుఅమెరికా నియంత్రణ వల్ల మళ్లీ ప్రపంచ దేశాలకు వెనెజువెలా నుంచి చమురు ఎగుమతులు ప్రారంభం కానున్నాయి. శాన్‌క్రిస్టోబల్ నుంచి 1 బిలియన్ డాలర్ల బకాయిలను కూడా ఓఎన్‌జీసీ విదేశ్ వసూలు చేసుకోగలదు. చెవ్రాన్ చమురు క్షేత్రాన్ని నిర్వహించి, ఎగుమతులు చేయడానికి ఆఫీస్ ఆఫ్ ది ఫారిన్ అసెట్స్ కంట్రోల్ (ఓఎఫ్ఏసీ) ఇచ్చిన అనుమతుల మాదిరిగానే, 'ప్రత్యేక లైసెన్స్' ఆంక్షల మినహాయింపులను ఓఎన్‌జీసీ విదేశ్ కోరుతోంది. వెనెజువెలాలోని మరిన్ని క్షేత్రాలను ఓఎన్‌జీసీ విదేశ్, ఇతర భారత సంస్థలు తీసుకుని, కారాబోబో–1 ప్రాంతం నుంచి ఉత్పత్తిని పునరుద్ధరించవచ్చు. కారాబోబో–1లో ఓఎన్‌జీసీకి 11%, ఐఓసీకి 3.5%, ఆయిల్ ఇండియాకు 3.5% చొప్పున వాటాలు ఉన్నాయి. శాన్ క్రిస్టోబల్, కారాబోబో–1లో మెజారిటీ వాటాదారుగా వెనెజువెలా ప్రభుత్వ చమురు కంపెనీ పెట్రోలియోస్ డి వెనెజువెలా ఎస్ఏ (పీడీవీఎస్ఏ) ఉంది. భారత వాణిజ్యంపై ప్రభావం ఉండదు: జీటీఆర్ఐమన దేశ వాణిజ్యంపై అమెరికా–వెనెజువెలా పరిణామాల ప్రభావం నామమాత్రమేనని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ పేర్కొంది. 'ఆంక్షల తర్వాత వెనెజువెలాతో భారత వాణిజ్యం భారీగా తగ్గింది. 2024–25లో ముడిచమురు దిగుమతులు ఏకంగా 81.3% క్షణించాయి. ద్వైపాక్షిక వాణిజ్యం కూడా స్వల్పంగానే ఉంది' అని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థపై ఈ ప్రభావం పెద్దగా ఉండదన్నారు. 2024–25లో వెనెజువెలా నుంచి దిగుమతులు 364.5 మిలియన్ డాలర్లు (రూ. 3,280 కోట్లు) మాత్రమే. ఇదే సమయంలో మన ఎగుమతులు 95.3 మి.డాలర్లు (రూ. 850 కోట్లు).

**స్టార్‌లింక్ ఉచిత ఇంటర్నెట్ సేవలు**

సంక్షభంలో ఉన్న వెనెజువెలాలో, శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను ఉచితంగా అందిస్తామని ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ ప్రకటించింది. వెనెజువెలా ప్రజలకు తోడ్పాటు అందించేందుకు ఫిబ్రవరి 3 వరకు ఉచిత సేవలు అందిస్తామని మస్క్ వెల్లడించారుభవిష్యత్తులో ఏం జరగొచ్చంటే.. అమెరికా చర్య తర్వాత, పీడీవీఎస్ఏ పునర్వ్యవస్థీకరణకు అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. హీన పక్షంలో, పీడీవీఎస్ఏ వాటాను అమెరికా కంపెనీ లేదా ఏదైనా కొత్త సంస్థలు స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. వెనెజువెలాకు అమెరికా ప్రధాన చమురు కంపెనీలు తిరిగి వెళ్తాయని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. కానీ అన్ని అంతర్జాతీయ కంపెనీలను అమెరికా భర్తీ చేయలేకపోవచ్చు. నైపుణ్యం, అనుభవం కారణంగా ఓఎన్‌జీసీ విదేశ్ వంటి కంపెనీలు అమెరికాకు అవసరం. అమెరికా, ఇతర అంతర్జాతీయ కంపెనీల సాయంతో వెనెజువెలా గత వైభవాన్ని మళ్లీ పునరుద్ధరించొచ్చన్న అంచనాలు ఉన్నాయి. వెనెజువెలా నుంచి వచ్చే చమురును శుద్ధి చేసే సామర్థ్యం రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ, ఐఓసీ, హెచ్‌పీసీఎల్–మిత్తల్ ఎనర్జీ, మంగళూరు రిఫైనరీ వంటి దేశీయ సంస్థలకు ఉందని నిపుణులు వెల్లడిస్తున్నారు. భారత్–అమెరికా వాణిజ్య చర్చల నేపథ్యంలో రష్యా మీద ఆధారపడకుండా వేరే దేశాల నుంచి చమురు దిగుమతి చేసుకునే సౌలభ్యం మన దేశానికి లభిస్తుంది. వెనెజువెలా చమురు ఎగుమతులు ప్రారంభమైతే, ధరల్లో స్థిరత్వం వస్తుంది. ఇందుకు అనుగుణంగా ఒపెక్ ఉత్పత్తిని సర్దుబాటు చేసుకునే పరిస్థితులు నెలకొంటాయని అంటున్నారు.

# సానుకూలతలున్నా.. అప్రమత్తతే

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశీయ స్టాక్ మార్కెట్లలో, సమీప భవిష్యత్తులో సానుకూలతలు కొనసాగొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారత్–అమెరికా ఒప్పందం మరింత ఆలస్యమైతే, రూపాయి బలహీనపడొచ్చు. బుధవారం వెలువడే తొలి ముందస్తు జీడీపీ (2025–26) అంచనాల కోసం మదుపర్లు ఎదురు చూస్తున్నారు. 2026లో ఈక్విటీ మదుపర్లకు మెరుగైన ప్రతిఫలాలే కనిపించొచ్చని, అయితే విదేశీ పెట్టుబడుల ప్రవాహంపైనే ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. విదేశీ పోర్టుఫోలియో మదుపర్లు, ఈనెల తొలి 2 రోజుల్లోనే రూ. 7,608 కోట్ల విక్రయాలు జరపడం గమనార్హం. గతేడాది తరహాలోనే ఈ ఏడాదిలోనూ నిఫ్టీ–50 లాభాలు ఉండొచ్చని, కార్పొరేట్ ఫలితాలు బాగుంటే, మరింత ప్రతిఫలం లభిస్తుందని ఓ బ్రోకరేజీ అంటోంది. ఈనెల 12న టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్ ఫలితాలు వెల్లడి కానున్నాయి. వివిధ రంగాలపై విశ్లేషకుల అంచనాలు ఇలా..ఆర్థిక ఫలితాలకు ముందు ఈవారం నిఫ్టీ బ్యాంక్ రాణించొచ్చు. దీనికి 59,800–59,500 వద్ద కీలక మద్దతు ఉంది. 60,500–60,700 వద్ద నిరోధం ఎదురుకావొచ్చు. 59,500 దిగువన లాంగ్ పొజిషన్ల నుంచి ట్రేడర్లు బయటకు వచ్చే అవకాశం ఉన్నందున, సెంటిమెంటు బలహీనపడొచ్చు.లోహ కంపెనీల షేర్లు మరిన్ని లాభాలు అందించొచ్చు. కేంద్ర విధానాలు, స్థూల ఆర్థిక అంశాలు కలిసిరావొచ్చు. 'పడినపుడల్లా కొనుగోలు చేయడం' మంచి పద్ధతి అవుతుంది. స్వల్పకాలంలో నిఫ్టీ లోహ సూచీ సానుకూలంగానే కనిపిస్తోంది. ఓవర్‌బాట్ పరిస్థితుల వల్ల తక్కువ శ్రేణిలో కదలికలుండొచ్చు.టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియా షేరుకు కొంత విక్రయాల ఒత్తిడి ఉండొచ్చు. ఏజీఆర్ బకాయిల విషయంలో లభించిన ఊరట ప్రభావం పెద్దగా కనిపించకపోవచ్చు. రూ. 6 లక్ష్యంతో ఈ షేరును విక్రయించొచ్చని ఓ బ్రోకరేజీ చెబుతోంది. భారతీ ఎయిర్‌టెల్‌కు రూ. 2,140 వద్ద నిరోధం, రూ. 2,000 వద్ద మద్దతు కనిపిస్తోంది.చమురు–గ్యాస్ కంపెనీల షేర్లు సమీప కాలంలో సానుకూల ధోరణిలో చలించొచ్చు. నిఫ్టీ ఆయిల్–గ్యాస్ సూచీకి 12,100–11,950 వద్ద మద్దతు, 12,600–12,700 వద్ద నిరోధం కనిపిస్తోంది. ఫలితాలకు ముందు యంత్రపరికరాల షేర్లు ఒక శ్రేణిలోనే చలించొచ్చు. ప్రధాన కంపెనీలన్నీ బలమైన ఆదాయ వృద్ధిని నమోదు చేయొచ్చు. అయితే ఆర్డర్ల రాక తగ్గడం, షేర్ల అధిక ధరల కారణంగా ఈ




రంగ షేర్లకు విక్రయాల ఒత్తిడి ఏర్పడొచ్చు.వాహన కంపెనీల షేర్లు రాణించొచ్చు. రిటెయిల్ గిరాకీ కొనసాగుతుండడం, ఎగుమతులు బాగుండడం ఇందుకు నేపథ్యం. షేర్ల ధరలు అధికంగా ఉన్నా, ఫలితాలు బాగుంటాయన్న అంచనాల మధ్య కాస్త పెరగొచ్చనే భావిస్తున్నారు.కొంత స్తబ్దత తర్వాత విలువలు పుంజుకుంటుండడంతో, ఐటీ షేర్లు లాభాలు అందుకోవచ్చు. ఫెడ్ వడ్డీ రేటు కోతల అనంతరం క్లయింట్ల వ్యయాలు పెరగొచ్చన్న అంచనాలకు తోడు, ఏఐ ఆధారిత సేవలకు గిరాకీ పెరుగుతుండడం కలిసిరావొచ్చు. ఈ నెలలో సిమెంటు ధరలు పెరగొచ్చన్న అంచనాల మధ్య సిమెంటు రంగ షేర్లు మెరవవచ్చు. దక్షణాది రాష్ట్రాల్లో 50 కిలోల బస్తా ధర రూ. 20–30 వరకు పెరగొచ్చని హైదరాబాద్‌కు చెందిన ఒక సిమెంటు తయారీ కంపెనీ అంటోంది.ఎఫ్ఎమ్‌సీజీ కంపెనీల షేర్లు నష్టపోవచ్చు. ఈ సూచీ 54,000 – 57,500 స్థిరీకరణ శ్రేణిలో, దిగువ స్థాయి కంటే కిందకు రావడం ఇందుకు నేపథ్యం. సిగరెట్లపై ఎక్సైజ్ సుంకం విధించడంతో ఐటీసీ షేరు 2023 ఫిబ్రవరి తర్వాత అత్యంత కనిష్ఠ స్థాయి(రూ. 350.05)కి చేరింది.ప్రభావం చూపే వార్తలు లేనందున ఔషధ కంపెనీల షేర్లు ఒక శ్రేణికి లోబడి ట్రేడవవచ్చు. త్రైమాసిక ఫలితాల కారణంగా రాబోయే వారాల్లో ఎంపిక చేసిన ఫార్మా షేర్లు కాస్త పెరగొచ్చు.

# జొమాటో సీఈఓ చెప్పింది తప్పు..!

**గిగ్‌వర్కర్ల యూనియన్ల ఆగ్రహం**

- **గంటకు నికర ఆదాయం రూ. 81 మాత్రమే**
- **డెలివరీ కార్మికులకు సామాజిక భద్రత కరువు**

**హైదరాబాద్ పెన్ పవర్:** గిగ్‌వర్కర్లకు గౌరవమైన వేతనం, ప్రోత్సాహకాలు దక్కుతున్నాయని జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ చెప్పేది తప్పని గిగ్ వర్కర్ల యూనియన్లు ఆగ్రహం వ్యక్తం చేశాయి. దీపిందర్ గోయల్ తన కంపెనీకి చెందిన తాత్కాలిక ఉపాధి విధానం 'గిగ్ మోడల్' ను సమర్థించుకుంటూ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ అసోసియేషన్ (డీజీపీడబ్ల్యూఏ) తప్పుబట్టింది. డెలివరీ కార్మికుల ప్రస్తుత పని పరిస్థితులు ఏమాత్రం గౌరవప్రదంగా లేవని ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో భారతదేశంలో వేగంగా పెరుగుతోన్న క్విక్ కామర్స్, డెలివరీ కార్మికుల ప్రయోజనాలపై దీపిందర్ గోయల్, గిగ్‌వర్కర్ల యూనియన్ల మధ్య జరుగుతున్న చర్చ తీవ్ర వేడెక్కినట్లయ్యింది."జొమాటోలో 2025లో డెలివరీ పార్ట్‌నర్ సగటు వేతనం రూ. 102గా ఉంది. 2024లో ఇది రూ. 92గా నమోదయ్యింది. డెలివరీ భాగస్వాములు ఒకవేళ రోజుకు 10 గంటలు చొప్పున నెలలో 26 రోజులు పనిచేసినా ఒక్కో డెలివరీ ఏజెంట్ రూ. 26,500 ఆర్జించొచ్చు. అందులోంచి పెట్రోల్, నిర్వహణ ఖర్చులు మినహాయించినా రూ. 21,000 వస్తుంది. దీనికి టిప్ అదనం. ఫుల్ టైమ్ వర్క్‌కు ప్రత్యామ్నాయంగా గిగ్ వర్క్ మోడల్ రూపుదిద్దుకుంది. ఉద్యోగితో సమానంగా ప్రయోజనాలు, స్థిరమైన వేతనాలు కోరడం ఈ మోడల్‌కు ఏమాత్రం సరిపోదు." అని దీపిందర్ గోయల్ వ్యాఖ్యలు చేశారు.దీపిందర్‌కు యూనియన్ల కౌంటర్..దీపిందర్ గోయల్ వ్యాఖ్యలను గిగ్ వర్కర్ల యూనియన్ సవాల్ చేసింది. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని డీజీపీడబ్ల్యూఏ తెలిపింది. "పెట్రోల్, వాహన నిర్వహణ ఖర్చులను తీసివేస్తే వాస్తవానికి గంటకు నికరంగా రూ. 81 మాత్రమే వస్తుంది. దీని ప్రకారం.. నెలకు 26 రోజులు, రోజుకు 10 గంటల చొప్పున కష్టపడి పనిచేసే వ్యక్తికి సుమారు రూ. 21,000 మాత్రమే లభిస్తుంది. డెలివరీ భాగస్వాములకు వేతనంతో కూడిన సెలవులు (పెయిడ్ లీవ్స్), సామాజిక భద్రత లేదా గ్యారెంటీ ఉన్న ప్రమాద బీమా లేవు. గోయల్ చెప్పిన అదనపు ఆదాయం చాలా పరిమితం. కేవలం 5 శాతం ఆర్డర్లకు మాత్రమే టిప్స్ వస్తున్నాయి." అని డీజీపీడబ్ల్యూఏ ఎత్తి చూపింది.డెలివరీ భాగస్వాములకు సామాజిక భద్రతతో పాటు ప్రోత్సాహకాలు కల్పించాలని, 10 నిమిషాల్లో డెలివరీ టార్గెట్




లాంటి పని ఒత్తిడిని తగ్గించాలనే డిమాండ్‌లతో ఇటీవల ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్ బెస్ట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్‌లు సమ్మె చేపట్టాయి. డిసెంబర్ 25న, 31న రెండు రోజుల పాటు దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మె పిలుపునతో ఫుడ్ యాప్‌లకు ఝలక్ ఇచ్చిన విషయం తెలిసిందే. కొత్త సంవత్సరం ముందు రోజు భారీగా ఆర్డర్లు ఉండటంతో వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడొచ్చనే భయంతో ఆయా యాజమాన్యాలు గిగ్‌వర్కర్లకు స్వల్ప ప్రోత్సాహకాలు పెంచి తాత్కాలికంగా బయటపడ్డాయి. తాజాగా గిగ్‌వర్కర్లు మళ్లీ ఆందోళనకు సంకేతాలు ఇవ్వడం విశేషం.

# ఔషధ నిధి..!



**హైదరాబాద్ పెన్ పవర్:** అరటి పువ్వులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి ప్రోస్టేట్ గ్రంధి పరిమాణాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇందులోని సిట్రిక్ యాసిడ్, అమినో యాసిడ్స్ ప్రోస్టేట్ గ్రంధిని సాధారణ పరిమాణానికి తీసుకువస్తాయి. అరటి పువ్వు నెఫ్రో ప్రొటెక్టివ్ యాక్టివిటీని కలిగి ఉంది. ఇది కిడ్నీ దెబ్బతినకుండా కాపాడుతుంది. అరటి పువ్వుతో చర్మ సమస్యలకు కూడా చెక్ పెట్టొచ్చు అంటున్నారు నిపుణులు. ఇది యాంటీ హిస్టామైన్ లక్షణాలు కలిగి ఉండటం వల్ల అలెర్జీలు తగ్గించడంలో సహాయపడుతుంది. అరటి పువ్వులో తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అరటి పువ్వులోని టానిన్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, ఆక్సీకరణ నష్టాన్ని తొలగిస్తాయి. తద్వారా గుండె రోగులలో అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటి పువ్వులు

ఫైబర్ అధికంగా ఉండి, మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా చేస్తుంది.అరటి పువ్వు రక్తంలో చ్కెర స్థాయిలను తగ్గించే లక్షణాలను కలిగి ఉంది. ఇది నెమ్మదిగా శరీరంలోకి గ్లూకోజ్‌ని విడుదల చేస్తుంది. అదనంగా, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ కూడా మధుమేహాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. అరటి పువ్వులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త లోపాన్ని తీర్చడంలో సహాయపడుతుంది. ఈ కారణంగా రక్తహీనతతో బాధపడేవారు దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇందులో ఉండే జింక్ ఎముకల నష్టాన్ని నివారిస్తుంది. ఇందులోక్వెర్సెటిన్, కాటెచిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఎముకల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి అరటి అద్భుత మేలు చేస్తుంది. అరటి పువ్వును ఆహారంలో భాగంగా చేసుకుంటే.. యాంటీ హైపర్‌టెన్సివ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది రక్తపోటును నియంత్రించగలదు. ఇందులో ఉండే పీచు, యాంటీ ఆక్సిడెంట్లు, అనేక పోషకాలు అనేక ఇతర వ్యాధులకు దివ్యౌషధంగా పనిచేస్తాయి.

# రీప్రొడక్టివ్ హెల్త్‌ను మెరుగు పరిచే 4 సహజ ఆహారాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం అనేక మంది ఎదుర్కొంటున్న సమస్యల్లో హార్మోన్ల అసమతుల్యత ఒకటి. ఇక పురుషుల్లో లో స్పెర్మ్ ఇష్యూస్, మహిళల్లో అండాలు సక్రమంగా రిలీజ్ కాకపోవడం వంటి ప్రాబ్లమ్స్ పెరుగుతున్నాయి.ఇవి సంతానలేమికి దారితీస్తున్నాయి. అయితే ఈ సమస్య నుంచి బయటపడటంలో సప్లిమెంట్లకంటే సహజ సిద్ధమైన ఆహారాలే మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. అలాంటి వాటిలో గుమ్మడి గింజలు (గుబఎజూఏఱఅ ాఎవవసం), అరటిపండ్లు, బీట్‌రూట్, ముడి తేనె (ఖీుష ష్ఠశీఅవఎ) వంటివి కూడా ఉన్నాయి. సప్లిమెంట్లు లేకుండానే వీటి ద్వారా బలం, శక్తి, రక్తప్రసరణ, అలాగే రీ ప్రొడెక్టివ్ హెల్త్‌ను మెరుగుపరచవచ్చు. అదెలాగో చూద్దాం.గుమ్మడి గింజలుగుమ్మడి గింజలు (గుబఎజూఏఱఅ ాఎవవసం) అన్‌సాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్లు, మెగ్నీషియం, జింక్, ఐరన్, కాపర్, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం, ఫోలేట్ వంటి మినరల్స్, అలాగే ఫైబర్ వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లు కూడా అందిస్తాయి. వీటిని నానబెట్టి లేదా రోస్ట్ చేసి కూడా తినవచ్చు. సలాడ్స్‌పై చల్లుకోవచ్చు. స్మూతీలు లేదా గ్రానోలాలో కలిపి తీసుకోవచ్చు. లేదా స్నాక్‌గా రోజుకు 1-2 టేబుల్ స్పూన్లు కూడా తినవచ్చు. మొత్తానికి వీటిని ఆహారంగా తీసుకుంటే దీర్ఘకాలిక వ్యాధుల రిస్క్ తగ్గుతుందని, హార్ట్ హెల్త్ మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఇమ్యూనిటీని పెంచడం, స్పెర్మ్ హెల్త్ అండ్ హార్మోన్ బ్యాలెన్స్‌కు సపోర్ట్ చేయడం, అలసట తగ్గించడంలో కీ రోల్ పోషిస్తాయి.అరటిపండ్లుఅరటిపండ్లు పొటాషియం, విటమిన్ దీ6, విటమిన్ జ, మెగ్నీషియం, ఫైబర్, అలాగే సహజ చ్కెరలు వంటి పోషకాలతో నిండి ఉంటాయి. అలాగే మినరల్స్ అండ్ యాంటీ ఆక్సిడెంట్లు కూడా అందిస్తాయి. వీటిని పండ్లుగా తినవచ్చు. పచ్చిగా ఉన్నప్పుడు కూరగానూ వండుకోవచ్చు. అలాగే స్మూతీలు, మిల్క్ షేక్స్‌లో కలిపి తాగవచ్చు. బేకింగ్‌లో ఉపయోగించవచ్చు. లేదా వర్కౌట్ ముందు ఎనర్జీ స్నాక్‌గా తీసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే డైజెస్టివ్ హెల్త్‌ను మెరుగుపరచడం, బ్లడ్ షుగర్ లెవల్స్‌ను సమతుల్యం చేయడం, హార్ట్ హెల్త్ సపోర్ట్, బ్లడ్ ప్రెజర్ నియంత్రణ, వెయిట్ మేనేజ్‌మెంట్, ఇమ్యూనిటీ పెంచడం, అథ్లెటిక్ పెర్ఫార్మెన్స్‌ను మెరుగుపరచడం వంటివి ఉన్నాయి.బీట్‌రూట్స్త్రీ, పురుషుల్లో రీప్రొడక్టివ్ హెల్త్‌ను మెరుగు పర్చడంలో బీట్‌రూట్ కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు (బెటాలైన్స్), నైట్రేట్లు, ఫైబర్, ఫోలేట్, పొటాషియం, విటమిన్ జ అండ్ మినరల్స్ (ఐరన్, మాంగనీస్) వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. సలాడ్స్‌లో కలపడం ద్వారా, జ్యూస్ రూపంలో, రోస్ట్ లేదా బాయిల్ యడం ద్వారా ఉపయోగించవచ్చు. మల్టిపుల్ మీల్స్‌లో విభజించి తీసుకోవచ్చు. రక్తపోటును నియంత్రించడంలో, అథ్లెటిక్ పెర్ఫార్మెన్స్ మెరుగుపరచడంలో, గుండె, అలాగే జీర్ణశయ ఆరోగ్యాన్ని మెరుగు పర్చడంలో మెదడు సామర్థ్యాన్ని పెంచడంలో, శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో బీట్ రూట్‌లోని పోషకాలు సహాయపడతాయి. రీ ప్రొడక్టివ్ హెల్త్‌ను మెరుగు పరుస్తాయి.ముడి తేనెముడి తేనె (ఋుష ఎశీఅవఎ) యాంటీ ఆక్సిడెంట్లు, అమినో ఆసిడ్స్, విటమిన్ సి, బి, ఐరన్, జింక్ వంటి మినరల్స్, ఎంజైమ్స్ అండ్ సహజ చ్కెరలతో నిండి ఉంటుంది. రోజుకు 1-2 టీస్పూన్లు తేనెను టీ లేదా గోరు వెచ్చని నీటితో కలిపి తీసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే కఫం, గొంతునొప్పి, గాయం మానడంలో, బ్లడ్ షుగర్ కంట్రోల్లో ఉండటంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పర్చడంలో, ఇమ్యూనిటీని పంచడంలో, ఇన్‌ఫ్లమేషన్ తగ్గించడంలో ముడితేనె అద్భుతంగా సహాయపడుతుంది.

# హ్యాంగోవర్ తో తలపట్టేసిందా? ఈ టిప్స్ ట్రై చేసి చూడు

**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్త సంవత్సరం మొదలైంది. అందరూ తమకు నచ్చినట్లుగా నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. కానీ చాలామంది హ్యాపీగా వెల్కమ్ చెప్పారనే కంటే హ్యాంగోవర్ తో వెల్కమ్ చెప్పారనడం కరెక్టుగా ఉంటుంది.

డిసెంబర్ 31 రాత్రి మొదలుపెట్టి అర్ధరాత్రి దాటేంతవరకూ తాగి.. తెల్లవారాక ఆ హ్యాంగోవర్ కు తలపట్టేసి.. దాన్ని ఎలా వదిలించుకోవాలో తెలియక నానా తంటాలు పడుతుంటారు. కొత్త సంవత్సరం, తొలిరోజునే ఇలా హ్యాంగోవర్ తో ఉంటే ఎలా బ్రదర్. పక్కనోడు మంచి చేస్తే ఆదర్శంగా తీసుకోం గానీ.. వాడు తాగాడు,నేను కూడా తాగాలి అని వెంటనే ఫాలో అయిపోతావ్ కదా. ఇప్పుడు ఎంత చెప్పినా గడిచిన రాత్రి తిరిగిరాదు కదా. తలెక్కిన హ్యాంగోవర్ ను ఎలా వదిలించుకోవచ్చో కొన్ని చిట్కాలు తెలుసుకుందాం.

ఇవన్నీ హ్యాంగోవర్ లక్షణాలే..

తలనొప్పి, తల తిరగడం, నోరు ఎండిపోవడం, గుండె వేగంగా కొట్టుకోవడం, వాంతులు వచ్చినట్లు ఉండటం.. ఇవన్నీ హ్యాంగోవర్ లక్షణాలే. దీనివల్ల డే అంతా చాలా చిరాకుగా ఉంటుంది. ఆ హ్యాంగోవర్ ను కొన్ని టిప్స్ ద్వారా తగ్గించుకోవచ్చు. ఆల్కహాల్ తీసుకున్నాక శరీరం ఎక్కువగా నీటిని కోల్పోతుంది. సో ఉదయం లేవగానే నార్మల్ వాటర్ లేదా గోరువెచ్చని నీటిని కొద్దికొద్దిగా తాగాలి. దీనివల్ల డీహైడ్రేషన్ తగ్గి, తలనొప్పి వంటి సమస్యల నుంచి రిలీఫ్ ఉంటుంది.

కొబ్బరినీళ్లు, కాఫీతో రిలీఫ్



కొబ్బరి నీళ్లు తాగితే ఇంకా మంచిది. వీటిలో ఉండే నాచరల్ ఎలక్ట్రోలైట్స్ శరీరాన్ని త్వరగా ఉత్తేజపరుస్తాయి. కాఫీలో ఉండే ్ఫీన్ కూడా మత్తును తగ్గించడంలో యూజ్ అవుతుంది. బట్ ఒక కప్పు కంటే ఎక్కువ కాఫీ తీసుకుంటే డీహైడ్రేషన్ పెరిగే ఛాన్సుంది.

హ్యాంగోవర్ కు నేచురల్ మెడిసిన్ నిమ్మ

హ్యాంగోవర్ తగ్గడానికి అందరూ ముందుగా చేసేపని నిమ్మరసం తాగడం. ఇందులో ఉండే విటమిన్ సి ఆల్కహాల్ ప్రభావాన్ని సహాయ పడుతుంది. మజ్జిగలో నిమ్మరసం పిండుకుని తాగినా హ్యాంగోవర్ నుంచి కాస్త రిలీఫ్ పొందొచ్చు.

వామిట్ సెన్సేషన్ ను తగ్గించే అల్లం

వికారం, వామిట్ సెన్సేషన్ ను తగ్గించే శక్తి అల్లంకు ఉంది. కొన్ని అల్లం ముక్కల్ని నీటిలో వేసి మరిగించి.. ఆ నీటిని గోరువెచ్చగా తాగాలి. ఎనర్జీ కోసం అరటిపండును తినడం లేదా అరటిపండుతో షేక్ చేసుకుని తాగడం చేయాలి. యాపిల్, అవకాడో వంటి పండ్లు కూడా శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తాయి.

## కడుపు నిండా తిన్న తర్వాత కూడా ఆకలిగా అనిపిస్తోందా..



**హైదరాబాద్ పెన్ పవర్:** చాలామంది కేవలం అలవాటుగానో లేదా సరదాగానో తీసుకుంటారు. కానీ వైద్య శాస్త్రం ప్రకారం, తిన్న వెంటనే మళ్ళీ ఆకలి వేయడం అనేది ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్యకు సంకేతం కావచ్చు.దీనిని 'పాలిఫాగియా' అని పిలుస్తారు. ఇది శరీరంలో ఎదురయ్యే కొన్ని మార్పుల వల్ల సంభవిస్తుంది. అసలు ఈ పాలిఫాగియా అంటే ఏంటి? ఈ సమస్య రావడానికి గల కారణాలేంటి? ఇది మనల్ని ఎలాంటి ప్రమాదాల్లోకి నెడుతుందో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.పాలిఫాగియా అంటే..పాలిఫాగియా అనేది ఒక వ్యక్తిలో విపరీతమైన ఆకలిని కలిగించే పరిస్థితి. ఇది కేవలం కడుపు ఖాళీగా ఉండటం వల్ల వచ్చే ఆకలి కాదు, శరీరానికి అవసరమైన శక్తి అందకపోవడం వల్ల కలిగే మానసిక, శారీరక స్థితి. సాధారణంగా మన రక్తంలో ఉండే గ్లూకోజ్ స్థాయిలలో మార్పులు వచ్చినప్పుడు లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు మెదడుకు నిరంతరం ఆకలి సంకేతాలు అందుతుంటాయి. దీనివల్ల వ్యక్తి ఎంత తిన్నా సరే సంతృప్తి చెందడు. ఫలితంగా అధిక బరువు పెరగడం, జీర్ణక్రియ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి.ముఖ్యమైన కారణాలు..

ఈ సమస్య రావడానికి ప్రధాన కారణం మధుమేహం. రక్తంలో చ్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆ చ్కెర కణాలకు చేరకపోవడం వల్ల శరీరం ఇంకా ఆకలితో ఉన్నట్లు భావిస్తుంది. అలాగే థైరాయిడ్ సమస్యలు ఉన్నవారిలో కూడా ఈ అతి ఆకలి కనిపిస్తుంది. మానసిక ఒత్తిడి, ఆందోళన వల్ల కూడా కొంతమంది 'ఎమోషనల్ ఈటింగ్ణ కు అలవాటు పడతారు. నిద్ర సరిగ్గా లేకపోవడం వల్ల ఆకలిని నియంత్రించే హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. దీనివల్ల కూడా తిన్న తర్వాత మళ్ళీ ఏదైనా స్నాక్స్ తినాలనిపిస్తూ ఉంటుంది.పాలిఫాగియా నుండి బయటపడాలంటే ముందుగా ఆకలి వెనుక ఉన్న అసలు కారణాన్ని గుర్తించాలి. ఒకవేళ అది డయాబెటిస్ వల్ల అయితే తగిన చికిత్స తీసుకోవాలి. ఆహారంలో ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇవి కడుపు నిండిన అనుభూతిని ఎక్కువసేపు ఉంచుతాయి. నీరు ఎక్కువగా తాగడం వల్ల కూడా అనవసరమైన ఆకలిని నియంత్రించవచ్చు. ప్రతిరోజూ కనీసం ఏడు గంటల నిద్ర ఉండేలా చూసుకోవడం, వ్యాయామం చేయడం ద్వారా హార్మోన్లను అదుపులో ఉంచుకోవచ్చు.ఆకలి వేయడం అనేది జీవక్రియలో భాగమే అయినా, అతిగా ఆకలి వేయడం మాత్రం ఆందోళనకరమైన విషయమే. మన శరీరం ఇచ్చే ఇలాంటి చిన్న చిన్న సంకేతాలను గమనిస్తూ ఉంటే పెద్ద పెద్ద అనారోగ్యాల నుండి కాపాడుకోవచ్చు.

## మాంసం ప్రియులకు నోరూరించే చిన్న ముల్లు కూడా లేని చేపలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** మాంసాహారులు చాలా మంది చికెన్, మటన్ కంటే చేపలు తినడానికి ఎక్కువగా ఇష్టపడతారు. కానీ, కొంతమంది చేపల వైపు కూడా చూడరు. ఎందుకంటే దానిలో చాలా చిన్న ముళ్ళు ఉండటం వల్ల అవి గొంతులో ఇరుక్కుపోతాయనే భయం ఉంటుంది.

ఈ ముళ్ళను తొలగించి తినడం అంటే చాలా కష్టం. కానీ, చేపలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ప్రోటీన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ముళ్ళు ఉండటం వల్ల మీరు చేపలు తినకుండా ఉంటే ముళ్ళు లేని చేపలు చాలా ఉన్నాయి. అంతేకాదు.. ఇప్పుడు ప్రత్యేకించి ముల్లు అసలే లేని చేపను తయారు చేశారు శాస్త్రవేత్తలు. దీనికి ముళ్ళు అస్సలు ఉండవు. ఈ చేపలు ఎక్కడ దొరుకుతాయి.? వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం..చేపలు కొవ్వు రహితంగా ఉండటం వల్ల ప్రజలు చికెన్, మటన్ కంటే చేపలను ఎక్కువగా తినేందుకు ఇష్టపడతారు. ఇందులో ప్రోటీన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు పెద్దలు, పిల్లల ఆరోగ్యానికి కూడా ఎంతో ముఖ్యమైనవి. అయితే, చాలా మంది తల్లిదండ్రులు చేపల ఎముకల భయం కారణంగా తమ పిల్లలకు చేపలు ఇవ్వడానికి వెనుకాడతారు. కొంతమంది పెద్దలు కూడా ఎముకల కారణంగా చేపలు తినకుండా ఉంటారు. చేపల ఎముకలు ఒక సాధారణ భయం. చేప ముల్లు గొంతులో ఇరుక్కుపోవడం కూడా ఒక సాధారణ సమస్య. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని చైనాలో వెన్నెముక లేని చేపను సృష్టించారు.

ఒక నివేదిక ప్రకారం, =బఅశ2ఎ అనే జన్యువును సవరించడం ద్వారా కిబాల్ ్రడై చేపలో వెన్నెముక లేని చేప సృష్టించబడింది. ఈ జన్యు మార్పు చేపలు పెరిగేకొద్దీ ఏర్పడే చిన్న ఎముకలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ శాస్త్రవేత్తలు జన్యు సవరణ సాంకేతికత (జ=×ూా=/ఝుం9) ఉపయోగించి పూర్తిగా వెన్నెముక(ముల్లు) లేని ఈ క్రూసియన్ కార్ప్‌ను సృష్టించారు. ఈ కొత్త చేపల జాతికి జోంగ్కే నం. 6 అని పేరు పెట్టారు. ఇక ఈ చేప రుచి, వాసన, పోషక విలువలు సాధారణ చేపల మాదిరిగానే ఉన్నాయని పరిశోధనలో తేలింది.పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, ఈ చేపలు 25శాతం వేగంగా పెరుగుతాయి. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలను అందిస్తాయి. అంతేకాకుండా, వాటికి సాంప్రదాయ చేపల కంటే తక్కువ మేత అవసరం ఉంటుదని చెబుతున్నారు. దీనివల్ల రైతులకు ఖర్చులు తగ్గుతాయి. లోతైన చెరువులలో కూడా, ఈ చేపలు వాటి బలమైన రోగనిరోధక వ్యవస్థ కారణంగా వ్యాధులను తట్టుకుని బాగా వృద్ధి చెందుతాయి. ఈ చేపలు ఇతర అడవి చేపలతో సంతానోత్పత్తి చేయకుండా, పర్యావరణ మార్పులకు కారణం కాకుండా నిరోధించడానికి వాటిని స్టెరిలైజ్ చేశారు. అయితే, ఈ చేపలు ఎప్పుడు మార్కెట్లో లభిస్తాయనే దానిపై స్పష్టమైన సమాచారం లేదు.

## బాబర్, కోహ్లీలలో ఎవరిది బెస్ట్ కవర్ డ్రైవ్.. మిల్లర్ సమాధానమిదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో చూడముచ్చటగా ఉండే షాట్ ఏదైనా ఉందంటే అది కవర్ డ్రైవ్. ఎన్ని ఇన్నోవేటివ్ షాట్స్ వచ్చినప్పటికీ కవర్ డ్రైవ్ స్థానం ప్రత్యేకం. క్రికెట్ ప్రారంభం నుంచి కవర్ డ్రైవ్ కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. చాలా మంది క్రికెటర్లు తమ కవర్ డ్రైవ్ తో అభిమానులని కన్నుల విందు చేస్తారు. ప్రస్తుత జనరేషన్ లో కవర్ డ్రైవ్ లో బెస్ట్ ఎవరంటే టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ, పాకిస్థాన్ టాప్ బ్యాటర్ బాబర్ అజామ్ ఈ లిస్ట్ లో ఉంటారు. ఈ షాట్ ఆడడంలో వీరిద్దరు వారికి వారే సాటి. ప్రస్తుత క్రికెట్ లో కవర్ డ్రైవ్ విషయానికి వస్తే కొంతమంది కోహ్లీని బెస్ట్ అంటే మరికొందరు బాబర్ అని చెబుతారు. కోహ్లీ, బాబర్ లో ఎవరు బెస్ట్ కవర్ డ్రైవ్ ప్లేయర్ అనే విషయాన్ని సౌతాఫ్రికా విధ్వంసకర ఆటగాడు డేవిడ్ మిల్లర్ చెప్పుకొచ్చాడు. ఒక పోడ్ కాస్ట్ లో మిల్లర్ కు వరల్డ్ క్రికెట్ లో కోహ్లీ, బాబర్ లలో ఎవరు బెస్ట్ కవర్ డ్రైవ్ ప్లేయర్ అని ప్రశ్న ఎదురైంది. ఈ ప్రశ్నకు మిల్లర్ తన సమాధానం చెప్పాడు. కోహ్లీ కంటే బాబర్ అజామ్ కవర్ డ్రైవ్ బాగుంటుందని చెప్పుకొచ్చాడు. మిల్లర్ సమాధానానికి పాకిస్థాన్ క్రికెట్ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. తమ క్రికెటర్ బాబర్.. కోహ్లీ కంటే మంచిగా కవర్ డ్రైవ్ చేయగలడని చెప్పుకొస్తున్నారు. ప్రస్తుతం మిల్లర్ సౌతాఫ్రికా ప్రీమియర్ లీగ్ లో పార్ల్ రాయల్స్ తరపున ఆడుతున్నాడు. ఇటీవలే జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో రూ. 2 కోట్ల బేస్ ప్రైస్ కు రాజస్థాన్ రాయల్స్ మిల్లర్ ను సొంతం చేసుకుంది. కోహ్లీ విషయానికి వస్తే విజయ్ హజారీ ట్రోఫీ మరో మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 11 నుంచి న్యూజిలాండ్ తో మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ కు కోహ్లీ ఎంపికయ్యాడు. అద్భుతమైన ఫామ్ లో ఉన్న కోహ్లీ బ్యాటింగ్ చూడడానికి తొలి వన్డే కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరోవైపు బాబర్ అజాం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ ఆడుతూ బిజీగా ఉన్నాడు. తొలిసారి ఈ లీగ్ ఆడుతున్న బాబర్.. ఆశించిన స్థాయిలో రాణించడంతో విఫలమవుతున్నాడు.

## బాబర్, కోహ్లీలలో ఎవరిది బెస్ట్ కవర్ డ్రైవ్.. మిల్లర్ సమాధానమిదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో చూడముచ్చటగా ఉండే షాట్ ఏదైనా ఉందంటే అది కవర్ డ్రైవ్. ఎన్ని ఇన్నోవేటివ్ షాట్స్ వచ్చినప్పటికీ కవర్ డ్రైవ్ స్థానం ప్రత్యేకం. క్రికెట్ ప్రారంభం నుంచి కవర్ డ్రైవ్ కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. చాలా మంది క్రికెటర్లు తమ కవర్ డ్రైవ్ తో అభిమానులని కన్నుల విందు చేస్తారు. ప్రస్తుత జనరేషన్ లో కవర్ డ్రైవ్ లో బెస్ట్ ఎవరంటే టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ, పాకిస్థాన్ టాప్ బ్యాటర్ బాబర్ అజామ్ ఈ లిస్ట్ లో ఉంటారు. ఈ షాట్ ఆడడంలో వీరిద్దరు వారికి వారే సాటి. ప్రస్తుత క్రికెట్ లో కవర్ డ్రైవ్ విషయానికి వస్తే కొంతమంది కోహ్లీని బెస్ట్ అంటే మరికొందరు బాబర్ అని చెబుతారు. కోహ్లీ, బాబర్ లో ఎవరు బెస్ట్ కవర్ డ్రైవ్ ప్లేయర్ అనే విషయాన్ని సౌతాఫ్రికా విధ్వంసకర ఆటగాడు డేవిడ్ మిల్లర్ చెప్పుకొచ్చాడు. ఒక పోడ్ కాస్ట్ లో మిల్లర్ కు వరల్డ్ క్రికెట్ లో కోహ్లీ, బాబర్ లలో ఎవరు బెస్ట్ కవర్ డ్రైవ్ ప్లేయర్ అని ప్రశ్న ఎదురైంది. ఈ ప్రశ్నకు మిల్లర్ తన సమాధానం చెప్పాడు. కోహ్లీ కంటే బాబర్ అజామ్ కవర్ డ్రైవ్ బాగుంటుందని చెప్పుకొచ్చాడు. మిల్లర్ సమాధానానికి పాకిస్థాన్ క్రికెట్ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. తమ క్రికెటర్ బాబర్.. కోహ్లీ కంటే మంచిగా కవర్ డ్రైవ్ చేయగలడని చెప్పుకొస్తున్నారు. ప్రస్తుతం మిల్లర్ సౌతాఫ్రికా ప్రీమియర్ లీగ్ లో పార్ల్ రాయల్స్ తరపున ఆడుతున్నాడు. ఇటీవలే జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో రూ. 2 కోట్ల బేస్ ప్రైస్ కు రాజస్థాన్ రాయల్స్ మిల్లర్ ను సొంతం చేసుకుంది. కోహ్లీ విషయానికి వస్తే విజయ్ హజారీ ట్రోఫీ మరో మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 11 నుంచి న్యూజిలాండ్ తో మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ కు కోహ్లీ ఎంపికయ్యాడు. అద్భుతమైన ఫామ్ లో ఉన్న కోహ్లీ బ్యాటింగ్ చూడడానికి తొలి వన్డే కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరోవైపు బాబర్ అజాం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ ఆడుతూ బిజీగా ఉన్నాడు. తొలిసారి ఈ లీగ్ ఆడుతున్న బాబర్.. ఆశించిన స్థాయిలో రాణించడంతో విఫలమవుతున్నాడు.

## రీ ఎంట్రీలోనే సారధ్య బాధ్యతలు: కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్.. సూర్య, దూబేలతో జట్టు పటిష్టం



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ గాయం నుంచి పూర్తిగా కోలుకొని గ్రౌండ్ లో అడుగుపెట్టనున్నారు. జనవరి 11 నుంచి న్యూజిలాండ్ తో జరగబోయే వన్డే సిరీస్ కు వైస్ కెప్టెన్ గా ఎంపికైన అయ్యర్.. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారీ ట్రోఫీలో ముంబై కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించనున్నాడు. కివీస్ తో సిరీస్ కు ముందు అయ్యర్ దేశవాళీ క్రికెట్ లో రెండు మ్యాచ్ లాడి ఫామ్ లోకి రావాలని చూస్తున్నాడు. మూడు నెలల తర్వాత బ్యాట్ పట్టిన శ్రేయాస్.. రీ ఎంట్రీలోని తమ జట్టుకు లీడ్ చేయనున్నాడు. శార్దూల్ ఠాకూర్ స్థానంలో శ్రేయాస్ కెప్టెన్సీ చేయనున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో మిగిలిన మ్యాచ్‌లకు గాయం కారణంగా తప్పుకున్న శార్దూల్ ఠాకూర్ స్థానంలో శ్రేయాస్ జట్టులోకి వస్తాడని ముంబై క్రికెట్ అసోసియేషన్ సోమవారం (జనవరి 5) ధృవీకరించింది. షెడ్యూల్ ప్రకారం మంగళవారం (జనవరి 6) జైపూర్ వేదికగా హిమాచల్ ప్రదేశ్‌తో ఆడబోయే మ్యాచ్‌తో ఈ ముంబై స్టార్ క్రికెటర్ పోటీ క్రికెట్‌లోకి తిరిగి రానున్నాడు. ముంబై స్క్వాడ్ లో సూర్యకుమార్ యాదవ్, శివం దూబే కూడా ఉండడంతో జట్టు మరింత పటిష్టంగా మారింది. గురువారం (జనవరి 8) పంజాబ్‌తో ముంబై తమ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో కూడా అయ్యర్ ఆడే అవకాశం ఉంది. టీమిండియా వన్డే వైస్ కెప్టెన్ గా శ్రేయాస్ అయ్యర్ కొనసాగుతున్నాడు. గత నెలలో సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్ కు అయ్యర్ గాయం కారణంగా దూరమయ్యాడు. గాయంతో ఇబ్బందిపడుతున్న శ్రేయాస్ డిసెంబర్ చివర్లో పూర్తి ఫిట్ నెస్ సాధించాడు. స్టులకు కొన్ని నెలల పాటు దూరంగా ఉంటానని చెప్పిన ఈ టీమిండియా వన్డే వైస్ కెప్టెన్.. టీ20 జట్టులో చోటు దక్కించుకోలేకపోతున్నాడు. దీంతో వన్డే క్రికెట్ లో మాత్రమే కనిపిస్తున్నాడు. మూడు నెలల తర్వాత రీ ఎంట్రీ ఇస్తున్న అయ్యర్ దేశవాళీ క్రికెట్ లో ఎలా రాణిస్తాడో ఆసక్తికరంగా మారింది. ఆస్ట్రేలియాతో మూడో వన్డే ఆడుతూ అయ్యర్ గాయపడ్డాడు. క్యాచ్ ఆదుకునే క్రమంలో అయ్యర్ డైవ్ చేయడంతో అతని పక్కటెముకలకు గాయమైంది.

## 'వారణాసి' టీజర్‌తో సరికొత్త చరిత్ర సృష్టించబోతోంది!





సోనమ్ బజ్వా స్టైలిష్ అవుట్‌ఫిట్స్ ఫోటోను షేర్ చేసింది

జక్కన్న అత్యంత భారీ స్థాయిలో నభూతో నభవిష్యతి అనే విధంగా తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ మూవీ -వారణాసి-. సూపర్ స్టార్ మహేష్‌బాబు, గ్లోబల్ బ్యూటీ ప్రియాంకా చోప్రా జంటగా నటిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన టైటిల్ అండ్ కాన్సెప్ట్ రివీల్ వీడియో సినిమాపై అంచనాల్ని పెంచేసింది. హాలీవుడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్న ఈ మూవీని ఐమ్యాక్స్ వెర్షన్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇందులో మహేష్ రుద్రగా కనిపించబోతున్న విషయం తెలిసిందే.



ఈ మూవీ కోసం మహేష్ భారతీయ ప్రాచీన యుద్ధ కళ అయినటువంటి కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందు కోసం ఆయన ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. దీంతో మహేష్ క్యారెక్టర్‌పై సర్వత్రా చర్చ మొదలైంది. ఇదిలా ఉంటే ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఏర్పడటం, వరల్డ్ ఫేమస్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ సైతం ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిని చూపించడంతో -వారణాసి- టాక్ ఆఫ్ ది వరల్డ్‌గా మారింది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీని దాదాపు రూ.1300 కోట్లు భారీ బడ్జెట్‌తో తెరైకి తీసుకొస్తున్నారని తెలుస్తోంది.ప్రస్తుతం చిత్రీకరణదశలో ఉన్న ఈ మూవీకి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త నెట్టింట వైరల్ అవుతోంది. రీసెంట్‌గా విడుదల చేసిన ఈ మూవీ టీజర్ సినిమా వరల్డ్‌ని పరిచయం చేయడం, అబ్బుర పరిచే సన్నివేశాలు, త్వాపర యుగానికి, కలియుగానికి లింక్ చేస్తూ చూపించిన టీజర్ సినీ లవర్స్‌ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. వారణాసి, ఆస్టరాయిడ్ శాంభవి, రోస్ ఐస్ షెల్ఫ్...అంబొసెల్లి వైల్డర్‌నెస్, వనాంచల్ ఉగ్రభట్టి గుహ..త్రేతాయుగం నాటి లంకా నగరం...వారణాసి మణికర్ణిక ఘాట్ వంటి కీలక ప్రదేశాలని లింకప్ చేస్తూ కథని నడిపిస్తున్న తీరు సినీ లవర్స్‌ని ఆశ్చర్యానికి గురి చేసింది.వరల్డ్ వైడ్‌గా ఈ వీడియోతో హాట్ టాపిక్‌గా మారిన వారణాసి టీజర్ సరికొత్త రికార్డు సృష్టించబోతోంది. ఈ మూవీ టీజర్‌ని పారిస్‌లోని లే గ్రాండ్ లెక్స్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించబోతున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తియినట్టుగా తెలిసింది. ఇలా లే గ్రాండ్ లెక్స్‌లో ప్రదర్శితం అవుతున్న తొలి భారతీయ మూవీ టీజర్‌గా -వారణాసి- టీజర్ చరిత్ర సృష్టించబోతోంది. జనవరి 5న రాత్రి 9 గంటలకు లే గ్రాండ్ లెక్స్ లో ప్రదర్శించబోతున్నారు.ఇండియన్ మూవీస్‌ని పారిస్‌లో రిలీజ్ చేసే సంస్థ ఆన్నా ఫిలింస్ వారు ఈ వార్తని కన్ఫర్మ్ చేశారు. భారీ స్క్రీన్‌పై అత్యున్నతమైన సాంకేతికతతో టీజర్‌ను ప్రదర్శించనుండటంతో వారణాసి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. -ఆర్ ఆర్ ఆర్-ని ప్రపంచ సినీ దిగ్గజాల దృష్టికి తీసుకురావడం కోసం భారీ స్థాయిలో ప్రమోషన్స్ ప్లాన్ చేసి వారి వద్దకు చేర్చడమే కాకుండా అసాధ్యం అనుకున్న ఆస్కార్ పురస్కారాన్ని కూడా దక్కించుకుని సుసాధ్యం అనిపించాడు. ఈ నేపథ్యంలో వారణాసి- కోసం కూడా ఇదే తరహాలో ప్లాన్ లు చేస్తూ నిర్మాణ దశలోనే ప్రపంప దిగ్గజాల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. 2027, మార్చిలో భారీ స్థాయిలో రిలీజ్ కానున్న ఈ మూవీ షూటింగ్ మరో ఎనిమిది నెలలు బ్యాలెన్స్ ఉంది. పక్కా ప్రణాళికతో ఇండియన్ సినిమాల్లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. ఊహించని విధంగా వరల్డ్ సినీ లవర్స్‌ని సంభ్రమాశ్చర్యాలకు లోను చేయాలనే ప్లాన్‌తో జక్కన్న తెరకెక్కిస్తున్న ఈమూవీకి కీరవాణి మ్యూజిక్ చేస్తుండగా, విజువల్ ఎఫెక్ట్స్ వర్క్‌ని శ్రీనివాస్ మోహన్ సమకూరుస్తున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రకాష్ రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈమూవీ ఇండియన్ సినీ హిస్టరీని ఎలా రీ క్రియేట్ చేస్తుందో చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965